# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 111 | ఆదివారం 20 -04 -2025 | పేజీలు : 12 | వెల - 3


## ఇంతకీ రాజ్ కసిరెడ్డి ఎక్కడ...?

ఏపీలో లిక్కర్ స్కాంలో రాజ్
కసిరెడ్డిపై తీవ్ర ఆరోపణలు
నేడు ఆడియో సందేశం
వెలువరించిన రాజ్
దాంతో అతడి ఆచూకీపై
మరోసారి చర్చ



## విజయసాయిరెడ్డికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన వైవీ సుబ్బారెడ్డి

జగన్ కోటరీ గురించి తీవ్ర
విమర్శలు గుప్పించిన
విజయసాయిరెడ్డి
వైసీపీపై అభియోగాలు
మోపేందుకు విజయసాయి
చూస్తున్నారన్న సుబ్బారెడ్డి

2లో




## థాంక్యూ సీఎం సర్

మెగా డీఎస్సీ 2025
నోటిఫికేషన్ నేడే విడుదల
పాఠశాల విద్యలో 1035 పోస్టులు, జువనైల్
హెూం స్కూలులో 7 పోస్టులు
సంక్షేమ పాఠశాలల్లో మరో 348
జోనల్ పోస్టులు
ఉపాధ్యాయ అభ్యర్థుల్లో హర్షాతిరేకాలు

2లో






## నేడు బాబు 75వ జన్మదిన వేడుకలు

### ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా ఏర్పాట్లు

ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం ఉదయం 8.30 గంటలకు పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ప్రారంభిస్తారు. అనంతరం చంద్రబాబుపై ఇటీవల రూపొందించిన ఓ పాటను విడుదల చేస్తారు. పలు సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

మరోవైపు.. అసెంబ్లీ కమిటీ హాలులో చంద్రబాబు అసెంబ్లీ ప్రసంగాలపై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్దన్, విక్రమ్ పూల రూపొందించిన రెండు పుస్తకాలను ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఉప సభాపతి రఘురామక ృష?రాజు తదితరులు హాజరుకానున్నారు.



## మేయర్‌గా పీలా శ్రీ ను?

దాదాపుగా ఖరారు
డిప్యూటీ మేయర్ పదవుల కోసం తీవ్రస్థాయిలో పోటీ
టీడీపీ, జనసేన, బీజేపీల్లో భారీగా ఆశావహులు
తలలు పట్టుకుంటున్న నేతలు

జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకటకుమారిపై కూటమి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గిన నేపథ్యంలో తదుపరి మేయర్ ఎవరనే చర్చ మొదలైంది. అయితే మేయర్‌గా తెలుగుదేశం పార్టీకి చెందిన పీలా శ్రీనివాసరావు పేరు దాదాపు ఖరారు కాగా, డిప్యూటీ మేయర్ పోస్టుల కోసం కార్పొరేటర్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఎవరికి వారే పదవులను ఆశిస్తుండడంతో కూటమి నేతలు తలలు పట్టుకుంటున్నారు. మేయర్‌గా టీడీపీ ఫ్లోర్ లీడర్, 96వ వార్డు కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావును ఎన్నుకోవాలని కూటమి కార్పొరేటర్లతోపాటు నేతలు కూడా దాదాపు ఏకాభిప్రాయానికి వచ్చేశారు. దీంతో పీలా శ్రీనివాసరావు




## 29న సీఎం రాక

30న చందనోత్సవం నాడు సింహాద్రి అప్పన్నకు పట్టువస్త్రాల సమర్పణ
నగరంలో పలు ప్రాజెక్టులను ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభింపజేసేందుకు అధికారుల ఏర్పాట్లు
జాబితాలో మల్టీ లెవెల్ కారు పార్కింగ్ బిల్డింగ్ 'ది డెక్', హెలికాప్టర్ మ్యూజియం

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 29న విశాఖపట్నం రానున్నారు. 30వ తేదీన సతీమణితో కలిసి సింహాచలం వరాహ లక్ష్మీన ృసింహస్వామి నిజరూప దర్శనం చేసుకుంటారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఈ సందర్భంగా పలు అభివ ృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేయించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. విశాఖ మహా నగర ప్రాంత అభివ ృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) ముఖ్యమైన రెండు ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేసింది. అందులో ఒకటి...సిరిపురంలోని ఉద్యోగ భవన్ ముందు నిర్మించిన మల్టీ లెవెల్ కారు




## రైతులకు మహాప్రసాదం భూభారతి

- ధరణి నాలుగు గోడల మధ్య తయారు చేసిన చట్టం
- చెప్పినట్లే ధరణిని బంగాళాఖాతంలో కలిపేశాం
- సాదాబైనామా రైతులకు పరిష్కారం చూపాం
- అవగాహన సదస్సులో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

పేదరైతు కన్నీరు తుడవాలని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో భూభారతి చట్టం తీసుకువచ్చామని, ఇది రైతులకు మహా ప్రసాదం లాంటిదని రెవెన్యూ, గ ృహనిర్మాణ, పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ధరణి నలుగురు వ్యక్తులు, నాలుగు గోడల మధ్య కూర్చొని తయారు చేసిన చట్టం. ఇది పేద ప్రజలను రైతులను ఆదాలపాతాలానికి తొక్కిందని ఆరోపించారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధరణి చట్టాన్ని బంగాళఖాతంలో కలిపేశారని అన్నారు.

# రైతులకు మహాప్రసాదం భూభారతి

శనివారం జోగుళాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో భూ భారతి 2025 చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ధరణి ద్వార కలిగిన ఇబ్బందులు, దానితో నష్టపోయిన రైతులకు అండగా ఉండేం దుకు భూభారతి చట్టం వచ్చామని వివరించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు పేరు, సర్వేనెంబర్లు, భూమి విస్తీర?ం తప్పుగా పడితే రూ.1000 చెల్లించి దరఖాస్తు చేసుకొని ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగినా పరిష్కారం లభించేం ది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు భూ భారతి చట్టం ద్వార అధికారులు మీ గ్రామానికే వచ్చి రూపాయి ఖర్చు లేకుండా పరిష్కారం చూపుతారని తెలిపారు. సాదాబైనామాతో కొనుగోలు చేసి తరతరాలుగు పాస్ పుస్తకాలు లేకుండా వ్యవసాయం చేస్తున్నారో వారందరికి ఈ చట్టం పరిష్కారం చూపుతోందని వివరించా రు. అయితే 2020 ధరణి చట్టంలో రిజిస్ట్రేషన్ చేసుకొన్న అర్హులైన దరఖాస్తు దారులందరికీ పరిష్కారం చూపుతుందని వివరించారు. ఈ చట్టంలో ఏవైనా తప్పులు జరుగుతాయోనని మొదట పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. నాలుగు దిక్కుల నాలుగు జిల్లాలో నాలుగు మండలాల్లో దీనిని పరిశీలన చేస్తున్నామని వివరించారు. మే మొదటి వారం నుంచి రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చి రైతులతో దరఖాస్తులు స్వీకరించి జూన్ 2వ తేదీ నాటికి పరిష్కారం చూపుతారని వివరించారు. ప్రతీ మనిషికి ఆధార్ కార్డు ఎలా ఉందో భవిష్యత్తు లో భూమికి కూడా భూధార్ కార్డును ఇచ్చేందుకు చట్టం లో పెట్టాం. దరణి చట్టంలోని లోపం వలన సాదాబైనామా దరఖాస్తులు 9,26,000 ? పెండింగ్‌లో ఉన్నా యని తెలిపారు. అందులోని అర్హులైన వారికి పరిష్కారం చూపిస్తామని వివరించారు. గత ప్రభుత్వంలో కొందరు భూములు లేకపోయిన రైతబంధు తీసుకున్నారు. వారందరిని ఏరిపారేస్తున్నామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ, రూ.500లకే గ్యాస్ తదితర పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. త్వరలో జిల్లాలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేస్తామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ మల్లు రవి, డీసీసీబీ చైర్మన్ విషు?వర్ధన్‌రెడ్డి, కలెక్టర్ బీఎం సంతోష్, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు తదితరులు పాలొన్నారు.

**– అలిగిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్**

**– స్టేజీ కింద ప్రజలతో కలిసి కూర్చున్న సరిత**

మంత్రి పర్యటన ఉద్రిక్తతల మధ్య సాగింది. ఎమ్మెల్యే వర్గం 30 వాహనాలతో కాన్వాయ్ రాగా.. సరిత వర్గం కూడా దాదాపు అన్ని వాహనాలతో వచ్చారు. సమావేశం ప్రాంగణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేరుకోగానే సభావేదికపైకి పిలిచారు. ఆ తర్వాత ఎమ్మెల్యే, ఎంపీలను పిలిచారు. మంత్రి వెంట వచ్చిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇన్‌చార్జి సరితలను పిలవకపోవడంతో కార్యకర్తలు, నాయకులు నిరసనతో పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ గందరగోళం మధ్యనే సభ ప్రారంభమైంది. ఆ వెంటనే సంపత్‌కుమార్ అక్కడి నుంచి వెళ్లి మంత్రి వాహనంలో కూర్చున్నారు. సరిత వేదిక కింద కుర్చీలో కూర్చున్నారు. సరిత వర్గం వారు ఎంపీతో వాగ్వాదం చేయడంతో ఎంపీ మల్లురవి కూడా కిందనే సరిత వద్ద కూర్చున్నారు. ఎమ్మెల్యే ప్రసంగిస్తుండగా ఇరువర్గాల నాయకులు అనుకూల, వ్యతిరేక నినాదాలు చేశారు. మంత్రి పొంగులేటి మాట్లాడే సమయంలో మాత్రం అందరు శ్రద్ధగా విన్నారు. వాహనంలో వెళ్లేటప్పుడు మంత్రి రెండు నిమిషాలు సరిత, తిరుపతయ్యలతో మాట్లాడి వెళ్లిపోయారు.

# మేయర్‌గా పీలా శ్రీను?

ఎన్నిక లాంఛనం కానున్నది. డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌పై కూడా కూటమి నేతలు అవిశ్వాస తీర్మానానికి నోటీస్ ఇవ్వడంతో ఈనెల 26న కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఇప్పటికే ప్రకటించారు. ఈలోగానే జియ్యాని శ్రీధర్ తన పదవికి స్వఛ్ఛందంగా రాజీనామా చేసే అవకాశం ఉందంటున్నారు. శ్రీధర్ రాజీనామాతో ఖాళీ అయ్యే డిప్యూటీ మేయర్ పోస్టు కోసం టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. టీడీపీ నుంచి 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, ఐదో వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, 18వ వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణి, జనసేన నుంచి 33వ వార్డు కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి, 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ, 64వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి పోటీపడుతున్నారు. బీజేపీ నుంచి 48వ వార్డు కార్పొరేటర్ గంకల కవిత డిప్యూటీ మేయర్ పదవి ఆశిస్తున్నారు. మేయర్ పదవిని టీడీపీ తీసుకుంటుండడంతో, డిప్యూటీ మేయర్ పదవి తమకు ఇవ్వాలని జనసేన నేతలు గట్టిగా పట్టుబడుతున్నారు. అయితే మేయర్‌గా ఉన్న యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళను తొలగిస్తున్నందున డిప్యూటీ మేయర్ పదవిని ఆ సామాజిక వర్గానికి చెందిన మహిళకు ఇవ్వాలని టీడీపీ నేతలు వాదిస్తున్నారు. అలాగైతే మొల్లి హేమలత, గొలగాని మంగవేణిలో ఒకరికి ఇవ్వాల్సి వస్తుంది. ఒకవేళ అదే జరిగితే విద్యావంతురాలైన హేమలతవైపే నేతలు మొగ్గుచూపే అవకాశం ఉంటుంది. అయితే కాపు సామాజికవర్గానికి చెందిన జియ్యాని శ్రీధర్‌ను తప్పిస్తే ఆ సామాజిక వర్గానికి చెందిన వారికే అవకాశం ఇవ్వాలని టీడీపీ నేతలు కొందరు వాదిస్తున్నారు. అప్పుడు 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావుకు చాన్స్ దక్కుతుంది. ఒకవేళ యాదవ సామాజిక వర్గానికి చెందినవారికి ఇవ్వాలనుకుంటే మాత్రం 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ పేరును పరిశీలించే అవకాశం ఉంది. జనసేనకు డిప్యూటీ మేయర్ పదవి చాన్స్ వ స్తే ఎవరికి అవకాశం దక్కుతుందనే దానిపై ఆ పార్టీలో విశ్లేషణలు మొదలయ్యాయి. జనసేన నుంచి మొదట ఆ పార్టీ ఫ్లోర్‌లీడర్ భీశెట్టి వసంతలక్ష్మి పేరు పరిశీలనకు వస్తుంది. కానీ అదే సామాజిక వర్గానికి చెందిన కార్పొరేటర్‌కు మేయర్ పదవి దక్కినందున ఆమెకు అవకాశం ఉండదని నేతలు చెబుతున్నారు. అలాంటప్పుడు కొత్తగా పార్టీలో చేరిన కాపు సామాజిక వర్గానికి చెందిన 43వ వార్డు కార్పొరేటర్ ఉషశ్రీ పేరు పరిశీలించే అవకాశం ఉంది. అందుకోసం ఆమె తనవంతు ప్రయత్నాలు ప్రారంభించారు. అయితే ఆమె ఇటీవలే వైసీపీ నుంచి వచ్చినందున మొదటి నుంచి జనసేన, టీడీపీల్లో ఉన్న కార్పొరేటర్లు అంగీకరించే పరిస్థితి ఉండదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాంటప్పుడు 64వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి పేరు పరిశీలనకు రావచ్చునని, అయితే సామాజిక వర్గాల సమీకరణాల్లో ఆయనకు అవకాశం దక్కడం కష్టమేనని జనసేన నేతలు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు బీజేపీ కార్పొరేటర్ గంకల కవిత కూడా డిప్యూటీ మేయర్ పదవి కోసం ఆ పార్టీ నేతలపై ఒత్తిడి చేస్తున్నారు.

# ఇంతకీ రాజ్ కసిరెడ్డి ఎక్కడ...?

ఏపీ లిక్కర్ స్కాంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి తాజాగా ఆడియో సందేశం వెలువరించిన నేపథ్యంలో, ఆయన ఎక్కడున్నారన్న విషయం మరోసారి చర్చనీయాంశంగా మారింది. రాజ్ కసిరెడ్డి ఆచూకీపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. గత ఏడాది ఆగస్టు 23న ఆయనపై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేసినప్పటికీ, ఆయన నేపాల్ మీదుగా స్కాట్లాండ్ పారిపోయి, అక్కడి నుంచే న్యాయ పోరాటం చేస్తున్నారని, ఈ ఆడియో కూడా అక్కడి నుంచే పంపి ఉంటారని ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ వాదనల పట్ల పోలీసు వర్గాల నుంచి ఎలాంటి స్పందన లేదు. కసిరెడ్డి దేశం విడిచి వెళ్లలేదని, డిజిటల్ ఆధారాలు లభించకుండా ఉండేందుకు నిరంతరం ప్రాంతాలు మారుస్తూ ఇక్కడే రహస్య ప్రదేశంలో తలదాచుకున్నారని పోలీసులు భావిస్తున్నట్టు తెలుస్తోంది.

**సిట్ దర్యాప్తు ముమ్మరం.. సోదాలు, పత్రాల స్వాధీనం**

మరోవైపు సిట్ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. కసిరెడ్డి కోసం హైదరాబాద్‌లోని 15 ప్రాంతాల్లో ఆయన బంధువులు, స్నేహితుల ఇళ్లతో పాటు, ఆయన పెట్టుబడులు పెట్టినట్లు భావిస్తున్న అరిటా హాస్పిటల్స్, ఈడీ క్రియేషన్స్ వంటి సంస్థలపై దాడులు నిర్వహించారు. 2019 నుంచి 2024 మధ్య జరిగిన లావాదేవీలకు సంబంధించిన కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. విజయసాయి రెడ్డి ప్రస్తావించిన నలుగురు వ్యక్తులతో పాటు, ఆయా సంస్థల డైరెక్టర్లకు సోమవారం నుంచి నోటీసులు జారీ చేసి, పెట్టుబడుల మూలాలపై విచారించాలని సిట్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కసిరెడ్డి ఆడియో సందేశం ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై కూడా సిట్ ఆరా తీస్తోంది.

# 29న సీఎం రాక

పార్కింగ్ భవనం 'దిడెక్'. ఇది పేరుకు కారు పార్కింగ్ భవనమే అయినప్పటికీ అందులో రాష్ట్ర ప్రభుత్వం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలని నిర?యించింది. దానికి కేటాయించగా మిగిలిన స్థలం ఐటీ సంస్థలకు ఇవ్వనున్నారు. మొత్తం 1.72 ఎకరాల స్థలంలో రూ.87.5 కోట్లతో 11 అంతస్థుల భవనం అధునాతనంగా నిర్మించారు. బేస్‌మెంట్‌లో మూడు అంతస్థులు, ఆపైన ఒకటి, రెండు అంతస్థులు (మొత్తం ఐదు అంతస్థులు) పార్కింగ్‌కు కేటాయించారు. వీటి విస్తీర?ం 1.9 లక్షల చదరపు అడుగులు. వీటిలో 430 కార్లు, 400 ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసుకోవచ్చు. గ్రౌండ్ ఫ్లోర్‌ను వాణిజ్య అవసరాలకు కేటాయిస్తారు.

**బీచ్‌రోడ్డులో హెలికాప్టర్ మ్యూజియం** తూర్పు నౌకాదళంతో కలిసి వీఎంఆర్‌డీఏ ఆర్‌కే బీచ్‌లో 'యుహెచ్-3హెచ్' హెలికాప్టర్‌ను మ్యూజియంగా మార్చింది. ఇది సీ హ్యారియర్ మ్యూజియానికి, టీయూ 142 మ్యూజియానికి మధ్యన ఉంటుంది. నేవీలో సేవల నుంచి విరమించిన హెలికాప్టర్‌ను తీసుకొచ్చి రూ.2.2 కోట్లతో మ్యూజియంగా మార్పు చేసింది. ఇది పూర్తయి మూడు నెలలు కావస్తోంది. దీనిని కూడా సీఎం చంద్రబాబు చేతులు మీదుగా ప్రారంభించనున్నారు. ఇంకా మరికొన్ని కార్యక్రమాలు కూడా నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు.

## విజయసాయిరెడ్డికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన వైవీ సుబ్బారెడ్డి

ఏపీ లిక్కర్ స్కామ్ కేసు విచారణకు రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి నిన్న హాజరైన సంగతి తెలిసిందే. విచారణ అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ జగన్ కోటరీ గురించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కోటరీ వల్ల తాను చాలా ఇబ్బంది పడ్డానని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో విజయసాయిరెడ్డికి వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వైసీపీ నుంచి వెళ్లిపోయిన తర్వాత పార్టీపై ఏదోరకంగా అభియోగాలు మోపాలని విజయసాయి చూస్తున్నారని సుబ్బారెడ్డి అన్నారు. ఆయన చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని చెప్పారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు చక్రం తిప్పింది విజయసాయేనని... పార్టీలో కోటరీ ఉందో, లేదో ఆయనకు తెలియదా? అని ప్రశ్నించారు. కోటరీ నడిపింది ఎవరో ఆయనకు తెలియదా? అని అడిగారు. వైసీపీలో నెంబర్ 2 నుంచి 2 వేల స్థానానికి పడిపోయానని విజయసాయి అన్నారని... పార్టీలో నెంబర్ 2 అనేదే లేదని నెంబర్ వన్ నుంచి 100 వరకు అన్నీ జగనేనని సుబ్బారెడ్డి చెప్పారు. వైసీపీ హయాంలో ఎలాంటి స్కాములు జరగలేదని... తమ పార్టీ నేతలపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని విమర్శించారు. లిక్కర్ స్కామ్ అంటూ కొందరిని భయపెట్టి లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అన్నింటిపైనా న్యాయపోరాటం చేస్తామని చెప్పారు.

# థాంక్యూ సీఎం సర్

మెగా డీఎస్సీ%--%2025 ఉపాధ్యాయ నియామకాలకు నోటిఫి కేషన్ ఖరారైంది. అధికారికంగా ఆదివారం జారీ చేస్తా రు. ఆదివారం నుంచి మే 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ, మాక్ టెస్టు మే 20 నుంచి ఉంటాయి. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ)లు జూన్ ఆరు నుంచి జూలై 6వ తేదీ వరకు జరుగు తాయి. ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత వెలువడిన ఈ నోటిఫికేషన్‌తో నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులు ఆనందోత్సాహాల్లో మురిసిపోయారు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే సంతకం చేసిన తొలిఫైలు మెగా డీఎస్సీనే కాగా, తొలుత ప్రకటించిన పోస్టులకంటే అదనంగా మరిన్ని యాజమాన్యాల్లోకూడా ఉపాధ్యాయ ఖాళీల ను భర్తీ చేయడానికి నోటిఫికేషన్‌లో పోస్టులను చేర్చడం బంపర్ ఆఫర్‌గా చెప్పవచ్చు. ఆ ప్రకారం పాఠశాలవిద్యాశాఖలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా లో ఆయా యాజమాన్యాలు, సబ్జెక్టుల వారీగా మొత్తం 1035 పోస్టుల భర్తీకి శనివారం రాత్రి నోటిఫికేషన్ జారీచేశారు. వీటితోపాటు జువనైల్ హోం(బాలురు) పాఠశాలలో మరో ఏడు పోస్టులు, మూడు జిల్లాల పరిధిలోని వివిధ సంక్షేమ వసతి గృహాల పాఠశాలకు ఉద్దేశించిన 348 జోనల్ పోస్టులను మెగా డీఎస్సీలో భర్తీ చేసేలా నోటిఫై చేశారు. పాఠశాల విద్యాశాఖకు సంబంధించి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ప్రభుత్వ/జడ్పీ/మండల పరిషత్/మున్సిపల్ యాజమా న్యాల పాఠశాలల్లో మొత్తం 1035 పోస్టులను భర్తీ చేస్తారు. వీటిలో స్కూల్ అసిస్టెంట్ కేడర్‌లో ఫస్ట్ లాంగ్వేజి 42 పోస్టులు, సెకండ్ లాంగ్వేజి 61, ఇంగ్లీషు 84, గణితం 40, ఫిజికల్ సైన్సు 40, బయోలాజికల్ సైన్సు 64, సోషల్ స్టడీస్ 103, ఫిజికల్ ఎడ్యుకేషన్ 181 పోస్టులు, ఎస్జీటీ కేడర్‌లో 420 పోస్టులను నోటిఫై చేశారు.

**కొత్తగా మరిన్ని పోస్టులు ఇలా..**

ప్రభుత్వ బాలుర వసతి గృహం (జువనైల్ హోం) లకు మంజూరైన ఎస్జీటీ పోస్టుల్లో దశాబ్దాల కాలంగా డిప్యూటేషన్లపై టీచర్లతో బోధిస్తుండగా, తొలిసారిగా ఈ పోస్టులను శాశ్వతప్రాతిపదికన భర్తీ చేస్తూ మెగా డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌లో నోటిఫై చేయడం విశేషం. ఏలూరు రూరల్‌మండలం శనివారపుపేటలో ప్రభుత్వ బాలుర వసతి గృహం పాఠశాలకు 6 ఎస్జీటీ, ఒక వ్యాయామోపాధ్యాయుడు పోస్టులను భర్తీచేయడానికి నిర?యించారు. తొలుత ఉమ్మడిజిల్లాకు ప్రకటించిన 1035 పోస్టులకు ఇవి అదనం. ఈ పోస్టులతో కలిపితే మెగా డీఎస్సీలో ఉమ్మడి జిల్లా నుంచి భర్తీఅయ్యే ఉపాధ్యాయ పోస్టులసంఖ్య 1042కి పెరుగుతుంది. రాష్ట్రంలో ఏలూరు, విశాఖపట్నం, కడపలలో మాత్రమే జువనైల్ హోం పాఠ శాలలున్నాయి. ఇవి పోలీసు, మహిళా శిశు సంక్షేమ సంస్థలకు అనుబంధంగా ఏర్పాటు కాగా, పాఠశాలలకు బోధనాసిబ్బందిని మాత్రం విద్యాశాఖ నియమిస్తుంది.

**మూడు జిల్లాల పరిధిలో జోనల్ ఉపాధ్యాయ పోస్టులు 348**

జోన్%--%2 జిల్లాలైన ఉభయ గోదావరి, కృషా? జిల్లాల పరిధిలోని ఏపీ రెసిడెన్షియల్/ఏపీ సోషల్ వెల్ఫేర్/బీసీ వెల్ఫేర్/గిరిజన గురుకుల పాఠశా లల్లో భోదనకు ప్రత్యేకంగా 49 పీజీటీ, 272 టీజీటీ, 3 పీడీ, 24 పీఈటీ పోస్టులు కలిపి మొత్తం 348 టీచరు నియామకాలను నోటిఫికేషన్‌లో చేర్చారు. ఈ పోస్టుల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు ఎన్ని లభిస్తాయో సంబందిత శాఖల హెచ్‌వోడీలు ప్రకటించాల్సి ఉంది. జోనల్ పోస్టులుగా వీటిని పరిగణి స్తున్నందున ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులు మూడు జిల్లాల పరిధిలో ఎక్కడైనా నియమితులయ్యే అవకాశం ఉంటుంది.

## ఇప్పపువ్వు గిరిజనుల కల్పవల్లి



ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 19 ( పల్లె వెలుగు) ఇప్పపూల వినియోగం దేవతల కాలం నుండే ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. శ్రీరామచంద్రునికి ఫలహారాల్లో ఇప్పపూలతో చేసిన లడ్డు ప్రీతిపాత్రమైనదని రామాయణం ద్వారా తెలిసిన విషయం. అలాంటి ఇప్పపువ్వు ఈ కాలంలో సైతం గిరిజనులకు, గొత్తికోయలకు జీవనోపాదికే కాకుండా వారికి ఎంతో ఇష్టమైన ఆహారం గా మారింది. అందుకే ఇప్ప పూలను వారు ఆర్థికం తో పాటు ఆకలిని తీర్చే కల్పవల్లిగా భావిస్తుంటారు. వేసవి వచ్చిందంటే మూడు నెలల పాటు గిరిజనులకు ఉపాధిగా మారే ఇప్పపూలు అడవితల్లి ఒడిలో కనువిందు చేస్తుంటాయి. వేసవిలో మూడు నెలల పాటు లభించే ఇప్ప పూల కోసం గిరిజనులు, గొత్తికోయలు నిత్యం సమీప అడవుల్లోకి వెళ్లి తెల్లవారుజాము నుండే వీటినిసేకరిస్తుంటారు. మండలంలోని కోమటిపల్లి, తొండ్యాల లక్ష్మీపురం, కొత్తూరు మొట్లగూడెం, రేగులగూడెం, శాంతినగర్, ప్రాజెక్టునగర్ గొత్తికోయ గూడాలు, బాలన్నగూడెం, నర్సాయిగూడెం, అబ్బాయిగూడెం, మొట్లగూడెం, దోమెడ, శనిగకుంట, పూరెడుపల్లి, దోమెడ, చింతకుంట, తిమ్మాపురం, నడింగూడెం తదితర గిరిజన గ్రామాల్లోని గిరిజనులు, గొత్తికోయలు ఇప్పపూలను సేకరించి ఎండబెట్టి ఆహారంగా తీసుకుంటారు. వేసవిలో ఎండబెట్టిన ఇప్పపూలను వర్షాకాలంలో వేయించి కందులు, ఉలవలు, పెర్లతో కలిపి ఉడికించి ఆహారంగా తినడం వల్ల ఎంతో రుచిగా ఉంటుందని గిరిజనులకు ఇష్టమైన ఆహారాల్లో ఇదొకటని చెబుతారు. ఎండిన ఇప్ప పూలను గిరిజన సహకార సంస్థ( రేషన్ షాపు)ల్లో విక్రయించి వచ్చిన నగదుతో తమ ఇంటి అవసరాల కోసం నిత్యావసరాలను కొనుగోలు చేస్తూ కుటుంబాలను పోషించుకోవడం విశేషం.

## కేసిఆర్ గారే తెలంగాణకు శ్రీ రామరక్ష..!

**స్థానిక ఎన్నికలు పెట్టే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదు..! బడే నాగజ్యోతి**

**మాజీ జడ్పీ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్**

**రామప్ప లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పాకాలకు నీరు అందించిన ఘనత బిఆర్ఎస్ దే...**

**పాకాల వరకు వచ్చిన నీళ్లను కొత్తగూడ గంగారం మండలాలకు ఇవ్వడం చాతకావడంలేదా మంత్రిగారు**

**ఫోటోకాల్ లేకుండా మంత్రి కొడుకు అధికార కార్యక్రమాలలో పాల్గొనడం సిగ్గుచేటు.**

**- రజతోత్సవ సభను విజయవంతం చేయండి**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 19( పల్లె వెలుగు ) - ములుగు నియోజకవర్గంలోని కొత్తగూడ మండలంలో జరిగిన సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమ్మనబోయిన వేణు అధ్యక్షతన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగ జ్యోతి మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించబోతున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉన్నదన్నారు, ఒక్కొక్కరు ఒక బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి తెలిపారు.నేడు రాష్ట్ర ప్రభుత్వం పాలన ఎలా ఉందో ప్రజల్లో చర్చ నడుస్తుందని తెలిపారు.పార్టీ రజతోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగరవేయాలని తెలిపారు.గ్రామ పంచాయతీ రాజ్ వ్యవస్థ పూర్తిగా పడకేసిందని,మనం ఉన్నప్పుడు పచ్చగా కళకళలాడిన పల్లే ప్రకృతి వనం ఇప్పుడు ఎండిపోయాయి తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరుపుదాం అనే ఆరాటమే తప్పితే అభివృద్ధి మీద దృష్టి లేదని,రైతు బంధు లేదు,రుణమాఫి లేదు పూర్తిగా అమలు కాలేదని ఒకప్పుడు సక్రమంగా వచ్చిన రైతుబంధు ఇప్పుడు ఎందుకు రావడం లేదని, అన్నారు ఇది వాయిదాల ప్రభుత్వం తప్ప అభివృద్ధి చేసే ప్రభుత్వం కాదని తెలిపారు..ప్రజలు,రైతులు రైతు కూలీల ఇలా అన్ని వర్గాల్లో ఈ ప్రభుత్వం మీద వ్యతిరేకత వచ్చిందని,అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది కేసీఆర్ మాత్రమే తెలిపారు..తదనంతరం రజోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు..- కార్యక్రమంలో ఒడిసి ఏమ్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి గారు, సీనియర్ నాయకులు వీరన్న, నెహ్రూ నాయక్, ఢిల్లీ మోహన్ రావు, సురేష్ నాయక్, భూపతి, తిరుపతి, సాయి కిరణ్,రమేష్ నాయక్,సంతోషరాణి,పెద్ద ఎత్తున కార్యకర్తలు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## "బెంగాల్ లో వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలి"

**విశ్వహిందూ పరిషత్ ములుగు జిల్లా విభాగం ఆధ్వర్యంలో నిరసన**

**ములుగు జిల్లా కలెక్టర్ దినకర టి ఎస్ కు వినతిపత్రం అందజేత**



ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 19( పల్లె వెలుగు ) ఇటీవల కేంద్ర ప్రభుత్వ వక్ఫ్ బోర్డు ప్రకటన తదుపరి పశ్చిమ బెంగాల్ లో చోటుచేసుకుంటున్న అల్లర్లు, హిందువులపై దాడులను నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు, నినాదాలు చేశారు. తదుపరి కలెక్టర్ దినకర టి ఎస్ కలిసి వెంటనే బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రపతి కి చేరేలా వినతిపత్రాన్ని సమర్పించారు. అట్టి పత్రాన్ని తప్పకుండా పై అధికారులకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు కొండి సాంబశివ మాట్లాడుతూ మమత బెనర్జీ హిందువుల పట్ల కక్ష్య పూరితంగా ఇట్టి కుట్రలకు తెరతీసిందని జీహాదీ తీవ్రవాదులను, రోహింగ్యాలను, టీఎంసీ గూండాలను హిందువులపై ఉసిగొలిపి అల్లర్లకు పాల్పడిందని అన్నారు. హిందువులపై అకృత్యాలు, అమానుష దాడులు, మహిళలపై అత్యాచారాలతో అమానుష దాడులకు పాల్పడుతున్నారని, హిందువులు భయాందోళనలకు గురై బెంగాల్ వదిలి పారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, వెంటనే టీఎంసీ ప్రభుత్వాన్ని బహిష్కరించి, మమతా బెనర్జీని అరెస్ట్ చేసి, తీవ్రవాదులను దేశం నుండి తరిమివేయాలని ఇట్టి చర్యల్లో పాల్గొన్న ఎవ్వరిని వదిలిపెట్టకుండా శిక్షించాలని, వెంటనే బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు.జీహాదీ తీవ్రవాదులను, రోహింగ్యాలను, టీఎంసీ గూండాలను దేశం నుండి తరిమివేయాలి - విశ్వహిందూ పరిషత్ ములుగు విభాగం డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ భూక్య జవహర్ లాల్, రాష్ట్ర ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా సభ్యులు రాకేష్ యాదవ్,రవి రెడ్డి, వెంకట్ రెడ్డి, కుమారస్వామి ములుగు మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు, వెంకటేష్, పులి ప్రకాష్, రాజేష్ కార్యకర్తలు ఇతర హిందూ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచ్చులు అమరిస్తే కఠిన చర్యలు తప్పవు..



ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 19( పల్లె వెలుగు ఏటూరునాగారంలో వేటగాళ్లకు అటవీ శాఖ అధికారులు ఓపన్ ఆఫర్ ఇచ్చారు. వేటగాళ్లు తమ వద్ద ఉన్న వేటాడే వస్తువులు, ఉచ్చులు, బాణాలు, వేటాడడానికి వాడే ఏ పరికరాలను అయిన అటవీ శాఖలో తమంతట తాము స్వచ్ఛందంగా అప్పజెప్పితే వారి వివరాలను గోప్యంగా ఉంచడమే కాకుండా వారి పై ఏలాంటి చర్యలు తీసుకోవడం జరగదని వేటగాళ్లకు అటవీ శాఖ అధికారులు బహిరంగంగా విలేకరుల సమావేశంలో హామీ ఇచ్చారు. శనివారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యలయ సమావేశ మందిరంలో అటవీ శాఖ దక్షిణ రేంజ్ అధికారి అబ్దుల్ రేహమాన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి మాట్లడుతూ.. అభయారణ్య, వన్యప్రాణి సంరక్షణలో భాగంగా ఏటూరునాగారం అభయారణ్య పరిధిలో గత కొంత కాలంగా ముమ్మరంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఈ తనిఖీలలో అటవీ ప్రాంతంలో వన్య ప్రాణులను వేటడం కోసం అమర్చిన ఉచ్చులను గుర్తించి స్వాధీన పరుచుకోవడం జరిగిందని దీని వలన వన్య ప్రాణుల సంఖ్య పెరిగినట్లుగా అటవీ శాఖ రేంజ్ అధికారి తెలిపారు. రాయబంధం, ఐలాపూర్, మల్యాల, కొండాయి, కొమురం భీం నగర్, రేగుల గూడెం, చింతలపాడు, దొడ్ల, శాపల్లి వంటి గ్రామాలలో తనిఖీలు నిర్వహించి వేటగాళ్ల వద్ద నుండి వన్యప్రాణులను వేటడడానికి వాడే బాణాలు, బరిశేలు, తదితర వేటాడే వస్తువులను స్వాధీనం చేసుకొవడం జరిగిందన్నారు. అటవీ శాఖ అధ్వర్యంలో కొన్ని రహస్య ప్రాంతాలను, గొత్తి కొయ గూడాలను గుర్తించడం జరిగిందని, సోమవారం నుండి అ ప్రాంతాలలో, గూడాలలో కార్డన్ సెర్చ్‌లు నిర్వహించడం జరుగుతుందని, ఈ లోపులోనే తమ వద్ద ఉన్న వేటాడే వస్తువులను అటవీ శాఖ లో అప్పజెపితే వారిపైన చర్యలు తీసుకోము అని, అటవీ శాఖ అధికారులు కార్డన్ సెర్చ్ నిర్వహించిన సమయంలో వేటాడే వస్తువులు పట్టుబడితే వారిపైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఇన్‌చార్జ్ డీఆర్‌వో చేరుకూరు నారాయణ, చిన్నబోయిన పల్లి డీఆర్‌వో ప్రహ్లాద్, కొండాయి, ఐలాపూర్ ఏఫ్ఎస్‌వో బాలాజీ, బీట్ ఆఫీసర్లు, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మన ఆరోగ్యాలను మనమే కాపాడుకునే విధంగా ప్రజలు చైతన్యవంతులు కావాలి కలెక్టర్ చదలవాడ నాగరాణి







**తాడేపల్లిగూడెం చీఫ్ బ్యూరో ఏప్రిల్ 19, పల్లె వెలుగు**

చెత్త నియంత్రణ, నిర్మూలన ద్వారా మన ఆరోగ్యాలను మనమే కాపాడుకునే అంతగా ప్రజలు చైతన్యవంతులు కావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు రాష్ట్ర ప్రభుత్వం స్వఛ్ేనగరాలు, గ్రామాలుగా రూపుదిద్దేందుకు చేపట్టిన స్వరా?ంధ్ర - స్వఛ్ేఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి మాసం మూడో శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ మూడో శనివారం ఇ- వెస్ట్ అనే థీమ్ తో నిర్వహిస్తోంది. శనివారం తాడేపల్లిగూడెం నాలుగవ వార్డు అమ్మ కళ్యాణ వేదిక నందు ఇ - వేస్ట్ అవగాహన కార్యక్రమంలో, 14వ వార్డు బి.ఆర్ మార్కెట్ నందు తడి చెత్తను కంపోస్ట్ గా మార్చే పక్రియ పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా పాల్గొన్నారు. ఈ సందఠరేగా నాలుగవ వార్డు నందు ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళలు చాలా చైతన్యవంతులు, శక్తివంతులు అని ఏ కార్యక్రమాన్ని చేపట్టిన దిగ్విజయంగా పూర్తి చేయగలరన్నారు. అలాగే ప్రభుత్వం సంకల్పించిన స్వఛ్తే కార్యక్రమంలో పూర్తిస్థాయిలో భాగస్వామ్యులు కావాలన్నారు. మహిళలు శ్రద్ధ తీసుకుని పొడి, తడి చెత్తలను ఇంటి వద్దనే వేరు చేసి ఇచ్చే బాధ్యతను సక్రమంగా నిర్వహించాలన్నారు. చిన్నప్పటినుండి పిల్లలకు కూడా చెత్త నిర్వాహణపై అవగాహన చేయాలన్నారు. ఇళ్లు, కార్యాలయాలు, వాణిజ్య, వ్యాపార సంస్థల్లో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్తువులను శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించడం ఎంతో ముఖ్యమన్నారు. ఇ - వ్యర్థాలను సరైన రీతిలో తొలగించకపోతే వాటి నుంచి వెలువడే రసాయనాలు పిల్లలు, గఠిణీలకు ఎంతో ప్రమాదకరంగా పరిణమిస్తాయని అన్నారు. ఇ-వ్యర్థాలను శాస్త్రీయ విధానంలో తొలగించనట్లయితే వాటి నుంచి వెయ్యి రకాల ప్రమాదకర రసాయనాలు వెలువడతాయని, వాటిని పీల్చిన గఠిణీలకు, వారి గఠరేలోని శిశువుకు ఇవి ఎంతో హానికలిగిస్తాయన్నారు. ప్రజల్లో ఇ-వ్యర్థాల పై అవగాహన తక్కువగా వుందని, ఈ లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం స్వరా?ంధ్ర - స్వఛ్ారేధ్ర కార్యక్రమంలో భాగంగా ఇ- వ్యర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, వాటిని సేకరించి శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించేందుకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలు తమ ఇళ్లలోని పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వ్యర్థాలను మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రంలో అందజేస్తే ఇవ్వడంతో పాటు, వాటిని సరైన రీతిలో రీసైక్లింగ్ చేసి ముప్పు లేకుండా తొలగించడం జరుగుతుందన్నారు. ప్రజలు స్వఛ్ేతాడేపల్లిగూడెంగా రూపుదిద్దుకునేందుకు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కోరారు.

తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ చెత్త నిర్మూలనకు దేశానికి మనమేదో చేస్తున్నామని భావించకుండా, మన బాధ్యతగా అనుకున్నప్పుడే లక్ష్యాన్ని సాధించగలుగుతామన్నారు. కాలువలు, చెరువులలో చెత్త వేయడం వాటిని తిన్న చేపలను మనం తినడం వలన అనారోగ్యం పాలవుతున్నామన్న విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్లాస్టిక్ నిర్మూలనకు చర్యలు చేపట్టిందని, క్యాన్సర్ తదితర అనారోగ్యాలకు గురికాకుండా ముందే జాగ్రత్త పడాలన్నారు. మహిళలు కుటుంబాన్ని నడిపినట్లే రాష్ట్రాన్ని దేశాన్ని సరైన మార్గంలో నడిపించడానికి సహకారం అందించాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 2022 నాటికి 8 కోట్ల టన్నుల ఇ-వ్యర్థాలు వున్నట్టు ప్రపంచ ఆరోగ్యసంస్థ తన నివేదికలో వెల్లడించిందని, ఇందులో ఇరవై మిలియన్ టన్నులు మాత్రమే రీసైక్లింగ్ జరుగుతున్నట్టు పేర్కొందని తెలిపారు. మిగిలిన ఇ-వ్యర్థాలన్నీ అశాస్త్రీయ విధానంలోనే తొలగించడం జరుగుతోందని, ఇది మానవాళి మనుగడకే ప్రమాదకరమన్నారు. ఇ-వ్యర్థాలు, ప్లాస్టిక్ బాటిల్స్ కొనుగోలుకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి ద్వారా విక్రయించి కొంత నగదును కూడా పొందవచ్చు తెలిపారు. గృహాలలో చెత్త నిర్వహణ సక్రమంగా లేని కారణంగా కోట్లాది రూపాయలను చెత్తను తరలించడానికి, నిర్మూలించడానికి ఖర్చు చేయడం జరుగుతుందని, ఇది అంతా మీరు చెల్లించిన పన్నులేనన్న విషయం గ్రహించాలన్నారు. రాష్ట్ర సంపద, రాష్ట్ర ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు. కల్తీ ఆహార పదార్థాలపై ఇప్పటికే పలు హెచ్చరికలు జారీ.. ఇక నుండి చర్యలు తప్పవు.. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్లి తాడేపల్లిగూడెం పట్టణంలో కల్తీ ఆహార పదార్థాలు విక్రయంపై పలు తనిఖీల నిర్వహించడం జరిగిందని, నిషేధిత ఫుడ్ కలర్స్, టెస్టింగ్ సాల్ట్, మళ్లీ మళ్లీ కాచిన నూనెలు, కల్తీ నూనెలు ఎట్టి పరిస్థితుల్లో వినియోగించరాదని, ఇకనుండి దాడులలో పట్టుపడితే కఠిన చర్యలు ఉంటాయని రాజీ పడేదే లేదని తీవ్రంగా హెచ్చరించారు. అధికారులు కూడా తనిఖీలను ముమ్మరం చేయాలని, తనిఖీల విషయంలో వారికి పూర్తి స్వేఛను ఇస్తున్నట్లు తెలిపారు అనంతరం సభలోని మహిళలు, అధికారులు, సిబ్బందితో స్వరా?ంధ్ర - స్వఛ్ారేధ్ర ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

ఈ - వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ఇండ్లు, హాస్పిటల్స్, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల నుండి ఉత్పన్నమయ్యే కంప్యూటర్లు, టీవీలు, రేడియో, మొబైల్ ఫోన్ లు, వాషింగ్ మిషన్లు, మైక్రో ఓవెన్లు, సిడి ప్లేయర్లు, ఫ్యాన్లు మొదలగు వస్తువులను పర్యావరణహితంగా నిర్వహించడం ద్వారా రీసైక్లింగ్ చేయడంపై పురపాలక సంఘం అధికారులు ఏర్పాటు చేసిన అవగాహన ప్రదర్శనను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పరిశీలించి, కొంతమంది మహిళలు నుండి ఇ-వెస్ట్ ను కొనుగోలు చేసినందుకు నగదును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఏం.ఏసుబాబు, తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, స్థానిక నాయకులు వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, సజ్జా సుబ్బు, మైలవరపు రాజేంద్రప్రసాద్, పైబోయిన వెంకట రామయ్య, పాలూరి వెంకటేశ్వరరావు, చెరుకూరి సోమశేఖర్, ఎన్ వి వి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ జీసస్ వినూత్న సువార్త సమైఖ్య ర్యాలీ" ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 19** ఈ కార్యక్రమంలో తలారి పుల్లయ్య,బోనం గురివి రెడ్డి,తలారి రమేష్,బాలయ్య,తలారి ప్రవీణ్,ధనరాజ్,పాస్టర్లు,%ఖ.జ% కెనాల్ డిస్ట్రిబ్యూటరి వైస్ చైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి,మార్తల గురివి రెడ్డి,వద్దిరెడ్డి రామ మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చార్లెస్ డార్విన్ వర్ధంతి




**పల్లె వెలుగు , ఏప్రిల్ 19**

డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవపరిణామ సిద్ధాంత కర్త చార్లెస్ డార్విన్ వర్ధంతి సందఠరేగా ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చార్లెస్ డార్విన్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందఠరేగా రఘునాథ్ మాట్లాడుతూ చార్లెస్ డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం ప్రకారం జీవులు ఏకకాలంలో పుట్టలేదని ,ఏక కణ జీవుల నుంచి బహుకణ జీవులుగా కోట్లాది సంవత్సరాలుగా జరుగుతున్న పరిసరాల మార్పులు, జీవుల జన్య మార్పులు గా మారి, ఈ పరిణామం కోట్ల కొలది సంవత్సరాలు కొనసాగి నేటి ఆధునిక మానవుడిగా మానవుడు ఆవిఠవేంచాడని, జీవుల ఎంపిక ప్రకృతి వరణం ద్వారా జీవుల శారీరక మార్పులు జరిగి, ఈ మార్పులు జన్య మార్పులు గా మారి,ఈ జన్య మార్పులు జీవుల జీవ పరిణామం ప్రస్తుత అత్యున్నత మానవుడు ఆవిఠవేంచాడని తెలియజేశారు. చార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన జీవ పరిణామ సిద్ధాంతం సామాన్య ప్రజల్లోకి, అర్థమయ్యేటట్లు తీసుకుపోవడం వల్ల మనిషి ,ఇతర జీవులు ఎలా క్రమంగా పరిణామం చెందాయో సామాన్య ప్రజలు తెలుసుకోవడం వల్ల ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలు తొలగిపోయి శాస్త్రీయ సమాజంగా ఆవిఠవేంచడానికి దోహదం చేస్తుందని తెలిపారు. నేటి విద్యార్థులు రేపటి పౌరులు కాబట్టి పాఠశాలల్లో నేటి విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని అధ్యయనం చేయడం ద్వారా భవిష్యత్తు పౌరులు శాస్త్రీయ పౌరులుగా రూపొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, సుబ్బారెడ్డి, వెంకటరమణ, వెంకట లక్ష్మీ, రాధ, శ్రీనివాసులు, అల్లిపీరా, ఎస్తేరమ్మ, లక్ష్మీకాంతరెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, విజయకుమార్, సుభాన్, శ్రీనివాసులు, శివన్న, బాబు, ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, భారతి, హుస్సేన్ భాను, ప్రసాద్ రావు, మునిరాజు, మహేష్, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.

## పి ఏమ్ విశ్వకర్మ యోజన లబ్ది దారులకు ఉచిత పనిముట్లు పంపిణి



**డోన్, పల్లె వెలుగు ఏప్రిల్ 19**

భారత ప్రధాని నరేంద్ర మోడీ కుల వృత్తుల వారిని ఆర్థికంగా చేయూత ఇవ్వడానికి బీజేపీ ప్రభుత్వం 18 రకాల కుల వృత్తుల వారికి ఉచితంగా శిక్షణ ఇస్తూ, వారికీ శిక్షణ లో కూడా రోజుకు 500 రూ.లు చెల్లించి, శిక్షణ పూర్తి చేసుకున్న తరువాత వారికి ఉచితంగా 15000 విలువ గల పనిముట్లును పేద ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి సహాయ సహకారాలు బీజేపీ ప్రభుత్వం అదినిస్తుందని ఆంధ్రప్రదేశ్ బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు హేమసుందర్ రెడ్డి అన్నారు, శనివారం డోన్ పట్టణం లోని పోస్టాఫిస్ నందు పీఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారులకు వచ్చిన పనిముట్లు పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టు మాస్టర్ నాగరాజు మాట్లాడుతు లబ్ది దారుల కు పనిముట్లతో పాటు వారికి బ్యాంకు వారు 5% వడ్డీకి ఒక లక్షరూపాయలు ఎటువంటి సురిటీ లేకుండా లోను కూడా ఇస్తారన్నారు. ఈ కార్యక్రమం లో పోస్టు తిమ్మారెడ్డి, విశ్వకర్మ ఇంప్లిమెంటేషన్ మెంబర్ ఆర్మీ రామయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు పోలా వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రామచంద్ర నాయుడు, ముని స్వామి, బలమద్దయ్య, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ పండుగ సందర్భంగా పేదలకు చీరలు అందచేత



**పల్లె వెలుగు , ఏప్రిల్ 19** డోన్ పట్టణం ప్రార్థన సమయం ఆధ్వర్యంలో ఆదివారము జరగబోయే ఈస్టర్ పండుగ సందఠరేగా ఎం రాజశేఖర్ ఎల్ ఐ సి డెవలప్మెంట్ ఆఫీసర్ ఆర్థిక సహాయంతో ఇవ్వడం జరిగింది. జానప్రభాకర్ మాట్లాడుతూ ఆదివారము క్రైస్తవ లోకమంతా ఈస్టర్ పండగ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ సందఠరేగా క్రీస్తు ప్రేమను పంచుతూ, పేదలకు చీరలు ఇవ్వడం ఎంతో సంతోషకరమైన విషయం క్రీస్తు కూడా అదే నేర్పించింది. విధావరాళ్లకు దిక్కులేని బిడ్డలకు పేదలకు అనాధలకు మన శక్తి కొద్ది సహాయము చేయాలని చెప్పినాడు చీరలు సహాయం చేసిన దాత రాజశేఖర కుటుంబము చల్లగా ఉండాలి దీవించినారు.

## జిల్లా మలేరియా అధికారి ఆకస్మికతనిఖీ.



**బేతంచెర్ల ఏప్రిల్ 19 (పల్లె వెలుగు ).**

బేతంచెర్ల మండలం,ఆర్ఎస్ రంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని,ముద్దవరం గ్రామాన్ని, నంద్యాల జిల్లా మలేరియా అధికారి కామేశ్వర రావు శనివారం నాడు అకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.అక్కడ ఉన్న డెంగ్యూ కేసును పరిశీలించారు.అలాగే ఫ్రైడే కార్యక్రమాన్ని కూడా తనిఖీ చేశారు. సచివాలయం నందలి రికార్డులను పరిశీలించి,సిబ్బందికి తగు సూచనలు మరియు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమం నందు జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు తోపాటు సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు మరియు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మెగా ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి.

**- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



**నందికొట్కూరు. ఏప్రిల్ 19 . పల్లె వెలుగు ):**ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందఠరేగా నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం కొణిదెల గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఈ నెల 20 వ తేది జరుగుతుందని అందరు సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కొనిదెల గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఉచిత వైద్యం అందించేందుకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, తాను తన భర్త డాక్టర్ పి.శివచరణ్ రెడ్డిల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉచిత వైద్య శిబిరం ను సద్వినియోగం చేసుకోవలసిందిగా ఆమె మనవి చేశారు. శనివారం అనగా 20-04-2025 ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఎలిమెంటరీ స్కూల్, పోచమ్మ గుడి దగ్గర కొణిదెల గ్రామంలో వైద్య శిభిరం జరుగుతుందన్నారు.

## బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలి : విశ్వ హిందూ పరిషత్



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 19 .పల్లె వెలుగు ):**వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల ముసుగులో పశ్చిమ బెంగాల్ లో హిందువుల పైన జరుగుతున్న దాడులను విశ్వ హిందూ పరిషత్ ఖండించింది.శనివారం నంద్యాల స్థానిక కలెక్టర్ ని కలిసి వారి ద్వారా గౌరవ రాష్ట్రపతి గారికి బెంగాల్ లో హిందువులపైన జరుగుతున్న దాడులను అరికట్టే విషయంలో విఫలమైన మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తూ రాష్ట్రపతి పాలన ను విధించి పరిస్థితులను అదుపు చేయాలని విశ్వ హిందూ పరిషత్ దేశంలోని అన్ని జిల్లాల కలెక్టర్ లకు వినతి పత్రాలు సమర్పించిందని వి.హెచ్.పీ జిల్లా అధ్యక్షులు బుగ్గన చంద్రమౌళీశ్వర రెడ్డి తెలిపారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు యర్రం విష్? వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ నాయకులు హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ప్రశ్నించాలని అన్నారు , మెజారిటీ హిందూ దేశంలో హిందువులపై అరాచకాలకు మద్దతు తెలుపుతున్న రాష్ట్ర ప్రభుత్వాలకు త్వరలో హిందూ సమాజము చరమ గీతం పాడే సూచనలు స్పష్టంగా కనబడుతున్నాయని అన్నారు.బెంగాల్ లో దాడులు చేస్తున్న వారందరూ బాంగ్లాదేశ్ నుండి వచ్చిన రోహింగ్యాలే అని , అమాయక ముస్లిం సోదరులను వక్ఫ్ సవరణ పై తప్పు దోవ పట్టిస్తున్న కొన్ని తెగల ముస్లిం అగ్ర నాయకుల దోపిడీ భాగోతం సమాజానికి తెలియకుండా ఇటువంటి దాడులకు , కవ్వింపు చర్యలకు , అనవసర ర్యాలీలకు వీరిని ప్రోత్సహిస్తున్నారని సదరు నాయకులు ఇప్పటికైనా వాస్తవ పరిస్థితులను ప్రజలకు , అమాయక ముస్లిం సోదరులకు వివరించి క్షమాపణ కోరాలని వారు అన్నారు.వక్ఫ్ సవరణను ముస్లిం సమాజంలో వివక్షకు గురవుతున్న అనేక తెగలకు సంబంధించిన ముస్లిం సోదరులు, మహిళలు స్వాగతిస్తున్నారని వారు ఈ సందఠమేుగా గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్ , జిల్లా ఉపాధ్యక్షులు శేష సాయి , చిలుకూరి శ్రీనివాస్ మేడా మురళి , ఇనుగూరి రమేష్ , రాం ప్రసాద్ , విశ్వ నాథ రెడ్డి , వెంకట సుబ్బయ్య , చంద్ర శేఖర్ తదితర హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




## ప్రథమ స్థానం సాధించిన నంద్యాల జిల్లా విద్యార్థి ని అభినందించిన ఎంపి

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 19 . పల్లె వెలుగు ):**నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం జూపాడు బంగ్లా మండలం తాటిపాడు గ్రామానికి చెందిన వంగాల అజయ్ రెడ్డి ఈడబ్లుఎస్ విభాగంలో జాతీయ స్థాయిలో ప్రథమ ర్యాంకు దక్కించుకోవడంపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆనందం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో చదువుకుంటున్న నంద్యాల జిల్లాకు చెందిన వంగాల అజయ్ రెడ్డి ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్స్ జాతీయ స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలవడం నంద్యాల జిల్లాకే గర్వకారణమని, అజయ్ రెడ్డి భవిష్యత్తులో మరింత గొప్పగా చదువులో రాణించి నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్ కు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.అలాగే కర్నూలు చిన్న టేకూరు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఐ ఐ టీ మెడికల్ అకాడమీ జె ఈ ఈ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన వై. రాజు (771), ఏ. నవీన్ (1020) ఎం. అశోక్ నాయక్ (2752), ఎం. హేమంత్ నాయక్ (2859), బి. బానోత్ నాయక్ (2991), బి. నరదీఫ్ (3045) ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా డి సి ఓ డాక్టర్ ఐ. శ్రీదేవి, కళాశాల డైరెక్టర్ జి. ఉమామహేశ్వరప్ప, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## రైల్వే పనులకు చెరువుల మట్టి ని వాడడం దుర్మార్గం



**-చెరువులను కాపాడండి.**

**రైతులను ఆదుకోండి**

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 19 . పల్లె వెలుగు ):**నంద్యాల జిల్లాలోని మహానంది మండలం గాజులపల్లి వద్ద జరుగుతున్న రైల్వే డబ్బులు లైన్ పనులకు గోపవరం గ్రామంలోని బైరవాని చెరువు నుండి. నంద్యాల మండలం అయ్యాలూరు చెరువు నుండి లక్ష క్యూవి క్కుల మట్టి ని రైల్వే పనులకు వాడడం దుర్మార్గమని చెరువులను నమ్ముకున్న రైతుల పరిస్థితి దయనీయంగా మారుతుందని వెంటనే రైల్వే కాంట్రాక్టర్లకు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్. సిపిఐ మండల కార్యదర్శి ఆర్ సామేలు. ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.నంద్యాల జిల్లాలో మహానంది మండలం గాజు లపల్లి గ్రామం వద్ద జరుగుతున్న డబుల్ ట్రాక్ రైల్వే పనులు జరుగుతున్నాయని వాటి పనులకు గోపవరం గ్రామంలోని భైరవాని చెరువు నుండి 55 వేల టిప్పర్ల మట్టిని నంద్యాల మండలం అయ్యా లూరు గ్రామ చెరువు నుండి 25 వేల టిప్పర్ల మట్టిని వాడుకునేందుకు దొడ్డి దారిన రైల్వే కాంట్రాక్టర్ అనుమతి తెచ్చుకుని చెరువులు నుండి మట్టిని ఉపయోగించుకోవాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని రైతు పొలాలకు చెరువుల ద్వారా నీటిని వాడుకోవడము జరుగుతోందని మట్టి నీ అంత కాంట్రాక్టర్ వాడుకోవడం వల్ల చెరువు ఉపయోగం లేకుండా పోతుందని అన్నారు.రైల్వే పనులకు కాంట్రాక్టర్ సారవంతమైన పొలం లోని మట్టిని వాడుకోవాలని రాజకీయ అండదండలతో 1క్యవిక్ మట్టికి 1-00 రూపాయి లాగా ప్రభుత్వంతో అనుమతి తెచ్చుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ చెరువులను నిర్వీర్యం చేసే పనిలో భాగంగా చెరువు నుండి మట్టిని తోలుకోవడము వల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ప్రభుత్వ అధికారులు అధికార పార్టీ నాయకులు రైల్వే కాంట్రాక్టర్ చేసే అవినీతికి అడ్డుకట్ట వే సి రైతులను ఆదుకోవాలని పై నాయకులు అధికారులకు తెలిపారు.

### మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచకుళ్ల రాజేష్ రెడ్డి

వెల్దండ మండల కేంద్రానికి చెందిన చిమ్ముల అల్వాల్ రెడ్డి మరణం తెలిసిందే కాగా ఆయన దశ దినకర్మ రోజున ఆయన స్వగృహం నందు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి గారు మరియు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ళ రాజేష్ రెడ్డి గారు వచ్చి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం ఎల్లప్పుడు మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం మోతిలాల్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ వావిళ్ళ సంజీవ్ కుమార్, ఎన్నం భూపతిరెడ్డి, తక్కెళ్ళపల్లి శేఖర్, కొయ్యల పుల్లయ్య,బస్నమోని శ్రీను, అంజయ్య, అన్నెపు రామస్వామి తదితరులు పాల్గొన్నారు

# బనగానపల్లెలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సుడిగాలి పర్యటన





**బనగానపల్లె. ఏప్రిల్ 19 . పల్లె వెలుగు ):**బనగానపల్లె పట్టణాన్ని ట్రాఫిక్ సమస్య నుంచి విముక్తి కల్పించేందుకు, రహదారులను విస్తరించడంతో, మెరుగైన మౌలిక సదుపాలయాల కల్పనకు సమగ్రమైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలియజేశారు.. ఈ రోజు ఉదయం బనగానపల్లి పట్టణంలో సుడిగాలి పర్యటన చేసిన మంత్రి.. పట్టణంలో విస్తృతంగా పర్యటించడం జరిగింది.. ముఖ్యంగా ప్రస్తుతం బనగానపల్లె పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యల నుండి స్థానిక ప్రజలకు విముక్తి కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.బనగానపల్లెలో నాలుగు రోడ్ల కూడళ్లలో ట్రాఫిక్ సమస్య లేకుండా రహదారులను విస్తరించేందుకు.. పట్టణంలోకి ప్రవేశించే సరిహద్దు ప్రాంతాల్లో స్వాగత ద్వారాలు నిర్మించేందుకు ప్రభుత్వ ఆర్కిటెక్చర్ లతో నేడు మంత్రి చర్చించడం జరిగింది.. ఈ రోజు ఉదయం రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ హెచ్ వోడి ఆర్కిటెక్ వింగ్ అధికారులు మరియు స్థానిక ఆర్ అండ్ బీ అధికారులతో కలిసి బనగానపల్లెలోని పలు రోడ్ల జంక్షన్ ల ను నేడు మంత్రి పరిశీలించడం జరిగింది.. బనగానపల్లె నుండి వివిధ మార్గాలకు వెళ్లే జంక్షన్ ల అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో భాగంగా ఆర్కిటెక్చర్ ల సలహాలు, సూచనలు తీసుకోవడం జరిగింది.. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపేలా ఆయా జంక్షన్ లు అభివృద్ధి చేయాల్సి ఉంటుందని, అందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలని అర్కిటెక్చర్ లకు మంత్రి సూచించడం జరిగింది.ఒకవైపు పట్టణానికి స్వాగత ద్వారాలు ఏర్పాటు చేయడంతో పాటు, పట్టణంలో ఉన్న ప్రధాన రింగ్ సర్కిల్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే విధంగా అభివృద్ధిపరచాలని అధికారులకు మంత్రి సూచించారు.రోడ్డు ప్రమాదాలకు తావులేకుండా ప్రజలు స్వేఛగా తిరిగేలా ఈ సర్కిల్ లను విస్తరించి ట్రాఫిక్ సమస్యలకు ఫుల్ స్టాప్ పెట్టాలని మంత్రి కోరడం జరిగింది. తాడిపత్రి రోడ్డు, కోయిలకుంట్ల రోడ్డు, యాగంటి పల్లి, బేతంచెర్ల రోడ్డు, పాణ్యం రోడ్ల జంక్షన్ల అభివృద్ధికి త్వరితగతిన సమగ్ర ప్రణాళికలతో కూడిన నివేదిక రూపొందించి ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించడం జరిగింది.అదే సమయంలో పూర్వం నవాబుల కాలం నుంచి పాణ్యం రోడ్డు, యాగంటి పల్లె రోడ్డుల్లో పట్టణ భద్రత రీత్యా ఏర్పాటు చేసిన స్వాగత ద్వారాలు శిథిలావస్థకు చేరుకున్నాయి.. అయితే వాటిని యథాస్థానంలోనే ఉంచి, ఆయా కట్టడాలను పాడు చేయకుండా, నేటి కాలానికి అనుగుణంగా వాటికి మెరుగులు దిద్ది, గత సంస్కృతిని ప్రతిబింబించేలా రూపొందించాలని మంత్రి ఆర్కిటెక్ట్ లకు ప్రత్యేకంగా సూచనలు చేయడం జరిగింది. బనగానపల్లెలో రోడ్లు, డ్రెయిన్లను పరిశీలించిన మంత్రిలి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఈ రోజు సుడిగాలి పర్యటనలో భాగంగా బనగానపల్లె పట్టణంలోని నాయక్ వారి వీధి, బత్తులూరుపాడు, లాల్ మసీద్ వీధిలో జరుగుతున్న డ్రైనేజీ, సిమెంట్ రోడ్ల నిర్మాణాలను పరిశీలించడం జరిగింది.. త్వరితగతిన సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి, మురికి నీరు సక్రమ పద్ధతిలో డ్రైనేజీల్లోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది.. వీధుల్లో రోడ్డుకు అడ్డంగా ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలను తొలగించి, పాడైపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.. ఎన్ని విద్యుత్ స్తంభాలు పాడైపోయాయి, ఎన్ని కొత్త విద్యుత్ స్తంభాలు అవసరం అవుతాయో నివేదిక ఇవ్వాలని మంత్రి కోరడం జరిగింది.

# మోక్షం ప్రసాదించే గజేంద్ర మోక్షం ఒక్కసారి వింటే చాలు!

**మంత్రాలయం ఏప్రిల్ 19 పల్లె వెలుగు పత్రిక** ప్రతినిధి)పోతన రచించిన భాగవతంలో గజేంద్ర మోక్షం గాథ వివరించి ఉంది. అయితే శుక్ర మహర్షి, శ్రీమహావిష?వు గజేంద్రుడిని కాపాడటానికి కోసం భూలోకానికి వచ్చాడని పరీక్షిత్తు మహారాజుకు చెప్పగా, అప్పుడు పరీక్షిత్తు మహారాజు గజేంద్రుడి కథని వివరంగా చెప్పమని అడుగుతాడు. మరి గజేంద్రమోక్షంలో ఉన్న రహస్యం ఏంటనేది మనం ఇప్పుడు తెలుసుకుందాం.? పూర్వం ఒకప్పుడు క్షీరసాగర మధ్యలో త్రికూట పర్వతం ఉండేది. ఆ పర్వతానికి మూడు శిఖరాలు ఉండగా, ఒక శిఖరం బంగారంతో, ఒక శిఖరం వెండితో, ఒక శిఖరం ఇనుముతో చేయబడ్డాయి. అయితే అందులో ఉన్న అడవిలో అన్ని రకాల జంతువులు ఉండగా, ఏనుగులు గుంపులు గుంపులుగా తిరుగుతూ ఉండేవి. ఆ ఏనుగులకు దాహం అవ్వగా తిరుగుతూ తిరుగుతూ సరోవరానికి చేరుకున్నాయి. ఆసరోవరంలో దాహం తీర్చుకోవడానికి ఏనుగుల గుంపు దిగి దాహం తీర్చుకొని బయటికి రాగా గజరాజు మాత్రం నీటిలోకి దిగి నీటిని పీల్చి ఆకాశంలోకి విసరగా తొండంలోని నీటిలో ఉన్న చేపలు అన్నీ కూడా వెళ్లి మీనరాశిలోకి, ఎండ్రకాయలు కర్కాటక రాశిలోకి, మొసళ్ళు మకర రాశిలోకిపడిపోయాయి. ఈవిధంగా గజరాజు నీటిలోకి దిగి చేస్తుండటం చూసిన ఒక పెద్ద మొసలి గజరాజు కాలుని గట్టిగ పట్టుకొని నీటిలోకి లాగుతుండగా మొసలి నుండి తన ప్రాణాలను ఎలా రక్షించుకోవాలి అని అనుకుంటూ ఉండగా ఆస్థితిలో అతడు పూర్వం చేసిన పుణ్యం పూజ గుర్తుకు వచ్చినది. అప్పుడు గజరాజు రక్షణ చేసేవాడు స్థితికారుడై ఉండాలి. స్థితికారుడు శ్రీమహావిష?వు కనుక స్తోత్రం చేసింది. "నీవు తప్ప నన్ను ఇప్పుడు రక్షించే వారు ఎవరూ లేరు, నాతప్పులన్నీ క్షమించమంటూ శరణాగతి చేస్తూ, వైకుంఠం నుండి పరమాత్మ తనను తాను మరిచిపోయి రావాల"ని ప్రార్థించింది. అప్పుడు మహావిష?వు శంఖు,చక్ర, గద లేకుండా లక్ష్మీదేవికి చెప్పకుండా అలానే వైకుంఠం నుండి బయలు దేరగా, లక్ష్మీదేవి ఎన్నడూ ప్రార్థించని గజరాజు ఒక్కసారి ప్రార్థించగానే స్వామివారు ఇలా వెళ్ళిపోతున్నారంటూ మహావిష?వు వెనుక బయలుదేరింది, లక్ష్మీదేవి వెనుక గరుత్మంతుడు, శంఖు చక్రములు వారి వెనుక పురుష రూపందాల్చి పరిగెడుతూ ఉన్నాయి. ఈవిధంగా సరోవరం చేరి మహావిష?వు సుదర్శన చక్రాన్ని పిలిచి నీటిలోకి వెళ్లి మొసలి తలని ఖండించమని చెప్పడంతో, సుదర్శన చక్రం నీటిలోకి వెళ్లి మొసలి తలని నరికి వేయడంతో గజరాజు అప్పుడు ఊపిరిని పీల్చుకుంటాడు.గజరాజు నీటి నుండి తామర పుష్పాన్ని తీసుకువచ్చి స్వామివారి పాదాలకు పెట్టి నమస్కరించింది. మొసలి చనిపోయినప్పుడు అందులో నుండి ఒక గంధర్వుడు వచ్చి గంధర్వ లోకానికి వెళ్ళిపోయాడు. ఇలా కథ వింటూనే పరీక్షిత్తుడు శుక మహర్షితో ఇంతటి పుణ్యం ఆ గజరాజుకి ఎలా వచ్చిందో చెప్పమని అడుగగా, ఒకప్పుడు ద్రవిడ దేశాన్ని పరిపాలించే రాజు ఉండేవాడు, అతడు అష్టాక్షరీ మంత్రోపదేశమును పొంది ఒక పర్వత శిఖరానికి చేరుకొని అక్కడ అష్టాక్షరీ మంత్రం ఉపాసన చేద్దామని భావించి అక్కడే మంత్రం జపం చేస్తుండగా, అక్కడికి అగస్త్య మహర్షి వచ్చాడు. అయితే మంత్రజపం చేస్తున్నానని మహర్షి వచ్చినా లేవక పోవడంతో ఆగ్రహించిన అగస్త్య మహర్షి 'ఏనుగు యోని యందు జన్మించెదవు!' అని శపించాడు. ఐతే మహాపురుషులు ఏనాడు అయితే మీ ఇంటికి వస్తారో ఆ రోజే మీ పూజ ఫలించిందని గుర్తు పెట్టుకోవాలి!' అని అనడంతో అలా గజరాజుగా జన్మించి తన ప్రాణాలు పోయే సమయంలో గతజన్మలో చేసిన మంత్రానుష్టాన ప్రభావం వలన శ్రీమన్నారాయణుడు గుర్తుకు వచ్చి శరణాగతి చేసాడు.

ఇక గంధర్వుని విషయానికి వస్తే, గంధర్వుడు ఒక రోజు



గంధర్వ కాంతలతో నీటిలో నిలబడి స్నానం చేస్తుండగా అక్కడికి బాగా చిక్కిపోయిన ఒక మహర్షి రాగా అతడిని అపహాస్యం చేస్తే గంధర్వ కాంతలు నవ్వుతారని భావించి నీటిలోపలి నుండి వచ్చి ఆమహర్షి కాళ్ళని లాగడంతో మహర్షి నీటిలో పడిపోయాడు. అప్పుడు ఆగ్రహించిన మహర్షి 'నీకు నీటి అడుగు నుండి వచ్చి కాళ్ళు లాగే అలవాటు ఉన్నది కనుక అలా చేసే మొసలివై జన్మించమని శపిస్తాడు. ఆవిధంగా సుదర్శన చక్రంతో తల నరకబడగా అతడికి శాపవిమోచనం కలిగింది. అందుకే గంధ్వరుడు అయి గంధర్వ లోకానికి వెళ్ళిపోయాడు.ఈవిధంగా భాగవతంలో చెప్పిన కథలన్నీ ఒక ఎత్తు, గజేంద్ర మోక్షం ఒక ఎత్తు. ఎవరు అయితే ఈ గజేంద్ర మోక్షం కథని శ్రద్ధగా వింటారో పాపాలు పరిహరించ బడతాయి. ఐశ్వర్యం కలసి వచ్చి దరిద్రం తొలగిపోతుంది. గ్రహ దోషాల వలన కలిగే పీడలు తొలగిపోతాయి.

# హజ్ -2025 ఏర్పాట్లపై తెలుగు రాష్ట్రాల సమన్వయ సమావేశం








**-ఏపీ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, తెలంగాణ సలహాదారుడు షబ్బీర్ అలీ సమీక్ష**

**-తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ ప్రతినిధులు హాజరు**

**-హజ్ యాత్ర విజయవంతం కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

**-ప్రభుత్వ ఏర్పాట్లను సద్వినియోగం చేసుకోవాలి**

**-రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపు**

**అమరావతి. ఏప్రిల్ 19 . పల్లె వెలుగు ):**హజ్-2025 యాత్రకు సంబంధించిన ఏర్పాట్లపై రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల సమన్వయ కమిటీ సమావేశం శనివారం హైదరాబాదులో జరిగింది. తెలంగాణ సచివాలయంలో ఏపీ న్యాయ, మైనారిటీ వ్యవహారాల సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, తెలంగాణ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అధ్యక్షతన హజ్ ఏర్పాట్లపై సమీక్షించారు. హైదరాబాదు ఎంబార్కేషన్ సెంటర్ నుంచి హజ్ కు ఏపీ నుంచి యాత్రికుల ప్రయాణం ఈనెల 29వ తేదీ నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో వసతి ఏర్పాట్లపై ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక పర్యవేక్షణ కు కార్యాచరణ చేపట్టారు.ఏపీ హజ్ యాత్రికులకు ఏంబార్కేషన్ కేంద్రాల వద్ద అన్ని వసతుల ఏర్పాట్లపై దృష్టి సారించాలనే ఆదేశాలతో మైనార్టీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా ఏపీ, తెలంగాణ మైనారిటీ సంక్షేమ మంత్రిత్వ శాఖలు సమన్వయంతో యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకునేందుకు ముందుగా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించినట్లు ఏపీ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.హజ్ యాత్ర విజయవంతం కోసం పకడ్బందీగా ఏర్పాట్లు.2025 హజ్ యాత్రను విజయవంతంగా నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య సమన్వయ సమావేశంలో పలు కీలక నిర?యాలు తీసుకున్నారు.ఏపీ మైనారిటీ వ్యవహారాల సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ నేతృత్వంలో ఏపీ మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సి. హెచ్. శ్రీధర్, తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, ఏపీ హజ్ కమిటీ సభ్యుడు షేక్ హసన్ బాషా, తెలంగాణ హజ్ కమిటీ కార్యనిర్వాహక అధికారి సాజిద్ హుస్సేన్, ఏపీ హజ్ కమిటీ కార్యనిర్వాహక అధికారి ఎస్.ఎం.డి. గౌస్ పీర్, ప్రత్యేక అధికారి కె. యాకూబ్ బాషా తదితర రెండు రాష్ట్రాల సంబంధిత అధికారులు పాల్గొని ఏర్పాట్లపై కీలకమైన నిర?యాల అమలుకు కార్యాచరణ సిద్ధం చేశారు.హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రాన్ని ఉపయోగించే ఆంధ్రప్రదేశ్ యాత్రికుల కోసం అవసరమైన ఏర్పాట్లపై సమావేశంలో సుదీరంగా చర్చించారు.నోడల్ అధికారులను నియమించడం, స్పష్టమైన పికప్, డ్రాప్-ఆఫ్ పాయింట్లను ఏర్పాటు చేయడం, వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులైన యాత్రికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక సహాయ సేవల ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలని నిర?యించారు.ఎంబార్కేషన్ కేంద్రం సమీపంలో ఆంధ్రప్రదేశ్ యాత్రికులకు భద్రమైన, పరిశుభ్రమైన వసతి ఏర్పాట్లును తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటితో సమన్వయం ద్వారా తగిన ప్రాంగణాలను కేటాయించేందుకు నిర?యం తీసుకున్నారు. పురుషులు, మహిళల కోసం వేర్వేరు వసతి కేంద్రాలు, నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజన వసతి, శుద్ధజల తాగునీటి సదుపాయాలు, సేవలందించే సంస్థలను ఎంపిక చేయడం, వాటిపై పర్యవేక్షణ విధానం అమలు చేయడం, విమానాశ్రయ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స, అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించడం వంటి అంశాలుపై రెండు తెలుగు రాష్ట్రాల పర్యవేక్షణ బృందాలు సమన్వయంతో పని చేయాలని నిర?యించారు. చెక్-ఇన్, బోర్డింగ్ ప్రక్రియలను సులభతరం చేయడం, సహాయ కేంద్రాలు, క్షేత్రస్థాయిలో సహాయక సిబ్బంది నియామకం, విమానాల రాకపోకల వివరాలు, లగేజి నిబంధనలపై ఎప్పటికప్పుడు హజ్ యాత్రికులకు సమాచారం అందించడం, డాక్యుమెంట్ల ధృవీకరణ, తక్షణ సమస్యల పరిష్కారానికి సహాయ కేంద్రాల ఏర్పాటు, వసతి కేంద్రాలు, విమానాశ్రయాల్లో భద్రతా సిబ్బంది నియామకం, గుర్తింపు ధృవీకరణ, రద్దీ నివారణ చర్యలు, రోజువారీ సమీక్షలు, ఫిర్యాదు కౌంటర్ల ఏర్పాటు వంటి అంశాలు పై చర్చించి పలు కీలక నిర?యాలు తీసుకున్నారు. గతంలో జరిగిన 2022 హజ్ యాత్ర సందర్భంగా ఎదురైన సమస్యలను పునఃసమీక్షించి, ఈసారి మరింత సమర్థవంతమైన సమన్వయంతో సేవలు అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేసారు. ఏపీ నుంచి 1630 మంది హజ్ యాత్రకు ఈ ఏడాది వివిధ దశల్లో హైదరాబాద్, బెంగళూరు ఏంబార్కేషన్ కేంద్రాల నుంచి బయలుదేరుతున్నారని వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు చేపట్టి వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు, యాత్రికులు అందరూ వినియోగించుకోవాలని ఏపీ న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు.

# కుప్పంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**చిత్తూరు జిల్లా బ్యూరో , పల్లె వెలుగు ) కుప్పం : ఏప్రిల్ 19 :** కుప్పం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం స్వఛ్ ఆంధ్ర కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం స్వఛ్ఛాంధ్ర దివస్ కార్యక్రమాన్ని ప్రతి నెల మూడవ శనివారంచేపడుతుందని పేర్కొన్నారు. అనంతరం బస్టాండ్ ప్రాంగణాన్ని చెత్త చెదారులను శుభ్రపరచారు. అనంతరం ప్రజలకు స్వఛ్ ఆంధ్ర దివాస్ కార్యక్రమాన్ని గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం

## రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కు నత్తం మణి




**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ఏప్రిల్ 19 :** కుప్పం నియోజకవర్గం చెక్కు నత్తం పంచాయతీలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో శనివారం స్వఛ్ఆంధ్ర - స్వఛ్దివస్ కార్యక్రమం జరిగింది. మణి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ, దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. అనంతరం పంచాయతీ స్థానిక పాఠశాల విద్యార్థులు స్వఛ్ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెక్కునేత్తం మణి, పార్టీ అధ్యక్షులు మునిరత్నం, రామప్ప, పంచాయతీ కార్యదర్శి మురళి, రవి, కృష?ప్ప, మాదేశ్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న భూమాకిషోర్ రెడ్డి



**దొర్నిపాడు ఏప్రిల్ 19 ( పల్లె వెలుగు )** దొర్నిపాడు మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నే గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ వైసిపి నాయకుడు రఫీ కుమారుని వివాహవేడుకల్లో ఆర్లగడ్డ వైసిపి నాయకుడు భూమా కిషోర్ రెడ్డి పాల్గొన్నారు, నవ దంపతులను ఆశీర్వదించి వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు భూమా చెంచిరెడ్డి, జాకీర్ భాష, మాజీ సర్పంచ్ కర్నాటి కృషా?రెడ్డి,కరీముల్లా దస్తగిరి మోహన్ నాయుడు,నాగేశ్వరరావు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, అంబటి మహేశ్వర రెడ్డి, బత్తులరాజు తిమ్మయ్య పొలకట్టు వెంకట కులాయి తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్




**నంద్యాల క్రైమ్. ఏప్రిల్ 19 . పల్లె వెలుగు ):**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వఛ్ ఆంధ్ర- స్వఛ్ దివస్" కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ లు సర్కిల్ ఆఫీస్ ఆఫీసుల యందు మరియు హెడ్ క్వార్టర్ నందు గల జిల్లా పోలీస్ కార్యాలయ పరిసరాలు,మోటర్ వెహికల్ విభాగం, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలు, ఆయుధ విభాగం, కానారేన్స్ హాల్ పరిసరాలు, స్పెషల్ బ్రాంచ్, పాస్పోర్ట్ కార్యాలయం, సైబర్ క్రైమ్ కార్యాలయం ఇలా అన్ని విభాగాల నందు గల సిబ్బంది ఈ స్వఛ్ఆంధ్ర స్వఛ్దివస్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. పారలు, గుణపం చేతపట్టి పిచ్చి మొక్కలను తొలగించారు. చిన్న చిన్న గుంతలు పూడ్చారు.మన ఇల్లు లాగానే మన కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ స్వఛ్ ఆంధ్ర - స్వఛ్ దివస్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ను పరిశుభ్రపరచడంలో సహాయ పడుతుందని నమ్ముతూ నేటి నుండి నాతోటి వారికి స్వఛతేపై అవగాహన కల్పించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు.

# ఉపాధి పనులకు వెళుతూ గుండెపోటుతో వ్యక్తి మృతి..



**అట్లూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 19** ఆ కుటుంబానికి తీరని కష్టాలు ఆ ఇంటిపై కరాల నృత్యం చేస్తూ ఆ కుటుంబాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తుంది.. ప్రతిరోజు కూలి పనులకు పోతే కానీ పూట గడవని ఆ ఇంట్లో చిన్నారి హార్ట్ లో రంధ్రం పడి అతి కష్టం మీద ప్రాణాపాయ స్థితిలో నుండి బయటపడగా.. నేడు మృత్యురూపంలో ఆ కుటుంబ పెద్దని బలి తీసుకొని ఆ కుటుంబాన్ని రోడ్డున పడేసింది.. వివరాల్లోకి వెళితే కడప జిల్లా అట్లూరు మండల పరిధిలోని కమలాకూరు దీన్ని మీద పల్లె హరిజనవాడ గ్రామంలో చాట్ల పోలయ్య భాగ్యమ్మ దంపతులు నివాస ఉంటున్నారు.. వీరికి ఇద్దరు సంతానంకాగా.. తొమ్మిదేళ్ల చిన్నారి శృతి హార్ట్ లో రంధ్రం పడి అతి కష్టం మీద మృత్యువు నుండి బయటపడగా.. నేడు ఆ కుటుంబ పెద్దను మృత్యు కబలించు వేసింది.. చాట్ల పోలయ్య ఉదయాన్నే లేచి ఉపాధి పనులకు వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరగా దారి మధ్యలో గుండెపోటుతో అక్కడే కింద పడిపోవడంతో స్థానికులు గమనించి హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు అన్నారు.. ఇది తెలుసుకున్న మృతుడి భార్య పిల్లలు ఆక్రందనలతో ఆ ప్రాంతమంతా విషాద ఛాయలు అమ్ముకున్నాయి.. ఇంటి పెద్దదిక్కు కోల్పోవడంతో ఇక మాకు దిక్కేమిటి అంటూ వారి రోదనలు అందరినీ కలిసి వేసింది.. ఈ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని ఆ ఊరి గ్రామస్తులు పేర్కొంటున్నారు..

# ఎలక్ట్రానిక్ వ్యర్ధ పదార్ధాలను తొలగించండి








## -స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

కొత్తపల్లి. ఏప్రిల్ 19 . (పల్లె వెలుగు :స్వఛ్ఛ ఆంధ్ర - స్వర? ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని ఎలక్ట్రానిక్ వ్యర్ధ పదార్థాలను తొలగించేందుకు తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. కొత్తపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన స్వఛ్ఛ ఆంధ్ర - స్వర? ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వఛ్ఛ ఆంధ్ర స్వర? ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఎలక్ట్రానిక్ వ్యర్ధ పదార్థాలను తొలగించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ ఏడాది జనవరి నుండి న్యూ ఇయర్ క్లీన్ చార్ట్ తో స్వఛ్ఛ ఆంధ్ర స్వరా?ంధ్ర కార్యక్రమం ప్రారంభించమన్నారు. ప్రతినెలా ఒక థీమ్ తో పరిశుభ్రత కార్యక్రమాలు విస్త ృతంగా చేపడుతున్నామన్నారు. ఫిబ్రవరి మాసంలో సోర్స్ - రిసోర్స్ థీమ్ లో భాగంగా చెత్త నుండి సంపదను స ృష్టించే కార్యక్రమం చేపట్టామన్నారు, మార్చి మాసంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ - ప్రమోట్ రీ యూజబుల్ కాన్సెప్ట్ తో స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ మాసంలో ఇ చెక్ ద్వారా ఈ వేస్ట్ ను ఏ విధంగా తొలగించాలని ప్రధాన ఉద్దేశంతో కార్యక్రమం చేపట్టామన్నారు. ఇందులో భాగంగా "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని ఈ మేరకు అన్ని కార్యాలయాల్లో పాడైపోయిన పనికిరాని టీవీలు, సెలోఫోన్ చార్జర్లు, స్పీకర్లు, మౌస్ లు, ప్రింటర్లు, స్కానర్లు, సిపియు, యుపిఎస్, స్టెబిలైజర్ ఇతర కంప్యూటర్ పరికరాల జాబితాను తయారుచేసి ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీసైకిల్, రీయూస్) సెంటర్లకు తరలించి సంబంధిత జాబితాపై రసీదు తీసుకోనేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కలెక్టర్ తెలిపారు. పనికిరాని పరికరాలకు సంబంధిత ఏజెన్సీ వారు వెలకట్టి నగదు మొత్తాన్ని అందజేస్తారన్నారు. ఆర్ఆర్ఆర్ సెంటర్లను ప్రతి మున్సిపల్ కేంద్రంలోనూ ఏర్పాటు చేయడంతో పాటు పదివేల జనాభా దాటిన గ్రామ పంచాయతీలో కూడా ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో పదివేల జనాభా దాటిన 11 గ్రామపంచాయతీలు ఉన్నాయని వీటన్నిటిలో కూడా ఆర్ఆర్ఆర్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లా మొత్తం మీద మొత్తం 17 ఆర్ ఆర్ ఆర్ సెంటర్లు ప్రారంభమవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఇంట్లో చెత్తను మురికి కాలువలో, రోడ్లమీద వేసే విధానానికి స్వస్తి పలికి రోడ్లు, కార్యాలయాలు, వైద్యాలయాలు, ఇతర ప్రభుత్వ సంస్థలన్నీ మనవిగా భావించి పరిశుభ్రంగా ఉంచుకునేందుకు శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ వ్యర్థాల వలన దోమల వ్యాప్తి చెంది మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని చికిత్సలకు వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్న ఆలోచనలు అందరిలో రావాలన్నారు. నేను, నేను వున్న పరిసర ప్రాంతాలు అపరిశుభ్రం చేయకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు పరిశుభ్రతపై ఎప్పటికప్పుడు ఓరియంటేషన్ ఇవ్వాలన్నారు. టాయిలెట్లకు ముందు తర్వాత ఫ్లెష్ చేయడం, భోజనానికి ముందు విద్యార్థులచే పరిశుభ్రంగా చేతులు శుభ్రం చేసుకోవాలన్న పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థినులకు అవగాహన కల్పించాలన్నారు.

## ఆరోగ్య ప్రదాయిని -మజ్జిగ" అంటూ బాల అకాడమీలో ఆరోగ్య సూత్రాలను అందించిన బట్టర్ మిల్క్ ఆక్టివిటీ



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 19 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమి పాఠశాలలో శనివారము బట్టర్ మిల్క్ డే ని చేసుకోవడము జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపాల్ మాధవీలత పాల్గొని, మాట్లాడుతూ పెరుగుకు నాలుగు రెట్లు నీళ్ళు కలిపి చిలికి వెన్న తొలగిస్తే మజ్జిగ తయారవుతుంది.మజ్జిగ లో ఉండే లాక్టిక్ ఆసిడ్ జీర? శక్తిని మెరుగుపరుస్తుంది మజ్జిగ అనేది అన్ని రకాల వయస్సుల వారికి ఎంతగానో ఉపయోగపడుతుంది. వేసవికాలంలో ఉష?తాపాన్ని నుంచి తప్పించి, శరీరానికి చల్లదానాన్ని ఇస్తుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రామీణ వైద్యులను గుర్తించాలి





కర్నూలు . ఏప్రిల్ 19 . పల్లె వెలుగు ): కర్నూల్ లో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి. భరత్ నివాసంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని గ్రామీణ వైద్యుల గుర్తింపు అవశ్యకతపై డాక్టర్ కేజీ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో కలిసి గ్రామీణ వైద్యులకు సంబంధించిన పలు అంశాలను చర్చించి గుర్తింపు ఇవ్వాలని కోరుతూ మెమొరండం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీడబ్ల్యూఏ రాష్ట్ర ప్రచార కార్యదర్శి దస్తగిరి పర్ల, కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర నాయకులు రఘునాథరెడ్డి, ఇల్లూరి నరసింహ, కల్లూరు మండలం నాయకులు రామచంద్రుడు, కత్తి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.భారత దేశంలో గ్రామీణ వైద్యుల ద్వారా కనీస ప్రాథమిక అవసరాలు ప్రజలకు అందుతున్నాయని వీరికి తగిన శిక్షణ ఇచ్చి మీరు సేవలను వినియోగించుకోవచ్చని అలాగే సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ లాంటి బేసిక్ లైఫ్ స్కిల్స్ ఆర్ఎంపీలకు ప్రభుత్వం బాధ్యతగా తీసుకొని నేర్పించాలని అలాగే అన్ని ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో మీరు సేవలను వినియోగించుకోవచ్చని తెలియజేశారు.గుర్తింపుని ఇవ్వడం ద్వారా మెరుగైన సరియైన చవకైన ప్రాథమిక చికిత్స ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు .ఈ విషయాలన్నీ విన్న మంత్రి సత్య కుమార్ సానుకూలంగా స్పందించారని గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు తెలియజేశారు.

## ఘనంగా తితిదే ధార్మిక కార్యక్రమాలు

### గోసేవ - గోవిందుడి సేవయే -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే





నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 19 . (పల్లె వెలుగు ):గోసేవ గోవిందుడిసేవ వేరుకాదని, ఒక్కటేనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో తుగ్గలి మండలం, రామలింగాయ పల్లి గ్రామంలో వెలసిన శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్క ృతిక కార్యక్రమాలలో భాగంగా ముగింపు సందరరేగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ భారత దేశం గో ఆధారితమైన దేశమని, గో సేవ వల్ల గోవిందుని సేవతో పాటు దేశ సేవ కూడా చేసినట్లు అవుతుందన్నారు. ఈ సందరరేగా వారు గోమాత విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, లక్ష్మీదేవి, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ. వన్నూరప్ప, నాగేష్, రంగన్న, డీలర్ శ్రీనివాసులు, చెన్నంపల్లి, రామయ్య , బలరాముడు, పరశురాముడు, రామ లక్ష్మన్న, ఎన్.శ్రీనివాసులు, వి.హరి, శ్రీరాములు, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

### కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ .

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .



కర్నూలు పల్లె వెలుగు .. .....ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు.వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధరరేగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

## గంగాభవాని ఆలయంలో "మహాపూర్ణా హుతి"



సిద్దవటం ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్ 19 మండలంలోనిమాధవరం 1 గ్రామపంచాయతీ బంగారుపేటలో వెలసిన శ్రీ గంగాభవాని అమ్మవారి 33 వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.అందులో భాగంగా రెండవ రోజు శనివారం అమ్మవారికి ఉదయం గణపతి హోమం రుద్రస్వాహాకారహోమం - లక్ష్మీసహస్రనామ హోమము- వాస్తు, సర్వతోభద్రమండల హోమములు - శ్రీసూక్త -సరస్వతీ అష్టోత్తర శతనామహోమం దుర్గా- సరస్వతీ సూక్త హోమములు - నవగ్రహ చండీహోమము - దేవి సూక్త హోమము ు శాంతి హోమము - దిగ్బలి కూష్మాండ బలి ప్రధానము."మహాపూరా?హుతి" - కుంభాజల ప్రోక్షణం,మంగళ హారతి - మంత్రపుష్పం మహదాశీర్వచనము.పూజలు జరిగాయి.అనంతరం భారీగా అన్న సంతర్పణ జరిగింది.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.కార్యక్రమంలో ఆలయ ట్రస్టు ఫ్యామిలీ ట్రస్ట్ అధ్యక్షుడు మాడా పెద్ద సుబ్బరాయుడు రామక ృష? కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అధునాతనమైన వసతులతో కర్నూలు స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ అందుబాటులోకి తెచ్చాం

### రాష్టంలో ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా పటిష'పరుస్తున్నాం

### రాష్ట ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్




కర్నూలు, పల్లె వెలుగు.......అధునాతనమైన వసతులతో కర్నూలు స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ అందుబాటులోకి తెచ్చాం అని రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య,శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ లో ఏర్పాటు చేసిన లీనియర్ ఆక్సిలరేటర్, సి.టి.సిములేటర్ యంత్రాలు, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, మెడికల్ అంకాలజీ వార్డు లను రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ కలిసి ప్రారంభించారు..ఈ సందరరేగా కాన్సర్ ఇన్స్టిట్యూట్ లోని అన్ని వార్డులను పరిశీలించి, దాదాపు రెండు గంటల సమయం పైగా రోగులతో ముచ్చటిస్తూ గడిపారు.. కేన్సర్ నివారణ విభాగము , అత్యవసర విభాగం, మెడికల్ ఆంకాలజీ వార్డ్ లను పరిశీలిస్తూ అక్కడే ఉన్న రోగులు తిప్పమ్మ, రాజేశ్వరి, సుప్రియ, చిన్నప్ప, రాజు లతో మాట్లాడుతూ వైద్యం ఏ విధంగా అందుతోంది, డాక్టర్లు బాగానే చూసుకుంటున్నారా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని రోగులను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం సూపర్ స్పెషాలిటీ లోని కార్డియో థోరాసిక్ వ్యాస్కులర్ సర్జరీ వార్డు ను పరిశీలిస్తూ బై పాస్ సర్జరీ చేయించుకున్న వారితో మాట్లాడుతూ వారి ఫీడ్ బ్యాక్ ను మంత్రి తీసుకున్నారు..రోగులు స్పందిస్తూ, డాక్టర్లు వైద్య సేవలు చాలా బాగా అందిస్తున్నారని, సమస్యలు లేవని చెప్పడంతో మంత్రి సంతోషించారు.. అనంతరం విలేకరులతో మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో లేని విధంగా కేన్సర్ ఇన్స్టిట్యూట్ లో 28 కోట్ల రూపాయల విలువ గల అత్యాధునిక లీనియర్ ఆక్సిలరేటర్ ను, దాదాపుగా 2 కోట్ల 50 లక్షల రూపాయలు విలువ చేసే అనేక రోగ నిర్ధారణ పరికరాలను కూడా ప్రారంభించామన్నారు..తద్వారా రాష్ట్రంలో అధునాతమైన క్యాన్సర్ చికిత్స కర్నూలు లో అందబోతుందన్నారు... ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా పటిష్టపరిచే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. 2018 సంవత్సరంలో కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉన్న సమయంలో కేంద్రం నుండి 60 శాతంతో రాష్ట్రం నుండి 40 శాతంతో 120 కోట్ల రూపాయలతో స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ మంజూరు అయిందన్నారు... ఐతే కేంద్రం నుండి నిధులు విడుదల అయినప్పటికీ పనులు మొదలు పెట్టకుండా గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు కాలయాపన చేశారన్నారు.. రాయలసీమలో చాలామంది పేద ప్రజలు ఉన్నారని, క్యాన్సర్ కేసులు ఏటా పెరుగుతూ పోతున్నాయన్నారు.. 2022 సంవత్సరంలో 73 వేల కొత్త క్యాన్సర్ కేసులు వస్తే అందులో 41 వేల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు..అయినా కూడా గత ప్రభుత్వం కేన్సర్ ఇన్స్టిట్యూట్ పై శ్రద్ధ పెట్టలేదన్నారు.అధునాతమైన వైద్య సేవలు అందించడానికి డాక్టర్లు సిద్ధంగా ఉన్నారని, వారికి ఇన్రాోస్ట్రక్చర్, ఎక్విప్మెంట్, సర్జికల్ ఫెసిలిటీ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు..మార్చి 30 వ తేది నాటికి క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ మౌలిక సదుపాయాలు పూర్తి చేసుకుని, టెక్నీషియన్లు డాక్టర్లు స్పెషలిస్టులు సూపర్ స్పెషలిస్టులు కూడా అందుబాటులోకి రావాలని లక్ష్యాన్ని పెట్టడం జరిగిందని, కానీ మార్చి 4 వ తేదీకే నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేసి ట్రైల్ బేస్ మీద అనేక రకాలైన సర్జరీలు చేసి ఉచితంగా వైద్య సేవలు అందించారన్నారు.. ఈ విధంగా సేవాభావం అంకితభావం ఉన్న డాక్టర్లు ఉన్నప్పుడు వారిని మోటివేట్ చేసి వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ విషయాలను గత ప్రభుత్వం మరిచినప్పటికీ మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్య రంగంపై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సమీక్షలు నిర్వహించి వైద్యులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు.. క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ లో కేవలం ఆంధ్రప్రదేశ్ కి సంబంధించిన రోగులే కాకుండా కరా?టక, తెలంగాణ నుండి వచ్చి ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు.ప్రైవేట్ ఆస్పత్రులలో 20 నుండి 25 లక్షల వరకు అందించే వైద్యాన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా అందిస్తున్నారని విషయాన్ని అదేవిధంగా రోగులను వైద్యులు కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్నారని విషయాన్ని ప్రజలలోకి తీసుకొని వెళ్లాల్సిన బాధ్యత మీడియాపై ఉందని మంత్రి సూచించారు.కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, ఆదోని ఎమ్మెల్యే పార్ధసారథి, ఏపీఎంఎస్ఐడిసి చైర్మన్ శ్రీనివాసరావు , జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య,అకడమిక్ డి ఎం ఈ డా.రఘునందన్, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా .వెంకటేశ్వర్లు,మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, కేన్సర్ ఇన్స్టిట్యూట్ వైద్యులు, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్లు, డైరెక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు..



## ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి






ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 19 ఆంధ్రప్రదేశ్ వెనుక బడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లి %దీజ ఖీ×చీూచీజజు జూ=ూా=ూు×ూచీ ౖ జుఔ% వారి సహకారంతో స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణంలో గల స్త్రీ శక్తి భవన్ నందు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి కొండారెడ్డి గారు మాట్లాడుతూ మహిళలకు ఉపాధికి మంచి అవకాశం అని ఇటువంటి మంచి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు ఐదో వార్డ్ కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి ,మహిళలు పాల్గొన్నారు.

## సీఎం 75వ జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి..

### మండల టిడిపి కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు.



మర్రిపాడు ఏప్రిల్ 19 పల్లె వెలుగు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి 75 వ జన్మదిన శుభ సందరరేగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు మర్రిపాడు బస్టాండ్ సెంటర్ నందు నేడు ఉదయం 9 గంటల సమయంలో మర్రిపాడు టిడిపి కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించబడునని...ఈ కార్యక్రమానికి ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అదేవిధంగా ఆత్మకూరు లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నిర్వహించే మహా హోమం కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని మర్రిపాడు మండల టిడిపి కన్వీనర్ అరికట్ల జనార్ధన్ నాయుడు కోరారు.

# ఈ-వ్యర్థాల పునరుత్పత్తితోనే మానవ మనగడ







**ప్రతి ఉమ్మడి జిల్లాలో ఈ-వేస్టేజ్ ప్లాంట్‌ల ఏర్పాటుకు చర్యలు**
**ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా 2047 విజన్ ప్రణాళికలు**
**ఈ-చెక్‌కి ప్రజల భాగస్వామ్యం కీలకం**
**స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి టి.జి. భరత్.**

కర్నూలుపల్లె వెలుగు ...ప్రతి ఉమ్మడి జిల్లాలో ఈ-వేస్టేజ్ ప్లాంట్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోబోతున్నామని మంత్రి టి.జి. భరత్ పేర్కొన్నారు.ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో ఎలక్ట్రిక్ వస్తువుల ఆవశ్యకత కీలకంగా మారిందని, అయితే అవి మానవ మనుగడకు, పర్యావరణానికి అంతే హాని చేకూర్చిస్తాయని, వాటిని పునరుత్పత్తి ద్వారా పునర్వినియోగం చేసుకుంటునే మానవ మునగడ సాధ్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్ అన్నారు. శనివారం స్వఛ్ఛ ఆంధ్ర - స్వర? ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ-చెక్ (ఎలక్ట్రిక్ వ్యర్థాలు పునర్వినియోగం) అంశంపై కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధ్వర్యంలో స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక కౌన్సిల్ హాలులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలకు మంత్రి టి.జి. భరత్, జాయింట్ కలెక్టర్ బి.నవ్య హాజరయ్యారు.ముందుగా ఆవరణలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వ్యర్థాల స్టాల్స్‌ను పరిశీలించి, అనంతరం కౌన్సిల్ హాల్లో పారిశుద్ధ్య తనిఖీదారులు, శానిటేషన్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ-వేస్టేజ్ పోస్టర్లను ఆవిష్కరించి, హాజరైన సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఈ-వేస్ట్ సేకరణ మొబైల్ వాహనాన్ని ప్రారంభించి, ఈ-చెక్ గ్రీన్ వాక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే ఆశోక్ నగర్ కే.సి. కెనాల్ వద్ద పాకేట్ పార్క్ వద్ద మొక్కలు నాటారు.ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ.. ఇటీవల అమరావతిలో ఓ కంపెనీ ప్రతినిధులతో రాష్ట్రంలో ప్రతి ఉమ్మడి జిల్లాలో ఈ-వేస్టేజ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు, వాటి ద్వారా ఆదాయం సమకూర్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు యోచిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇవి వచ్చేంత వరకు రెడ్యూస్ రియూజ్ రిసైక్లింగ్ సెంటర్లకు ఈ వ్యర్థాలను ప్రజలు అందించాలని కోరారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, లక్ష్యాలు ప్రతిబింబించేలా విజన్-2047 ప్రణాళికలను ప్రభుత్వం రూపొందించి, పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. ఎలక్ట్రిక్ వ్యర్థాల మానవాళికి, పర్యావరణానికి ముప్పు కలగనీయకుండా ప్రజలు, స్వఛ్ఛరేద సంస్థలు సహకరించాలని, కార్పొరేటర్లు, అధికారులు, నాయకులు ప్రజల్లో చైతన్యం కలిగించాలని కోరారు. కాలువల్లో, నదుల్లో వ్యర్థాలను వేయడం ద్వారా తిరిగి మానవాళిపైనే ప్రభావం చూపుతాయని, అటువంటి పొరపాట్లు చేయకుండా ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. గత ప్రభుత్వం వేసిన చెత్త మీద పన్నును కూటమి ప్రభుత్వం తొలగించడం జరిగిందని, నగరంలో పారిశుద్ధ్యంపై టార్గెట్లు పెట్టుకుని పని చేస్తున్నామని వెల్లడించారు. నగరంలో వేసవి ఎండ తీవ్రత నుండి విముక్తి పొందేందుకు పచ్చదనం పెంపు, క్రీడా రంగ అభివ ృద్ధి, తదితర అభివ ృద్ధి కార్యక్రమాలకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు రాబట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, గత ప్రభుత్వం చేసిన జరిగిన తప్పిదాలను సరిచేసుకుంటూ వీటన్నింటినీ నెరవేర్చేందుకు క ృషి చేస్తామని మంత్రి తెలిపారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వరా?ంధ్ర - స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ప్రతి నెల మూడో శనివారం ఒక కొత్త నినాదం అమలులోకి తీసుకొని వస్తుందని, దాన్ని సమాజంలో అమలు పరచవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడానికి, ఈ కొత్త జనరేషన్లో మనకు ఎదురైతున్న సమస్యలు ఈ వేస్ట్, కెమికల్స్, ప్లాస్టిక్ , ఇవన్నీ ఎక్కువగా జనరేట్ అవుతున్నాయని, అయితే వీటన్నిటిని ఛాలెంజ్‌గా తీసుకొని. వీటిని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను ప్రభుత్వం అన్వేషించి, ప్రతి నెల ఒక నినాదంతో పర్యావరణాన్ని పరిశుభ్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. మార్చి నెలలో సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను ఎలా నివారించుకోవాలి అనే దాని పైన ఏప్రిల్ మాసంలో ఈ వేస్ట్ పైన వాటిని ఏ విధంగా నివారించుకోవాలి అనేది ఈ నెల నినాదం భూమిలో కరిగిపోయేటువంటి వస్తువులు పర్యావరణానికి ఇబ్బంది కలిగించవు, భూమిలో కరిగిపోనటువంటి వస్తువులు ఇబ్బందులు కలిగిస్తాయి కావున వీటిని వాడకము కూడా వీలైనంతవరకు తగ్గించుకోవాలి అని అన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు మానవాళికి నిత్యం వినియోగ పడుతున్నాయి, వాటిని డిస్పోస్ చేయడంపై కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది అని అన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు సెలోఫోన్, కంప్యూటర్స్ ఇవన్నీ మానవుని జీవితంలో ఒక భాగం అయినాయి, వీటి లైఫ్ టైమ్ తర్వాత పర్యావరణానికి హాని కలగకుండా వాటి డిస్పోస్ చేసుకోవాలన్నారు. ఇలాంటి వాటికోసం ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్ లలో గ్రామ పంచాయతీలలో ఆర్ఆర్ఆర్ రెడ్యూస్, రియూజ్డ్ , రీసైకిల్ సెంటర్స్ ఏర్పాటు కోవాలని జాయింట్ కలెక్టర్ అన్నారు. ఈ వేస్ట్ కలెక్షన్ సెంటర్లు ఉంటాయి. వాటి యందు కరెంటు బల్బులు, పనికిరాని మొబైల్స్,నిరుపయోగమైనటువంటి కంప్యూటర్స్ వాటన్నిటిని ఆ సెంటర్లలో అందజేయాలన్నారు. ఇలాంటి వాటి పైన ఎస్ హెచ్ జి గ్రూపులకు అవగాహన కొరకు శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆర్ ఆర్ ఆర్ సెంటర్ లకు వచ్చిన వేస్టేజ్ అంత కొన్ని సంస్థ లకు అప్పజెప్పడం జరుగుతుందన్నారు. వారు వాటిని హాని కలగకుండా డిస్పోస్ చేస్తారని అన్నారు. ప్రస్తుతం కార్యాలయాల్లో, గ ృహాల్లో కూడా ఈ వేస్ట్ జనరేట్ అవుతోంది వాటన్నిటిని కూడా ఈ వేస్ట్ కేంద్రాలకు పంపించాలని వీటి కొరకు ఈ వేస్ట్ సేకరణ మొబైల్ వాహనాలు కూడా ఇంటింటికి తిరుగుతాయని అందరూ సహకరించి ఈ వేస్ట్ ను ఈ వాహనానికి అందించాలని జాయింట్ కలెక్టర్ గారు అన్నారు. ఇవే కాకుండా సాలిడ్ వేస్ట్ సెంటర్లు ఇప్పుడు బాగా రన్ అవుతున్నాయని, ముఖ్యంగా ఇంటిలోని తడి చెత్త పొడి చెత్తను కచ్చితంగా వేరుచేసి వచ్చిన పారిశుధ్య కార్మికులకు అందించినట్లయితే సాలిడ్ వేస్ట్ ప్రాసెస్ చేస్తారని దాని ద్వారా కంపోస్ట్ ఎరువులను తయారు చేసుకొని వాటిని మరలా ఉపయోగించుకోవచ్చు అని జాయింట్ కలెక్టర్ అన్నారు. ఇవన్నీ విజయవంతంగా జరగాలంటే ప్రభుత్వం చేపట్టిన స్వఛ్ఛరేద - స్వరా?ంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై ముందుకు సాగాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు.

కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్వరా?ంధ్ర సాధనకు అనేక కార్ర్యమాలకు శ్రీకారం చుట్టిందని, అందులో స్వఛ్ఛ ఆంధ్ర - స్వర? ఆంధ్ర కార్యక్రమం ఒకటన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు గతంలో పని చేసినప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమానికి నాంది పలికారని, తాజాగా ఇప్పుడు స్వఛ్ఛ ఆంధ్ర - స్వర? ఆంధ్ర కార్యక్రమం శ్రీకారం చుట్టారన్నారు. స్వరా?ంధ్రకు సాధనకు మొదట రాష్ట్రం స్వఛ్ఛతతో ఉండాలనే ఉద్దేశ్యంతో, ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ హితం కోసం ప్రజలందరూ పాటు పడాలని కోరారు. ప్రతి నెల మూడో శనివారం, ఒక అంశంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు శ్రీకారం చుట్టిందన్నారు. వ్యర్థాలను నగరపాలక సంస్థకు అందిస్తేనే, మానవాళి మునుగడ, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాలను సంపద లక్ష్యంగా పని చేయాలి



**జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా**

కొత్తపల్లి పల్లె వెలుగు సమాజంలో ఉన్న ప్రజలందరూ వ్యర్థాలను పార వేయకుండా వ్యర్థాలను సంపదే లక్ష్యంగా అందరం పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ పర్యటించారు. మండలంలోని శివపురం గ్రామ శివారులో వెలసిన కొలను భారతి క్షేత్రం, సప్త నదుల సంగమ తీరంలో వెలసిన సంగమేశ్వర ఆలయాలను దర్శించుకున్నారు. ఆలయ పురోహితులు జిల్లా కలెక్టర్కు పూర?కుంభంతో స్వాగతం పలికి ఆలయాలలో పలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఏర్పాటుచేసిన స్వఛ్ఛ ఆంధ్ర స్వరా?ంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వఛ్ఛ ఆంధ్ర స్వరా?ంధ్ర కార్యక్రమం ప్రతినెల మూడో శనివారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి అధికారి బాధ్యతగా పాల్గొని గ్రామాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలి అన్నారు. సమాజంలో మనం వాడిన వస్తువులన్నీ పార వేయకుండా ఆ వస్తువుల ద్వారా సంపద స ృష్టించే విధంగా ప్రభుత్వం కొత్త ఆలోచన విధానం చేపట్టడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సంకీర? ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి, 'స్వఛ్ఛారేధ్ర' కార్యక్రమం ఊపందుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం రాష్ట్రవ్యాప్తంగా శుభ్రతా కార్యక్రమాలను నిర్వహిస్తుంది అన్నారు. ప్రతి కార్యక్రమాన్ని సూర్తిదాయకంగా ఉంచడానికి ప్రతి నెలా ఒక ప్రత్యేకమైన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని. ఈసారి ఈ-వ్యర్థాల సేకరణ మరియు సురక్షిత రీసైక్లింగ్ పద్ధతులు ఉపయోగకరం అన్నారు. వ్యర్థాలను సంపదగా మార్చడం ద్వారా వ ృత్తాకార ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి చింతామణి తహసిల్దార్ ఉమారాణి ఎంపీడీవో మేరీ డిప్యూటీ తహసిల్దార్ పెద్దన్న ఎంపీపీ కుసుమలత జడ్పిటిసి సుధాకర్ రెడ్డి సర్పంచ్ లక్ష్మీదేవి ఏపీవో విమలమ్మ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జుబేర్ పలు శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# ఏపీ ఎస్సీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాలు కోసం నేటి నుండే నిరుద్యోగులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి

**డాక్టర్ టేకూరి**

పాములపాడ ఏప్రిల్ 19 పల్లె వెలుగు :- పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు విలేకరుల సమావేశంలో ఏపీ ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ఆర్థిక సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి, ఆన్ లైన్ వెబ్ సైట్ ప్రారంభమైనదని, నిరుద్యోగులు నేటి నుంచి మే నెల-10వ తేది వరకు మీసేవా కేంద్రాలలో, గ్రామ సచివాలయాలలో అప్లై చేసుకోవాలని అన్నారు. ఈ సందరరేగా అంతర్జాతీయ సమాజ సేవకుడు %డ% వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ నిరుద్యోగులు ఏపీ ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ లోన్స్ కొరకు దరఖాస్తులు చేసుకోవడానికి అర్హతలు ఇవి ఉండాలన్నారు. లబ్ధిదారుడు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారై ఉండాలని, దీనికి సంబంధించిన కుల ధ ృవీకరణ పత్రం కలిగి ఉండాలన్నారు. లబ్ధిదారుడు ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారై ఉండాలన్నారు. లబ్ధిదారుల వయోపరిమితి 21 సంవత్సరాల నుండి 50 ఏళ్ల లోపు ఉండాలన్నారు.

లబ్ధిదారుడు దారిద్ర్యరేఖకు దిగువన (బిపిఎల్) కేటగిరీ కింద నమోదు అయ్యి ఉండాలన్నారు. స్వయం ఉపాధి పథకాల కొరకు రవాణా రంగానికి సంబంధించి లబ్ధిదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.

లబ్ధిదారునికి జనరిక్ ఫార్మసీ పథకాలకు డి.ఫార్మసీ/ బి.ఫార్మసీ/ ఎం.ఫార్మసీ అర్హతలు ఉండాలన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ లోన్స్ కొరకు దరఖాస్తు చేసుకోవడానికి కావాల్సిన పత్రాలు

ఆధార్ కార్డు, మరియు ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోన్ నెంబర్ తో సహా, రేషన్ కార్డు,కులం మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రం,రవాణాకు సంబంధించి డ్రైవింగ్ లైసెన్స్ లతో మీ దగ్గరలోని మీసేవా కేంద్రాలలో గాని, గ్రామ సచివాలయాలలో గాని దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు.

కనుక ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కోసం నిరీక్షణ చేయకుండా మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిరుద్యోగుల కోసం ఏర్పాటుచేసిన ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ లోన్స్ సద్వినియోగం చేసుకోని స్వయం ఉపాధిని పొంది, అందరికీ ఆదర్శంగా, జీవితంలో ముందడుగు వేయాలన్నారు.



## రేషన్ కార్డు కలిగిన ప్రతిఒక్కరు ఈకేవైసీ పూర్తి చేపించుకోవాలి..

**తహసిల్దార్ అనిల్ కుమార్.**



మర్రిపాడు ఏప్రిల్ 19 పల్లె వెలుగు : పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు మర్రిపాడు మండల పరిధిలో రేషన్ కార్డు కలిగిన ప్రజలందరూ ఆయా పరిధిలోని రేషన్ షాపు డీలర్ల వద్ద లేదా గ్రామ రెవెన్యూ అధికారుల వద్ద ఈనెల 23వ తేదీ లోపు ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని తాసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు .రేస్ కార్డు లబ్ది పొంది అందులో పేరు నమోదు చేయబడి అయిదు సంవత్సరాలు గడిచిన ప్రతి ఒక్కరు వారి యొక్క ఆధార్ కార్డును ఆధార్ కేంద్రం వద్ద అప్డేట్ చేపించుకొని వెనువేంటనే ఈకేవైసీ చేపించుకోవాలని అన్నారు. ఈ కేవైసీ చేపించుకొని యెడల తదుపరి నెల నుండి నిత్యవసర సరుకులు నిలిపివేయబడునని తెలుపుతూ ఇప్పటికీ ఈ కేవైసీ చేపించుకొని వారి యొక్క జాబితా సంబంధించిన రేషన్ డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నాయని ఈ యొక్క చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## రక్షకభట నిలయంలో "స్వర్ణఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం..

**పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత.. సబ్ ఇన్స్పెక్టర్ కాసుల. శ్రీనివాసరావు**



మర్రిపాడు ఏప్రిల్ 19 పల్లె వెలుగు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న స్వర? ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పై స్థాయి అధికారులు డీఎస్పీ వేణుగోపాల్ మరియు సిఐ గంగాధర్ ఆదేశాల మేరకు మర్రిపాడు మండల కేంద్రంలో గల రక్షకభట నిలయంలో ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్టేషన్ ఆవరణంలోని పరిసరాలను శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు మరియు సిబ్బంది స్టేషన్ ఆవరణంలోని చెత్తాచెదారాల ను మొత్తం స్వయంగా తొలగించి స్టేషన్ ఆవరణను శుభ్రపరచడం జరిగింది. ఈ సందరరేగా ఎస్సై కాసుల శ్రీనివాసరావు మాట్లాడుతూ మన చుట్టూ ఉండే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి యొక్క బాధ్యత అని తద్వారా ఎటువంటి క్రిమి కీటకాలు దరిచేరకుండా వ్యాధుల ప్రభలకుండా జాగ్రత్త పడవచ్చని ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.

## తాసిల్దార్ కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**పరిశుభ్రతను పాటిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం.**
**తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్**



మర్రిపాడు ఏప్రిల్ 19 పల్లె వెలుగు : మర్రిపాడు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో స్వర? ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్వో కార్యాలయం ఆవరణంలోని పరిసరాలను పరిశుభ్రతపరచుకోవడం పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఎమ్మార్వో కార్యాలయ పరిధిలోని ప్రహరీ గోడ చుట్టూ వైపుల చెత్తాచెదారాలను తొలగించి కార్యాలయంలో మొక్కలు నాటి పరిసరాల శుభ్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సేవా సిబ్బందికి జొన్న కొనుగోలు మట్టి నమూనాల సేకరణ పై అవగాహన కార్యక్రమం.



నంద్యాల ప్రతినిధి :: ఏప్రిల్ 20 (పల్లె వెలుగు ) మండల వ్యవసాయ అధికారి నంద్యాల వారు ప్రసాద రావు నంద్యాల మండలం యందలి రైతు సేవా సిబ్బందికి జొన్న కొనుగోలు, మట్టినమూనాల సేకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మండల వ్యవసాయ అధికారి నంద్యాల వారు మాట్లాడుతూ మండలంలోని రైతు సోదరులు 2024 -25 రబి సీజన్లో 4403 ఎకరాలలో జొన్న పంటను సాగు చేశారని, సాగుచేసిన జొన్న పంటను సివిల్ సప్లయిస్ ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రాలలో కనీస మద్దతు ధర ఒక క్వింటాలకి 3371 రూపాయలతో కొనుగోలు చేయడం జరుగుతుందని, ప్రభుత్వానికి జొన్నలు విక్రయించాలనుకున్న పంటను నమోదు చేసుకొని ఈ కేవైసీ చేసుకున్న రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పడం జరిగింది.కావున మండలంలోని రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని రైతు సేవా సిబ్బందికి తెలియచేశారు. అదేవిధంగా నంద్యాల మండలం లో మొత్తం 613 మట్టి నమూనాలు సేకరించాలని మట్టి నమూనా సేకరణ ప్రక్రియను రైతు సేవా కేంద్ర సిబ్బందికి తెలియజేయడం జరిగింది.కావున రైతు సేవా కేంద్ర సిబ్బంది త్వరగా మట్టి నమూనా లు సేకరించాలని తెలియజేయడం జరిగింది.

## డాక్టర్ రవికృష్ణను అభినందించిన దివ్యాంగుల సంక్షేమ సంఘం

**కందుకూరి రాష్ట్రస్థాయి పురస్కార గ్రహీత డాక్టర్ రవి కృష్ణను అభినందిస్తున్న నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు ఎంపీ వి రమణయ్య, సుబ్బారెడ్డి తదితరులు.**



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 19 .పల్లె వెలుగు ):ఏప్రిల్ 16వ తేదీ, కందుకూరి వీరేశలింగం 177 వ జయంతి, తెలుగు నాటక రంగ దినోత్సవంలో, విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్రస్థాయి కందుకూరి ప్రతిష్టాత్మక రంగ స్థల లక్ష రూపాయల పురస్కారం అందుకున్న డాక్టర్ రవి క ృష?ను శనివారం నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు శాలువా, పూలమాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు ఎం.పీ.వి.రమణయ్య, సుబ్బారెడ్డి,వెంకటరావు, మధు కుమార్, అలా మధు, లయన్స్ క్లబ్ సభ్యుడు వాసు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త నుండి సంపద సృష్టించడమే స్వచ్ఛ ధీవస్ లక్ష్యం


## ఈవో అశ్విని కుమార్.

**సిరివెళ్ల( పల్లె వెలుగు )** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వఛ్ దివస్ స్వఛ్రేంధ్ర కార్యక్రమం లో భాగంగా చెత్తాచెదారం ఎలక్ట్రానిక్ ఎలక్ట్రికల్ నిరుపయోగ పరికరాలను సేకరిస్తూ వాటి నుండి సంపద స ృష్టించడమే ప్రభుత్వ లక్ష్యమని శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ ఈవో అశ్వినీ కుమార్ పేర్కొన్నారు.

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర అధ్యక్షతన ఈ చెక్ ఆశయంతో కార్యాలయ పరిశుభ్రత కార్యక్రమంపై శనివారం ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డ్వామా పీడీ, ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప, తాసిల్దార్ పుష్పకుమారి, హౌసింగ్ ఏఈ భాష ఆర్డబ్ల్యూఎస్ ఏయి త్రిలింగేశ్వరరెడ్డి, ఈ ఓ పి ఆర్ డి శ్రీనివాసుల శర్మ, ఉపాధి హామీ మండల ఇంజనీర్ సుబ్బన్న ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రతి ఇల్లు ప్రతి కార్యాలయం పరిసరాల పరిశు భ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రతకు నిలయంగా ఉండాలన్న లక్ష్యంతో నేటి శనివారం స్వఛ్ఆంధ్ర- స్వఛ్దివస్ ఈ చెక్ కార్యక్రమాన్ని నిర్వహించామని ఈఓ అశ్వని కుమార్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శిరివెళ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో దుమ్ము ధూళి చెత్తాచెదారం మధ్య నిరుపయోగంగా ఉన్నటువంటి ఎలక్ట్రానిక్ ఎలక్ట్రికల్ పరికరాలు కంప్యూటర్ సిపియు ప్రింటర్ ఇతర కేబుల్స్ లను లెక్కించి ప్రత్యేక బాక్స్ లోవేశారు. షాపులు, ఇళ్లలో ఉన్న ఎలక్ట్రానిక్ వేస్ట్ ను పూర్తిగా సేకరించి వెస్టేజ్ బాక్స్ లో వేసి ప్రభుత్వానికి అప్పగిస్తే ప్రభుత్వం వాటి నుండి ఉపయోగకరమైనటువంటి విలువైన కేబుల్ ను సేకరిస్తుందని అన్నారు. ప్రభుత్వ అధికారులు సచివాలయ ఉద్యోగులు పొదుపు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వఛ్ఆంధ్ర స్వఛ్ దివస్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.



# నేడు సీఎం చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు



**ఒంటిమిట్ట పల్లె వెలుగు ఏప్రిల్ 19** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఒంటిమిట్ట టౌన్ కోదండ రామస్వామి ఆలయ వెనుక భాగంలో జెండా బండ వద్ద ఆదివారం నిర్వహించడం జరుగుతుందని ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు కేక్ కటింగ్. అనంతరం 12 గంటలకి అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. అందరు టిడిపి నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు, యూనిట్ ఇంచార్జ్ లు,బూత్ ఇంచార్జ్ లు, పార్టీ అభిమానులు పాల్గొనగలరని కోరారు. అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

# ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడం వలన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర విజయవంతం



**బనగానపల్లె ఏప్రిల్ 19 పల్లె వెలుగు** ఏ కార్యక్రమంలోనైనా ప్రజలు స్వఛ్రేదంగా పాల్గొని ఆ కార్యాన్ని ముందుకు తీసుకువెళ్లడం ద్వారా ఆ పని విజయవంతం అవుతుందని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. మూడవ శనివారంలో భాగంగా బనగానపల్లె పట్టణంలో స్వర? ఆంధ్ర స్వఛ్ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని స్వయంగా చెత్తను తీసివేశారు. చెత్తను ను సేకరించడంతో పాటు, ప్రజల చేత స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్రేగా2047 స్వరా?ంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రతి 3 వ శనివారం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఇందులో భాగంగా బనగానపల్లెను 90 శాతం ప్లాస్టిక్ రహిత %--% పరిశుభ్రంగా తయారు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ, మన ఇంటితోపాటు మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ప్రజలంతా కలసికట్టుగా స్వఛ్ఆంధ్ర, స్వఛ్భారత్ కల సాకారం అయ్యేలా సహకరించాలి అని మంత్రి తెలిపారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా వుండండి



## సి ఐ యుగంధర్

**ఆళ్లగడ్డ ప్రతినిధిఏప్రిల్ 19,పల్లె వెలుగు** సైబర్ నేరాలపై అప్రమత్తంగా వుండాలని, అలాగే మైనర్లు డ్రైవింగ్ చేయరాదనీ, శక్తీ యాప్ మీచెంత ఉంటే ఆపద మీ దరి చేరదని ఆళ్లగడ్డ పట్టణ సి ఐ యుగంధర్ తెలిపారు. శనివారం పడకండ్ల ఎ పి ఎస్ డబ్ల్యు ఆర్ స్కూల్ నందు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్రేగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా త్వరలో వేసవి సెలవులు ఉన్న కారణంగా మీ సొంత గ్రామాలకు వెళ్లినప్పుడు మైనర్లు వాహనాలు నడపడం చేయరాదని తద్వారా ప్రమాదాలు జరిగి గాయాల బారిన పడటమే కాకుండా కొన్ని సందరాలేలో చనిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచం టెక్నాలజీ రంగంలో పరుగులు తీస్తున్న సందర్రేలో సైబర్ నేరాల బారిన పడకుండా మీరు మీ తల్లిదండ్రులకు మీ ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలన్నారు. మీ వ్యక్తిగత సమాచారం అనగా పాస్ వర్డ్, ఒ టి పి, సి సి వి నంబర్లు ఎవరితో పంచుకోరాదని, తెలియని లోన్ యాప్ ల ద్వారా డబ్బులు లోన్ తీసుకోరాదన్నారు. అలాగే ఎవరైనా సైబర్ నేరగాల చేతిలో మోసపోతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సహాయం పొందవచ్చని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రత్యేకంగా రూపొందించిన శక్తి యాప్ ను ప్రతి ఒక్క మహిళ తమ యొక్క సెల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకుని ఆపద సమయాలలో ఈ యాప్ వల్ల ఎలా సహాయం పొందాలో క్షుణ?ంగా ఆయన విద్యార్థినిలకు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ జయప్ప, ప్రిన్సిపల్ ఫిరదోస్, ఉపాధ్యాయ బ ృందం పాల్గొన్నారు.

# దెబ్బతిన్నఅరటి పంటను పరిశీలించిన హార్టికల్చర్ అధికారి

**సిద్ధవటం ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్ 19** మండలంలోని మాచుపల్లి గ్రామంలో రైతు పైనేని సుబ్బరాయుడు సాగుచేసిన,3 ఎకరాల అరటి పంట శుక్రవారం సాయంత్రం వాతావరణంలో పెను మార్పులు వల్ల స్తంభించినఈదురు గాలుల్లో దెబ్బతిన్న అరటి తోటను శనివారం ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి పరిశీలించారు ఈ సందర్రేగా ఆయన మాట్లాడుతూ మాచుపల్లి గ్రామంలో రైతు సుబ్బరాయుడు సాగుచేసిన అరటి పంట 3 ఎకరాలు నేలకు ఒరిగి పోయాయని పంట నష్టం అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని అలాగే మామిడి పంటలు దెబ్బతిన్న ప్రాంతాలను గుర్తించి రైతులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు

# మండ్లెం గ్రామంలో రీ సర్వే ప్రాజెక్ట్ పై ర్యాలీ నిర్వహించారు..




**జూపాడుబంగ్లా ఏప్రిల్ 19 పల్లె వెలుగు )**జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్, నంద్యాల ఉత్తర్వులు మేరకు మండ్లెం గ్రామంలో రీ సర్వే ప్రాజెక్టును రైతుల సమక్షంలో తహశీల్దారు చంద్రశేఖర్ నాయక్ ప్రారంభించారు. సర్వే టీంకు సూచనలు ఇవ్వడమైనది రైతులు సర్వే టీమ్ వస్తున్నప్పుడు అందరు పొలం దగ్గరకు హాజరై రీ సర్వే సక్రమంగా జరుగులాగునా సహకరించాలి అని రైతులను కోరారు. సోమవారం నుండి 21-04-2025 న రీ సర్వే మండ్లెం గ్రామములో గ్రామ సభ నిర్వహించబడును అందరు గ్రామ సభకు హాజరై రైతుల యొక్క సందేహాలునివృత్తి చేసుకోవాలని తెలియజేశారు . మండ్లెం గ్రామం మొత్తం విస్తీర?ము 6527 ఏకరములు కలదు, రోజుకు 20 ఏకరములు చొప్పున సర్వే చేయడం జరుగుతుంది అన్నారు. రీ సర్వే ర్యాలీ లో, తహశీల్దార్ చంద్ర శేఖర్ నాయక్,డిప్యూటీ తహశీల్దార్ (రీ సర్వే) జి.నాగన్న, డిప్యూటీ ఇన్ స్పెక్టర్ అఫ్ సర్వే ఉమాపతి, మండల సర్వేయర్ డి అతీఫ్, ఈశ్వరయ్య, గ్రామ రెవెన్యూ అధికారి, పెద్దబాబు, ఉమరాణి, గ్రామ సర్వేయరులు గ్రామం రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

# గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని కోరుతూ ఆళ్లగడ్డలో ధర్నా..




**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 19 పల్లె వెలుగు** గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం పనులను వెంటనే చేపట్టి.. కే సీ కెనాల్ ఆయకట్టను పరిరక్షించాలని కోరుతూ గుండ్రేవుల సాధన, పరిరక్షణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఆళ్లగడ్డ తహసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం రాయలసీమ సాగునీటి సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథ రామిరెడ్డి ఆధ్వర్యంలో సమితి సభ్యులు పెద్దఎత్తున ధర్నాను నిర్వహించారు. ఈ సందర్రేగా రాయలసీమ సాగునీటి సంఘం అధ్యక్షుడు బొజ్జ దశరథరామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ %నూ%. అంటే అమరావతి.. %ూ%. అంటే పోలవరం అన్న తీరుగా టీడీపీ ప్రభుత్వ నేతలు వ్యవహరిస్తున్న తీరు వల్ల ఈరోజు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జలమే జీవం.. జలమే బలమని.. జలమే సర్వస్వమని ఈ నేతలకు ఎందుకు గుర్తుకు రావడం లేదంటూ ప్రశ్నించారు. క ృషా? జలాలను వ ృధాగా సముద్రంలోకి వదులుతున్నారని దీనిని రిజర్వాయర్లకు మళ్లిస్తే వేలాది హెక్టార్ల భూములు సస్యశ్యామలం అవుతాయని ఆయన పేర్కొన్నారు. గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల సాధన కోసం తాము చేస్తున్న పోరాటాలకు ప్రభుత్వం వెంటనే దిగి వచ్చి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.

సిద్దేశ్వర అలుగు ప్రజా శంకుస్థాపన 9 వ వార్షికోత్సవం సందర్రేగా వచ్చే నెల 31న సంగమేశ్వరం వద్ద భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు రాయలసీమ సాగునీటి సంఘం అధ్యక్షుడు బొజ్జ దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. తమ పోరాటాలకు రైతులు ప్రజలు, విజ్ఞానులు అందరూ మద్దతు తెలిపి రిజర్వాయర్లను సాధించుకోవాలని లేనిపక్షంలో రాయలసీమను ఎడారి ప్రాంతంగా చూడవలసి వస్తుందని బొజ్జ దశదరామిరెడ్డి వివరించారు అనంతరం మండల డిప్యూటీ తాసిల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు . ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.ఎస్ శంకర్ రెడ్డి, ఆళ్లగడ్డ సాగునీటి సాధన సంఘం అధ్యక్షులు జాఫర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మహాలక్ష్మి అధినేత రంగేశ్వర్ రెడ్డి,పలుచని మల్లికార్జునరెడ్డి వైవి నరసింహారెడ్డి పెద్ద లక్ష్మిరెడ్డి బా రెడ్డి నారాయణరెడ్డి ఎం సి కొండారెడ్డి, బత్తుల నాగేశ్వరరావు వీరగంధం పూర?య్య బాల సుబ్బారెడ్డి చిన్న వలి గూబగుండం వెంకటసుబ్బారెడ్డి, గాజుల వెంకటరమణ, చిన్న బోధనం నర్సింహారెడ్డి, తదితర రైతు సంఘ నాయకులు, సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా వ్యాప్తంగా పోషణ్ పక్వాడ కార్యక్రమాలు



**కర్నూలు పల్లె వెలుగు .. ...** సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఫీల్డ్ ఆఫీస్, కర్నూలు మరియు ఐసిడిఎస్ ప్రాజెక్ట్, కర్నూలు వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్మలా నగర్, కర్నూలు (అర్బన్) అంగన్ వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ అనురాధ మాట్లాడుతూ పోషణ్ అభియాన్ శిశువు జీవితంలోని మొదటి 1000 రోజుల పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను మరియు పోషణ్ ట్రాకర్ యొక్క ఉపయోగాన్ని తెలియజేశారు.క్షేత్ర ప్రచార సహాయకులు ఫణికుమార్ మాట్లాడుతూ పోషణ్ పక్వాడ 2025 యొక్క ముఖ్య ఉద్దేశం మహిళలు మరియు పిల్లలపై ప్రధానంగా ద ృష్టి సారించి పోషకాహార భారత్‌ను నిర్మించే దిశగా ఒక అడుగు ముందుకు వేయడం అని అన్నారు. వికసిత్ భారత్ సంకల్పంలో భాగంగా ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని నిర్మించడం కోసం కేంద్ర ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందించడంలో ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు. పోషణ పక్వాడాలో భాగంగా పౌష్టికాహార ప్రదర్శన, గర్భవతులకు సీమంతాలు మరియు పౌష్టికాహార కిట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు మరియు మహిళలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ, ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ప్రోగ్రాం పై అవగాహన ర్యాలీ



**అమరాపురం (పల్లె వెలుగు ఏప్రిల్ 19:** గ్రామపంచాయతీలో శనివారం స్వఛ్ఆంధ్ర,, స్వఛ్ దివస్ ప్రోగ్రాం పై గ్రామాల పరిశుభ్రత పై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని హేమావతి గ్రామ బస్టాండ్ కూడలి నందు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి స్వఛ్ఆంధ్ర, స్వఛ్దివాస్ పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్రేగా మండల అభివృద్ధి అధికారి రామారావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణ పరిరక్షణలో భాగంగా మనము బాధ్యత వహించి స్వఛ్ఆంధ్ర, స్వఛ్ దివస్ కార్యక్రమాలు గ్రామాల్లో మరింత బలపడే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జగదీష్, గ్రామపంచాయతీ సెక్రటరీ నరేష్ బాబు, అంగన్వాడి వర్కర్లు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తమలపాకు తోటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారులు

**పాములపాడు ఏప్రిల్ 19 పల్లె వెలుగు )-:** శనివారం ఆత్మకూరు ఉద్యాన శాఖ అధికారిని కే చందన, ఇస్కాల గ్రామం పాములపాడు మండలంలోని తమలపాకు తోటని పరిశీలించడం జరిగింది. విపరీతమైన గాలి వాన వల్ల తమలపాకు తోట పంట నష్టం జరిగింది. 19-19-19 ఏ5 గ్రాములు లీటర్ నీటికి చొప్పున పిచికారి చేసుకోవాలి. పడిపోయిన చెట్లను తీగలను తిరిగి నిలబెట్టి మట్టి ఎగదోలాలి. ఆకుమచ్చ, కుళ్ళు రోగం రాకుండా కార్బెండజిమ్ ఒక గ్రాము లీటన్నిటికి చొప్పున లేదా మాంకోజెబ్ మూడు గ్రాములు ఒక లీటర్ నీటికి చొప్పున మొక్క మొదల దగ్గర పోసుకోవాలి మరియు పిచికారి చేసుకోవాలి. మిరప మరియు కూరగాయ పంటలు అధిక వర్షాలకు గురైనప్పుడు ముందుగా పొలం లోంచి అధిక నీటిని పంపించి వేయాలి. మొక్కలు వాలిపోకుండా వాటిని నిలబెట్టి తిరిగి మట్టిని ఎగదోయాలి. వాలిపోయిన మొక్కలు తేరుకోవడానికి లీటర్ నీటికి 10 గ్రాములు యూరియా చొప్పున వారానికి రెండుసార్లు పిచికారి చేయాలి. బ్యాక్టీరియా మరియు ఆకుమచ్చు తెగుళ్లు ఆశించకుండా ఉండడానికి 10 లీటర్ల నీటికి రెండు గ్రాముల స్టెప్టో సైక్లిన్ మరియు 30 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ మందులని కలిపిన ద్రావణాన్ని పిచికారి చేయాలి. ఉల్లి పంటలో గడ్డలు కుల్లడాన్ని నివారించడానికి కాదు కార్బెండజం ఒక గ్రాము లీటర్ నీటికి చొప్పున మొక్కల మొదల దగ్గర పోయాలి. నారు నాటిన 75 రోజుల తర్వాత మాలిక్ హైడ్రసైడ్ మందును 2.5 గ్రాములు లీటర్లు చొప్పున పిచికారి చేసినట్లయితే, నిలువ వచ్చినప్పుడు మొలకెత్తడం ద్వారా కలిగే నష్టాన్ని నివారించవచ్చు. ఇప్పటికే కోతలు చేపట్టినట్లయితే, కుళ్ళిన గడ్డలను వెంటనే తీసివేయాలి అని సూచించారు.



# ఎస్సీ కాలనీ నీటి బావిలో పూడికతీత



**సి బెలగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 19వ తారీకు** సి బెలగల్ మండలం ఇనగండ్ల గ్రామానికి సరఫరా అయ్యే నీరు తక్కువ కావడంతో సి.బెళగల్ ఎంపీపీ నిధులతో ఇనగండ్ల గ్రామ ఎంపీటీసీ సభ్యులు మ%శీ%డ్ల తిమ్మలమ్మ స్థానిక ఎస్సీ కాలనీకి నీరు సరఫరా అయ్యే బావిలో పూడికతీత పనులు ప్రారంభించారు ప్రస్తుతం గ్రామానికి సరిపడా నీరు అందకపోవడంతో బావిలో పూడికతీత పనులు ప్రారంభించినట్లు ఎంపీటీసీ సభ్యులు తిమ్మలమ్మ తెలిపారు

# చేతిపంపు బోరు రిపేరుతో వంద కుటుంబాలకు నీటి సమస్య పరిష్కారం.

**బేతంచెర్ల ఏప్రిల్ 19 ( పల్లె వెలుగు .** బేతంచెర్ల నగర పంచాయతీ నందు 18 వార్డ్ నందు ( అగ్రికల్చర్ ఆఫీస్ లైన్) 3 సంవత్సరాలనుండి,నిరూపయోగంగా ఉన్న,చేతిపంపు బోరును శనివారం నాడు,తెలుగుదేశం పార్టీ నాయకులు రిపేరి చేయించారు. ఈసందర్భంగా స్థానిక టిడిపి నాయకులు మాట్లాడుతూ, వేసవి కాలాన్ని ద ృష్టిలో పెట్టుకొని, కాలనీలో ఉన్న చేతిపంపు బోరు రిపేరు చేయిస్తే , కాలనీ వాసులకు నీటి సమస్య లేకుండా ఉంటుందని , ఎమ్మెల్యే (డోన్ శాసన సభ సభ్యులు ) కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ద ృష్టికి తీసుకెళ్లగా, ఎమ్మెల్యే వెంటనే స్పందించి, సంబంధిత అధికారులను పంపించి,చేతిపంపు బోరును రిపేరు చేయించడం జరిగిందని వారన్నారు. కాలనీవాసులు మాట్లాడుతూ నాటి పాలకులు , నీటి సమస్య ఎండాకాలంలో ఎక్కువ అవుతుందని, చేతిపంపు బోరు రిపేరు చేస్తే బాగుంటుందని, ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు నీటి సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి, నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపినందుకు,డోన్ ఎంఎల్ఏ కోట్ల జయ,సూర్య ప్రకాష్ రెడ్డికి క ృతజ్ఞతలు తెలియజేశారు.



# కేసముద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు జి ఓ జారీ చేసిన ప్రభుత్వం



**కేసముద్రం, ఏప్రిల్ 19 పల్లె వెలుగు :** కేసముద్రం మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తూ శనివారం ప్రభుత్వం జిఓ జారీ చేసింది. పారిశ్రామికంగా అభివ ృద్ధి చెందుతున్న కేసముద్రం మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని రాజకీయ నాయకులు, ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వ జిఓ తో అగ్ని ప్రమాద సమస్యలు తీరనున్నాయి. ప్రస్తుతం మండల పరిసర ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు సంభవిస్తే జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ తో సహా ఇతర ప్రాంతాల నుండి ఫైర్ ఇంజన్ రావడం చాలా ఆలస్యమై తీవ్ర ఆస్తి నష్టాలు జరిగాయి. ఇప్పటికైనా ప్రభుత్వం అగ్నిమాపక కేంద్రాన్ని 17 రెగ్యులర్, 1 ఒప్పంద ప్రాతిపదికన పోస్టులు మంజూరు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్

సిరివెళ్ల పల్లె వెలుగు

**ముద్దాయిలు**

(1) షేక్ షబ్బీర్ బాష, వయస్సు 23 సం,,రాలు, తండ్రి చాంద్ బాష, ఇంటి నెంబర్ 7-242, నడిగడ్డ.

(2) సయ్యద్ రియాజ్ , వయస్సు 22 సం,,రాలు, తండ్రి మౌలాలి, ఇంటి నెంబర్ 4-137%ూ%, చాంద్ పేట,

(3) షేక్ అబ్దుల్లా, వయస్సు 25 సం,,రాలు, తండ్రి %శ్రీఫ్వ% మహబూబ్ బాష, చాంద్ పేట,

(4) షేక్ అబ్దుల్ సమ్మద్, వయస్సు 22 సం,,రాలు, తండ్రి ఖాదర్ బాష, ర/ఓ బాలాజి కాంప్లెక్స్,

(5) షేక్ ఫాజిల్ , వయస్సు 24 సం,,రాలు, తండ్రి ఇబ్రాహిం, మాల్ దార్ పేట,

**పై అందరిదీ నంద్యాల టౌన్ , నంద్యాల జిల్లా .**

**కేసు వివరాలు:** నంద్యాల జిల్లా మరియు మండలం లోని నందమూరినగర్ లో నివాసం ఉంటున్న షేక్ హనీఫా బేగం తో గత కొంతకాలం నుండి ముల్లా ఫరూక్ , వయస్సు 32 సం,,రాలు, తండ్రి మహబూబ్ బాష %తీ/శీ% పెద్ద కందుకూరు గ్రామం, ఆళ్లగడ్డ మండలం (%ూూూ% కానిస్టేబుల్ - ఆక్టోపస్ ) అను వారిద్దరు నందమూరి నగర్ లో సహజీవనం చేస్తు ఉండేవారని, ముల్లా ఫరూక్ అనే వ్యక్తి మంగళగిరి నందు ఆక్టోపస్ విభాగంలో విధులు నిర్వహించేవాడు. అతడు అక్కడ డ్యూటీ చూసుకొని అప్పుడప్పుడు నంద్యాల మండలం, నందమూరినగర్ లో నివాసం ఉంటున్న షేక్ హనీఫా బేగం వారి ఇంటికి వచ్చి వెళ్ళేవాడు. సదరు మహిళతో అక్రమసంబ%శీ%దం కారణంగా పథకం ప్రకారం %ూ%.1 షేక్ షబ్బీర్ బాష మరియు అతని స్నేహితులైన నంద్యాల పట్టణానికి చెందిన సయ్యద్ రియాజ్, షేక్ అబ్దుల్లా, షేక్ అబ్దుల్ సమ్మద్ మరియు షేక్ ఫాజిల్ అను వారితో సదరు విషయం చెప్పిగా అందుకు వారు అంగీకరించి, ఆ క్రమంలో 08.04.2025 వతేదీన ముల్లా ఫరూక్ నందమూరినగర్ లోని షేక్ హనీఫా బేగం వారి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న %ూ%.1 షేక్ షబ్బీర్ బాష అను వ్యక్తి %ూూ 39 జశ% 1047 నెంబర్ గల కారులో షేక్ హనీఫా బేగం వారి ఇంటికి వెళ్ళి ముల్లా ఫరూక్ ను బయటికి వెళ్ళి ఏమైన తిని వద్దమని చెప్పి కారులో ఎక్కించుకొని %ూ%.1 షేక్ షబ్బీర్ బాష తాను ముందుగా రూపొందించుకున్న పథకం ప్రకారం తన స్నేహితులను మోటార్ సైకిల్ ల పై అయ్యాలూరు గ్రామం వైపు రమ్మని చెప్పి పిలిపించుకొని, ఆ తర్వాత అందరు కలిసి అదే రోజు రాత్రి ముల్లా ఫరూక్ ను కారులో తాడుతో కాళ్లకు చేతులకు కట్టివేసి , ఆ తర్వాత అందరు కలిసి వారు రూపొందించుకున్న పథకం ప్రకారం ముల్లా ఫరూక్ ను చంపాలనే ఉద్దేశ్యం తో అతని గొంతు కు త్రాడు తో నలిపి చంపివేసి, ఆ తర్వాత శవం ను చాగలమర్రి మండలం లో ఉన్న భైరవగూండాలు దగ్గర ఉన్న గండ్లఏరు రిజర్వాయర్ లో మొదట శవాన్ని వేసినారని, ఆ తర్వాత శవం తేలితే ఇబ్బంది వస్తుందని 10.04.025 వ తేదీన రాత్రి సమయంలో సదరు గండ్లఏరు రిజర్వాయర్ లో నుండి శవాన్ని బయటకు తీసి సూపర్ కవర్ లో చుట్టుకొని, అక్కడి నుండి శవాన్ని తీసుకొని వెళ్ళి నంద్యాల-గిద్దలూరు రహదారి లో అడవిలో పాత బొగద వద్ద శవాన్ని లోయ లో పడవేసినాము. దీని పైన సిరివెళ్ళ పోలీస్ స్టేషన్ లో %జతీ.చీశీ. 45/2025 ఖ/o 103 (1), 238 తీ/ష 3 (5) దీచీూ% కేసు నమోదు చేసి సిరివెళ్ళ %జ×% గారు విచారణ చేపట్టినారు. " గౌరవ నంద్యాల జిల్లా %ూ% శ్రీ అధిరాజ్



సింగ్ రాణా గారి ఆదేశాల మేరకు, ఆళ్లగడ్డ సబ్ డివిజన్ %ఖూ% శ్రీ ప్రమోద్ గారి ఆద్వర్యంలో సిరివెళ్ళ %జ×% శ్రీ %వీ%. దస్తగిరి బాబు గారు, సిరివెళ్ళ %ూ× దీ%. చిన్న పీరయ్య గారు, సిరివెళ్ళ %ూ% సిబ్బంది కలిసి పై కేసులో ముద్దాయిలను 18.04.2025 వతేదీన రాత్రి సుమారు 8.00 గంటల సమయంలో సిరివెళ్ళ సర్కిల్ కార్యాలయం లో అరెస్టు చేసినారు. ఇందులో నేరస్తుల వద్ద నుండి నేరం చేయడానికి ఉపయోగించిన కారు (%ూ 39 జశ% 1047 నెంబర్ గల కారు) ను, మోటార్ సైకిల్ (%ూ 39 చీఎ 0709) ఎఖీ ణవశ్రీబఞ% ను మరియు త్రాడు ను వారి వద్ద నుండి స్వాదినం లోకి తీసుకొని సీజ్ చేయడమైంది. ఈ సందర్బంగా కర్నూల్ %ణ×+% శ్రీ కోయల్ ప్రవీణ్ కుమార్ %ూ% గారు, నంద్యాల జిల్లా %ూ% శ్రీ అధిరాజ్ సింగ్ రాణా %ూ% గారు, నంద్యాల %ూఎ.శ్రీ.ూ% శ్రీ యగంధర్ బాబు గారు మరియు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ %ఖూ% శ్రీ ప్రమోద్ గార్లు నిందితుని అరెస్ట్ లో కీలక పాత్ర పోషి%శీ%చిన పోలీస్ ఆఫీసర్స్ ను మరియు వారి సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించడమైనది. **ఇన్స్పెక్టర్ శిరివెళ్ల.**

## వడదెబ్బ నివారణకు జాగ్రత్త వహించండి

### డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి

సిద్దవటం ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్19 మండలంలోని చలమారెడ్డి కొట్టాలుపల్లె గ్రామంలో శనివారం104 వైద్య సేవలు అందించి వడదెబ్బ నివారణ కొరకై పలు సలహాలు సూచనలు అందించామని పి కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాసులరెడ్డి తెలియజేశారు ఈ సందరరేగా వైద్యాధికారి శ్రీనివాసులు రెడ్డి శనివారం మాట్లాడుతూ 104 వైద్య సేవలో భాగంగా చలమారెడ్డి పల్లె గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటుచేసి అధిక ఉషో?గ్రత త్రీవత వల్ల వడదెబ్బ నివారణ కొరకు మంచినీరు, కొబ్బరి బోండాలు, శీతల పానీయాలు, మజ్జిగ, ఎక్కువ శాతం తీసుకోవాలని ఉపాధి హామీ కూలీలు పనులు చేసేటప్పుడు వడదెబ్బ నివారణ కొరకై ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మంచినీరు ఎక్కువ శాతం తీసుకుని జాగ్రత్త వహించాలని అన్నారు దీరకాలిక వ్యాధుల పేషెంట్లను గుర్తించి మందు బిళ్ళలు అందించామని అన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ప్రోగ్రాం పై అవగాహన ర్యాలీ

సిద్దవటం ప్రతినిధి పల్లె వెలుగు ఏప్రిల్19 మండలంలోని,18 గ్రామపంచాయతీలో శనివారం స్వఛ్ ఆంధ్ర,, స్వఛ్ దివస్ ప్రోగ్రాం పై గ్రామాల పరిశుభ్రత పై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన తెలియజేశారు మండల కేంద్రమైన సిద్ధవటం బస్టాండ్ కూడలి నుండి పోలీస్ లైన్, బ్రాహ్మణ వీధి దిగువపేట ప్రాంతాలలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి స్వఛ్ ఆంధ్ర, స్వఛ్ దివాస్ పై ప్రతిజ్ఞ చేయించారు ఈ సందరరేగా మండల అభివ ృద్ధి అధికారి ఫణి రాజకుమారి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణ పరిరక్షణలో భాగంగా మనము బాధ్యత వహించి స్వఛ్ ఆంధ్ర, స్వఛ్ దివస్ కార్యక్రమాలు గ్రామాల్లో మరింత బలపడే విధంగా క ృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీవో సుజాత, మండల విస్తరణ అధికారి మహతాబ్ యాస్మిన్, గ్రామపంచాయతీ సెక్రటరీ రాజేష్ అంగన్వాడి వర్కర్లు పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్ వి మోహన్ రెడ్డి గారి ఇంట ఘనంగా పుట్టినరోజు వేడుకలు





కర్నూలు పల్లె వెలుగు ..... మాజీ ఎమ్మెల్యే కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు నిజమైన సెక్యులర్ లీడర్ ఎస్ వి మోహన్ రెడ్డి పుట్టినరోజు సందరరేగా నగరంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వైఎస్ఆర్సిపి వివిధ విభాగా అనుబంధ సంఘాల అధ్యక్షులు ఆయన స్వగ ృహానికి విచ్చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు ఇదే సందరరేలో ఆయనకు పుట్టినరోజు సందరరేగా భారీ గజమాలతో నగరంలోని 52 వార్డులకు చెందిన నాయకులు సన్మానించారు కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మణి గాంధీ కోడుమూరు వైఎస్ఆర్సిపి నాయకులు లాయర్ ప్రభాకర్ జిల్లాలోని ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు భారీ సంఖ్యలో హాజరై ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. స్వగ ృహానికి వచ్చేసిన ప్రతి నాయకుని కార్యకర్తను ఎస్వి దంపతులు పేరుపేరునా పలకరిస్తూ మిఠాయిలు పంపిణీ చేశారు. ఎస్వి మోహన్ రెడ్డి తనయుడు ఎస్ వి జనక దత్తత రెడ్డి పుట్టినరోజు కూడా ఇదే రోజు కావడంతో ఆయన తరపున ఎస్వీ యూత్ వారు కేక్ కట్ చేశారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు....

### ఎస్సై ఎస్. లక్ష్మీనారాయణ



జూపాడుబంగ్లా ఏప్రిల్ 19 పల్లె వెలుగు మండల పరిధిలోని తర్తూరు క్రాస్ రోడ్డు దగ్గర ప్రతి ఆటో డ్రైవర్లకు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని ఆయన శుక్రవారం ఆటో డ్రైవర్లకు ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు. ఈ సందరరేగా ఎస్ఐ ఎస్ .లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు అతివేగంగా వాహనాలను నడపరాదని ప్రతి ఒక్కరూ యూనిఫామ్ ధరించాలి అన్నారు. మీ ఆటోలో అనుమానాస్పద వ్యక్తులు ఎక్కినప్పుడు వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని సూచించారు .ట్రాఫిక్ నిబంధనల ప్రకారమే ప్రయాణికులను ఎక్కించుకోవాలని ఎక్కువమందిని ఎక్కించుకోకూడదని వారు సూచించారు .ఎక్కడపడితే అక్కడ ఆటోలో నిలపడం వల్ల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుందని అటువంటి వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాలు నడిపే ఆటో డ్రైవర్లు మద్యం సేవించరాదని, సెల్ ఫోన్ తో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని ప్రతి వాహనాలకు రికార్డులు సక్రమంగా ఉండాలని, ఇన్సూరెన్స్ విధిగా చేయించాలని ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని మోటార్ వెహికల్ యాక్ట్ రూల్స్ ప్రకారం విధులు సక్రమంగా పాటించాలని తదితర అంశాలపై డ్రైవర్లకు ఎస్ఐ ఎస్. లక్ష్మీనారాయణ సూచించారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకం సమస్యలపై అధ్యయనం.



కేసముద్రం, ఏప్రిల్ 19 పల్లె వెలుగు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు గొడిశాల వెంకన్న కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను చేసే ప్రదేశాల్లోని సమస్యలపై శనివారం అధ్యయనం చేపట్టారు. ఈ సందరరేగా కార్మికులు పని ప్రదేశాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు, టెంటు, మంచినీళ్లు అందుబాటులో లేవని, పనులు చేసి నెలలు గడుస్తున్న వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఉపాధి కూలీలు సమస్యలు చెప్పుకున్నారని వెంకన్న తెలిపారు. ఉపాధి పని ప్రదేశంలో వేసవి తాపానికి తట్టుకోవడానికి నీడ కొరకు టెంట్లు, ప్రమాదాలు జరిగి గాయపడితే ప్రథమ చికిత్స కొరకు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని, డీ హైడ్రేషన్ కు గురికాకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో ఉంచాలని, రోజువారి వేతనం రూ.600 చెల్లించాలని, ఉపాధి హామీ అధికారుల ద ృష్టికి, ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తరపున ఆందోళన పోరాటాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయ్యగూరు పద్మ, ఎం.నర్సింహారెడ్డి, ఏ వెంకటరెడ్డి, ఎస్.శ్రీలత, మణికంఠ, లావణ్య, నాగవెల్లి పద్మ, సుంకేడి పద్మ పాల్గొన్నారు.

## ఈదురుగాలుల వర్షం బీభత్సవం



జూపాడు బంగ్లా ఏప్రిల్ 19 పల్లె వెలుగు జూపాడుబంగ్లా మండల పరిధిలోని శుక్రవారం సాయంత్రం వేల ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సవం స ృష్టించింది. తరిగోపుల గ్రామంలో మామిడి నేలరాలింది ఈదురుగాళ్లు బలంగా వీచిన ఈదురు గాలులతో వర్షం కురిసింది ఈదురు గాలులతో మండల కేంద్రానికి చెందిన కురువ మంగన్న అనే మామిడి రైతు మామిడి తోటలో మామిడికాయలు పెద్ద ఎత్తున ర్యాలీ కింద పడ్డాయి. నాలుగు ఎకరాల పొలంలో 150 మొక్కలు నాటాడు చేతికి వచ్చిన పంట రాలిపోవడంతో రైతు కురువ మంగన్న తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు చేతికి వచ్చిన పంటకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టపరిహారం అందజేసి కోవాలని వేడుకుంటున్నాడు.

# కాలుష్య రహిత జిల్లాగా కడప..!



**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**స్వచ్ఛ దివస్ లో భాగంగా.. కడప నగరంలో**

**"ఈ-చెక్" కార్యక్రమానికి శ్రీకారం**

**7 రోడ్స్ నుండి 1 టౌన్ సర్కిల్ వరకు వరకు..**

**సాగిన స్వఛతా ర్యాలీ**

కడప, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 19 :పల్లె వెలుగు స్వరా?ంధ్ర, స్వఛ్ ఆంధ్రప్రదేశ్ సాధనలో.. భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లాను కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శనివారం స్వఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా.. ప్రభుత్వ విప్, కడప నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డితో కలిసి.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి "ఈ-చెక్" (ఎలెక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ) కార్యక్రమాన్ని కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జేసీ అదితిసింగ్, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసులు రెడ్డి హాజరయ్యారు.

ఈ సందరరేగా కడప 7 రోడ్స్ నుండి స్వఛతే ర్యాలీని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించగా... 1 టౌన్ సర్కిల్ వరకు సాగిన స్వఛతా ర్యాలీలో అధికారులు, మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. స్వఛ్ దివస్ సందరరేగా రాష్ట్ర ప్రభుత్వం ఈ శనివారాన్ని "ఈ-చెక్" థీమ్ తో మనం వాడిన ఎలెక్ట్రానిక్ పరికరాల వ్యర్థాలను సేకరించే కార్యక్రమంను చేపట్టడం జరుగుతోందన్నారు. ఆ మేరకు స్వఛతే వైపు ఒక ముందడుగు వేద్దామన్నారు. వేస్ట్ మేనేజ్మెంట్ అంశానికి సంబందించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి ఇంట్లో కూడా ఎలక్ట్రానిక్ వస్తువులు వాడుతూనే ఉంటారని, వాటి వ్యర్థాలను మన నివాస ప్రదేశాల్లో ఉంచుకోవడం ఎంతో ప్రమాదకరం అన్నారు. మన పరిసరాలను కూడా అవి విషపూరితం చేస్తాయని తెలిపారు. ప్రతి పౌరుడు మూడవ శనివారాన్ని స్వఛ్ ఆంధ్రగా పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు. ప్రతి ఇళ్ళు, ప్రతి కార్యాలయం, ప్రతి వాణిజ్య సముదాయంలో ఈ ఎలెక్ట్రానిక్ వ్యర్థం సేకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతినెల మూడవ శనివారాన్ని స్వర? ఆంధ్ర, స్వఛ్ ఆంధ్ర పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ప్రతి నెలా స్వఛ్ దివస్ కార్యక్రమాల్లో భాగంగా.. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని... దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మన జిల్లాను ఆరోగ్య జిల్లాగా, కాలుష్య రహిత జిల్లాగా తీర్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ... ప్రతి నెల మూడవ శనివారాన్ని స్వఛ్ ఆంధ్రా దివస్ గా... నిర?యిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, అదికూడా.. మన జిల్లా నుండే మూడు నెలల క్రితం అమలు కావడం శుభపరిణామం అన్నారు. మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వఛమైన వాతావరణం, ఇంటి




దగ్గర, పనిచేసే చోట పరిశుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర? ఆంధ్రగా, స్వఛ్ ఆంధ్రగా, మన జిల్లాను స్వఛమైన కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. ఈ మాసం లో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రభుత్వం సూచించిన మేరకు.. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి ప్రోగు చేసేందుకు కడప మున్సిపాలిటీలో ఒక అనువైన ప్రాంతాన్ని ఎంపిక చేశామని, నగరంలోని నివాసాల నుండి సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరణ కేంద్రంలో అందజేయాలన్నారు. ఎలెక్ట్రానిక్ వేస్ట్ మొత్తాన్ని పునర్వినియోగం చేసేలా.. ప్రత్యేక పద్ధతుల ద్వారా ప్రాసెసింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తొలగించడం ద్వారా.. మన ఇంట్లో స్థలం కలిసి రావడంతో పాటు, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పగలం అన్నారు. స్వచ్చాంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజల్లోకి ఉధ ృతంగా తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిపివో రాజ్యలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య, ప్రజారోగ్య శాఖల అధికారులు, ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన చైతన్య టాలెంట్ స్కూల్ విద్యార్థులు




అనంతపురం, ఏప్రిల్ 19.(పల్లె వెలుగు ) : పట్టణం లోని మల్లీశ్వరి రోడ్డు లోని శ్రీ చైతన్య టాలెంట్ స్కూల్లో చదువుతున్న ఒకటవ తరగతి విద్యార్థులు యశ్వీత (700/700), హేమంత్ సాయి (700/700),చైత్ర (700/700)ఆఫహాన్ (695/700) మరియు షైక్ రీహాన్ లు (694/700),క్రిష్ (691/700),అలీషా (689/700),అభిజ్ఞ (676/700),తోహ (676/700),అఫియా (660/700),దిక్షిత (652/700).మార్కులతో ఈ విద్యా సంవత్సరానికి గాను అకడమిక్ టాపర్స్ గా నిలిచారని చైతన్య టాలెంట్ స్కూల్ పాఠశాల యాజమాన్యం సభ్యులు నరేంద్ర, ప్రభంజనం లు తెలిపారు. టాపర్ గా వచ్చిన చిన్నారులు యస్విత, ఆఫహాన్, రీహాన్ లకు మెమోంటోస్ అందించి అభినందనలు తెలిపారు. క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ,చక్కని ప్రణాళికతో చదివే వారే చదువులో విజయం సాధిస్తారని పాఠశాల యాజమానులు నరేంద్ర, ప్రభంజనం లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం వారికి మరియు ఒకటవ తరగతి క్లాస్ టీచర్స్ భవానీ, పావని కు క ృతజ్ఞతలు తెలిపారు.

## క్రికెట్ బెట్టింగ్ ను నిర్వహిం స్తున్న ఆరు మంది అరెస్ట్

బనగానపల్లె. ఏప్రిల్ 19 . పల్లె వెలుగు ):కోవెలకుంట్ల టౌన్ గాంధీనగర్ కు వెళ్ళు దారిలో ఉన్న భార్గవ లాడ్జీ ప్రక్కన ఉన్న బహిరంగ ప్రదేశము నందు 06 గురు వ్యక్తులు గుజరాత్ టైటాన్స్ డిల్లి కాపిటల్స్ మధ్య జరుగుతున్న ఐపిఎల్ మ్యాచ్ లో బెట్టింగ్ ఆన్లైన్ నందు బెట్టింగ్ ఆడుతూ ఉండగా రాబడిన సమాచారం మేరకు ఆళ్ళగడ్డ డి.యస్.పి కే. ప్రమోద్ నేత ృత్వంలో పి. హనుమంత నాయక్, సిఐ కోయలకుంట్ల, పి.మల్లికార్జున రెడ్డి, యస్ఐ కోవెలకుంట్ల మరియు వారి సిబ్బంది మధ్యాహ్నం 03.30 గంటలకు రైడ్ చేసి క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న 06 గురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి నగదు రూ. 4,10,000/- (అక్షరాల నాలుగు లక్షల పది వేల రూపాయలు) మరియు 07 సెల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనము చేసుకోవడమైనది.క్రికెట్ బెట్టింగ్ ఆడుతూ పట్టుబడిన వారి వివరాలులి :-

1. వడ్డే రఫీ, 2ఓబులపు రాజా రెడ్డి,
3. మాలే సురేష్ బాబు4. సురసుర వినోద్ కుమార్,5. జట్టంగి సునీల్ రాజు,6. చాకలి మద్దిలేటి,

కోవేలకుంట్ల కు చెంది న వారిని బీఎన్ఎస్ చట్టము ప్రకారము, గేమింగ్ యాక్ట్ తో పాటు ఆర్గనైజ్డ్ క్రైమ్ క్రింద కేసు నమోదు చేయడము జరిగింది. నిందితులు యాప్ ద్వారా నగదు ట్రాన్స్ఫర్ చేసినట్లు గా దర్యాప్తులో తేలింది. వీరి బ్యాంక్ అకౌంట్ లు అదే విధముగా ఎవరెవరి బ్యాంక్ అకౌంట్ లకు ట్రాన్స్ఫర్ చేసినారో వారి అకౌంట్ సీజర్ కొరకు లెటర్లు బ్యాంక్ వారికీ పంపడం జరుగుతుంది. ఇందులో పాల్గొన్న సి.ఐ., యస్.ఐ., కోవెలకుంట్ల సిబంది కి జిల్లా యస్పి అధిరాజ్ సింగ్ రాణా అభినందించడం జరిగింది.



## ఆటో బోల్తా ఒకరు మృతి





బనగానపల్లె ఏప్రిల్ 19 పల్లె వెలుగు బనగానపల్లె మండలం కటికవానికుంట మలుపులో ఆటో బోల్తా పడిన దురెటనలో మహిళా మ ృతి చెందగా మరో ఎనిమిది మంది గాయపడ్డారు వివరాలు ఇలా ఉన్నాయి రుద్రవరం మండలానికి చెందిన భక్తులు శనివారం మద్దిలేటి స్వామి క్షేత్రానికి వెళ్లి దర్శనం అనంతరం ఆటోలో తిరుగు ప్రయాణమయ్యారు యాగంటి స్వామిని చేరుకునేందుకు వస్తుండగా కటిక వానికుంట టర్నింగ్ లో ఆటో బోల్తా పడింది. ఘటనలో ఒక మహిళ మ ృతి చెందగా మరో 8 మంది గాయపడ్డారు గాయపడిన వారిని మెరుగైన చికిత్స నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మ ృతురాలు రుద్రవరం మండలం చిన్న కమ్మలూరు గ్రామానికి చెందిన తలారి ఈశ్వరమ్మగా పోలీసులు గుర్తించారు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# నీట్ యూజీ పరీక్ష నిర్వహణకు పగడ్బందీ ఏర్పాట్లు చేయండి





## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల (ప్రతినిధి. ఏప్రిల్ 19 . పల్లె వెలుగు ):** మే 4వ తేదిన జరిగే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్ ) యూజి పరీక్ష నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బస్టాండ్ సమీపంలో ఉన్న గవర్నమెంట్ హై స్కూల్, టేక్కే జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తదితర కళాశాలల గదులను పరిశీలించారు. డీఈవో జనార్దన్ రెడ్డి, నీట్ అబ్జర్వర్ సత్యనారాయణ, ఆర్డీవో విశ్వనాథ్ తదితరులు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలలోని గదులను పరిశీలిస్తూ మే నాలుగో తేదీన జరిగే నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్) యూజీ పరీక్ష నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను సూచించారు. జిల్లాలో దాదాపు 1,170 మంది విద్యార్థులు నీట్ పరీక్షలు రాస్తున్న నేపథ్యంలో పిల్లలకు ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు నిర్వహిస్తున్న ప్రతి కళాశాల లో డెస్క్ లు శుభ్రంగా ఉండడంతో పాటు ఒక్కో విద్యార్థికి ఒక్కో డెస్క్ కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా అవసరమైన విద్యుత్ తో పాటు, ఫ్యాన్లు కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో కూల్ వాటర్ ను తప్పనిసరిగా ఉంచాలన్నారు. బాలికలకు, బాలురులకు వేరువేరుగా టాయిలెట్లు ఉండాలని కలెక్టర్ సూచించారు. వికలాంగ అభ్యర్థులకు అనువైన పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వీల్ చైర్లను కూడా అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో గోడ గడియారాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలకు త్వరగా హాజరయ్యే విద్యార్థులకు బిస్కెట్స్ ఏర్పాటు చేసుకునేందుకు కూడా చర్యలు తీసుకోవాలన్నారు.

# తాడేపల్లిగూడెంను సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**తాడేపల్లిగూడెం: చీఫ్ బ్యూరో ఏప్రిల్ 19, పల్లె వెలుగు**

తాడేపల్లిగూడెంను సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు

శనివారం తాడేపల్లిగూడెంలో ఏర్పాటుచేసిన స్వఛ్ఆంధ్ర - స్వరా?ంధ్ర కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ పనులను దగ్గరుండి స్వయంగా చూపించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ తాడేపల్లిగూడెం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. తాడేపల్లిగూడెంలో అభివృద్ధికి అన్ని వనరులు ఉన్నాయని, విద్య, వాణిజ్యపరంగా నిట్, హార్టికల్చర్ యూనివర్సిటీ, ఆనియన్ మార్కెట్, తదితరాలు ఉన్నాయన్నారు. ప్లాస్టిక్ నిషేధం అమలు, కల్తీ ఆహారం నియంత్రణలపై ప్రత్యేక సాధించాలని కోరారు. ఇప్పటికే చేపట్టిన పనులతో పాటు, దాతల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టాలని, వసతి గృహాలలో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీనివాస్ మాట్లాడుతూ 2019 ముందు కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన పనులును తర్వాత వచ్చిన ప్రభుత్వం విస్మరించిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి వాటి పనుల కొనసాగింపుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో కొంతమంది దాతల సహకారాన్ని కోరడం జరిగిందని, సొంత నిధులతోనైనా సిమ్మింగ్ పూల్, ఇండోర్ స్టేడియం నిర్మాణాలను పూర్తి చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. ఒకటవ వార్డులోని మున్సిపల్ రిజర్వ్ స్థలం నందు ఇండోర్ స్టేడియం, 32 వార్డులో స్విమ్మింగ్ పూల్ నిర్మాణాలు పూర్తి అయితే ప్రజలకు, విద్యార్థులకు పిల్లలకు ఆహ్లాదంతో పాటు ఆరోగ్యాన్ని కూడా అందించడానికి వీలవుతుందన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్



లో లెవెల్ ఏరియాలో ఉండటం వలన వర్షాకాలంలో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని మేరక పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. దీనితోపాటు స్టేజ్, జిమ్, వాకింగ్ ట్రాక్ నిర్మాణాలను చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంలో మున్సిపల్ కమిషనర్ ఏసు బాబు, తహసిల్దార్ సునీల్ కుమార్, స్థానిక కూటమి నాయకులు, తదితరులు ఉన్నారు.

# శ్రీశైలం నియోజకవర్గం లో బీసీలను అంతా ఐక్యంగా నడిపిస్తా




**వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తా**

**రాష్ట్రస్థాయి వైసిపి బీసీ విభాగం సమావేశానికి హాజరు**

**వైసీపీ పార్టీలో బీసీలకు పెద్దపీట వేయడం హర్షం**

**వైసీపీ శ్రీశైలం నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు వరకవి నాగరాజు**

**ఆత్మకూరు ఏప్రిల్ 19 పల్లె వెలుగు**

వైసీపీ పార్టీలో బీసీలను అంత ఐక్యంగా చేసి పార్టీ బలోపేతానికి చేసే విధంగా ముందుంటానని శ్రీశైలం నియోజకవర్గం వైసిపి పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వరకవి నాగరాజు తెలిపారు, శనివారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయం తాడేపల్లిలో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ పార్టీలో జరిగిన బీసీ విభాగం సమావేశానికి హాజరవ్వడం జరిగిందని వివరించారు ఈ సందర్భంగా కొరకవి నాగరాజు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి, శ్రీశైలం నియోజకవర్గం వైసిపి పార్టీ సమునాయనకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో వైసిపి పార్టీలో బీసీలకు పెద్దపీట వేసి నియోజకవర్గం స్థాయిలో బీసీ సెల్ అధ్యక్షునిగా అవకాశం కల్పించడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు ఈ సమావేశానికి వైసిపి పార్టీ ముఖ్య నేతలైన సజ్జల రామకృషా?రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు రమేష్ యాదవుల అధ్యక్షతనంలో జరిగిన పలు కీలక అంశాలను చర్చించడం జరిగిందని వివరించారు ముఖ్యంగా శ్రీశైలం నియోజకవర్గం బీసీలను అందర్నీ ఐక్యంగా చేసి రాజకీయంగా ఆర్థికంగా పార్టీ బలోపేతానికి అన్ని విధాలుగా ముందు ఉంటామని తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన వైసిపి పార్టీలో బీసీ సెల్ విభాగం నుంచి



కార్యక్రమానికి హాజరు కావడంతో వైసిపి పార్టీ ముఖ్య నేతలకు కొరకవి నాగరాజు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు రాబోయే రోజుల్లో వైసిపి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని బీసీల అభ్యున్నతికి పాటుపడే విధంగా కృషి చేస్తానని కొనియాడారు

# డ్రోనుల వల్ల రైతులకు ఎంతో ఉపయోగకరము



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీఫ్ బ్యూరో ఏప్రిల్ 19, పల్లె వెలుగు** డ్రోన్ కొనుగోలుకు రైతు గ్రూపులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు శనివారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకర్లు, డ్రోన్ గ్రూపు సభ్యులు కన్వీనర్, కో కన్వీనర్ లతో సమావేశమును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డ్రోన్ పైలెట్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి డ్రోన్ కొనుగోలుకు ప్రభుత్వం సబ్సిడీతో కూడిన రూ.10 లక్షల ఎలీలీణమును అందజేస్తుందన్నారు. ఈ నెల 30వ తేదీ లోపు గ్రూపులు కట్టవలసిన ఐదు లక్షలు బ్యాంకులో జమ చేస్తే, మరో ఐదు లక్షల రూపాయలు బ్యాంకులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మూడు సంవత్సరాలలో నాలుగు శాతం వడ్డీతో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇన్స్టాల్మెంట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. డ్రోన్ కొనుగోలు సమయంలో ఒక సంవత్సరం ఇన్సూరెన్స్ 30 వేలు చెల్లిస్తే రెండు సంవత్సరములు అదనపు వారంటీ ఉంటుందని తెలిపారు. ఈ అదనపు అవకాశమును రైతులు సద్వినియోగం చేసుకొని ఈ గ్రూపును వృద్ధి చేసుకొని ఆదాయాన్ని పొందాలన్నారు. డ్రోన్ లు ఉపయోగంపై రైతులకు అవగాహన కల్పించి ఎక్కువ శాతం రైతులకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. డ్రోన్ ఉపయోగించుకునే రైతులు వాటి వినియోగం వల్ల పొందే లాభాలను తెలపాలని అన్నారు. రైతుల గ్రూపులను ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా తక్షణం ఎకౌంట్లోను ప్రారంభించి లోన్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సందర్భంలో గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ డ్రోన్ యూనిట్ తో




పాటు జనరేటర్ తో కలిపి అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం పెరేడ్ గ్రౌండ్ నందు డ్రోన్ ఫ్లై చేయించి డ్రోన్ పనితీరును జిల్లా కలెక్టర్ అన్ని గ్రూపుల వారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంలో వారి సందేశాలకు నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఎల్.డి.ఎం ఎ.నాగేంద్ర ప్రసాద్, డి డి ఎం నాబార్డ్ టి.అనిల్ కాంత్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, వ్యవసాయ శాఖ ఏడీలు, ఎంఏవోలు, గ్రూపు సభ్యులైన కన్వీనర్లు, కో కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు..

# టీ డీ పీ సీనియర్ నేత గంగనపల్లి సంజీవయ్య రాయుడు మృతి

**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 19 పల్లె వెలుగు ప్రతినిధి**

జాతస్య మరణం ధ్రువం పుట్టినవాడు, గిట్టక తప్పదు.ఇక విషయని కి వస్తే,

టీ డీ పీ సీనియర్ నేత గంగనపల్లి సంజీవయ్య రాయుడు శుక్రవారం రాత్రి మృతి చెందారు.

ఈ విషయం తెలుసుకొన్న అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేష్ ప్రసాద్ శనివారం సంజీవ రాయుడు మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యుల కు ప్రగాఢా సానుభూతి తెలిపి, తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.




# బ్రాహ్మణ దొడ్డిలో రీ సర్వే పై అవగాహన ర్యాలీ

**సి.బెళగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 19వ తారీకు** సి.బెళగల్ మండలంలోని బ్రాహ్మణ దొడ్డి రెవిన్యూ గ్రామాలలో రీ సర్వేపై ఎమ్మార్వో పురుషోత్తముడు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బందిచే అవగాహన ర్యాలీ నిర్వహించారు రెవిన్యూ పరిధిలో 7.522 ఎకరాల 73 సెంట్లు వ్యవసాయ భూమి ఉందని ఈ భూమిని సర్వే చేసేందుకు 4 టీములు ఏర్పాటు చేశామన్నారు ఇందులో విఆర్ఓ ఇద్దరు సర్వేయర్లు ఒక తలారి ఉంటారని తెలిపారు

# మైనర్లు వాహనాలు నడిపోతే చర్యలు తప్పవు : ఎస్ఐ తిరుపాల్



**నందికొట్కూరు ఏప్రిల్ 19, పల్లె వెలుగు** మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపరాదని, ద్విచక్రవాహనంపై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని బ్రాహ్మణ కొట్కూరు ఎస్ ఐ పూజారి తిరుపాలు సూచించారు. శనివారం కర్నూలు రేంజి డిఐజి కోయ ప్రవీణ్, నంద్యాల జిల్లా ఎస్ పి అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆత్మకూరు డీఎస్పీ రామంజీ నాయక్ సూచనలతో నందికొట్కూరు మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలో ఎస్ ఐ పూజారి తిరుపాలు ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు, గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎవరు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు అతివేగంగా నడుపుతూ, రోడ్డుప్రమాదాలకు గురవుతున్నారన్నారు. మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపరాదని కుటుంబంలో ఒక వ్యక్తికి ఏదైనా ప్రమాదం జరిగి కోల్పోతే ఆ బాధ ఎవరు భరించలేనిదన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని , త్రీ వీలర్ , ఇతర వాహనాలు నడిపే వారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ అభివృద్ధి విషయం నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరికి గుర్తుకు రాదా..భూమా కిషోర్ రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 18 పల్లె వెలుగు** నంద్యాల ఎం.పీ. బైరెడ్డి శబరి ఎం పీ అయిన తర్వాత మొదటిసారిగా నిన్న ఆళ్లగడ్డకు వచ్చి అభివృద్ధి గురించి మాట్లాడకుండా ఎక్కడో తిరుమల గోశాలలో గోవులు చనిపోయిన విషయం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని వైసీపీ సీనియర్ నాయకులు భూమా కిశోర్ రెడ్డి విమర్శించారు. శనివారం తమ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎంపీగా గెలిచిన తర్వాత ఆళ్లగడ్డ ను ఏమైనా అభివృద్ధి చేశావా.. అంటూ ప్రశ్నించారు. ముందుగా నియోజకవర్గంలో అభివృద్ధి చేసి మాట్లాడాలని ఆయన సూచించారు. టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఇంట్లో క్రిస్టియన్ పద్ధతిలో వివాహం చేసుకున్నారని మాట్లాడారని .. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా క్రిస్టియన్ వివాహం చేసుకొని సనాతన ధర్మం గురించి మాట్లాడడం లేదా అంటూ ప్రశ్నించారు.ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలో గేట్లను ఇష్టా రీతిగా వసూల్లు చేస్తున్న విషయంపై డి.ఎస్.పి చర్యలు తీసుకోవాలని భూమా డిమాండ్ చేశారు. గేట్ల వసూళ్ల గురించి డీఎస్పీకి వినతిపత్రం సమర్పించనున్నట్లు భూమా కిషోర్ రెడ్డి వివరించారు.

# ఓబులంపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదంలో ఐదు గడ్డివాములు దగ్ధం..



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 19 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం ఓబులంపల్లె గ్రామంలో శనివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. గ్రామంలోని పంట కళ్ళాలలో ఉన్న వరిగడ్డి వాములు అగ్ని ప్రమాదంలో కాలి బూడిదయ్యాయి. కొందరు ఆకతాయిలు ఆడుకోవటానికి వెళ్లి గడ్డికి నిప్పంటించినట్లు గ్రామస్తులు ఆరోపించారు. ఈ ప్రమాదంలో 5 గడ్డివాములు పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్రామస్తులు పక్కనే ఉన్న వాములకు అగ్ని కీలలు వ్యాపించకుండా బిందెలు బకెట్లతో నీటిని తెచ్చి మంటలను ఆర్పి వేశారు.

# కుప్పం రౌడీ షీటర్ అరెస్ట్

## చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ఏప్రిల్ 19 :** కుప్పం మండలం వేం డుగాంపల్లి గ్రామానికి చెందిన మూర్తి అలియాస్ రేమో ను అరెస్టు చేసినట్లు చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు శనివారం తెలిపారు. ఇప్పటికే రౌడీ షీటర్ రెమోపై పలు కేసులు ఉందని, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. కుప్పంలో మెకానిక్ మహబూబ్ బాషా పై దాడి చేసి హతమార్చిన రౌడీషీటర్ రేమోను పోలీసులు అరెస్టు చేశారు. కుప్పంలో రౌడీషీటర్ రెమో కు సంబంధించిన దుకాణాన్ని అధికారులు తొలగించారు. కుప్పం క్రిష?గిరి జాతీయ రహదారిలో వెండుగాంపల్లి సమీపంలో ఉన్న రౌడీ షీటర్ రెమో అనధికారికంగా చిన్నపాటి డాబా హోటల్ నిర్వహిస్తూ మద్యం విక్రయాలు చేపట్టేవాడు. ఈ దుకాణాన్ని అధికారులు జెసిబి తో తొలగించారు. అలాగే రౌడీ షీటర్ రెమో చేతిలో హత్యకు గురైన మహబూబ్ బాషా కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు రూ.3 లక్షల చెక్కును అందజేశారు. మహబూబ్ బాషా కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎమ్మెల్సీ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.



# గోవుల సంరక్షణ అందరి బాధ్యత



## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

వైయస్సార్ జిల్లా చీఫ్ బ్యూరో , ఏప్రిల్ 19: పల్లె వెలుగు గోవుల సంరక్షణ అందరి బాధ్యతని, పశు సంపదను పెంపొందించడానికి రైతులు ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాల్లో పూర్వ వైభవం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. శనివారం దువ్వూరు మండలం చల్లబసాయిపల్లి గ్రామం తెలుగుగంగ ఎస్ ఆర్- 1 కొండ ప్రాంతంలోని ముక్తిదామం గోశాలను మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి లతో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...ముక్తిదామం గోశాలను సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. మాది రైతు కుటుంబమని చిన్న తనంలో గోవులకు మేతకు తీసుకుళ్ళేవాళ్ళమని అన్నారు. ఇప్పటికీ మా గ్రామాల్లో మా అమ్మ గారు 35 గోవులను పెంచుతున్నారన్నారు. గోవులను పెంచడం శ్రద్ధగా నిర్వహించాల్సిన పని అన్నారు. అటువంటి పనిని ఇక్కడి కమిటీ సభ్యులు గ్రామస్తుల సహకారంతో నిర్వహించడం గొప్ప విషయం అన్నారు.గోశాల అభివ ృద్ధి లో బాగంగా కమిటీ సభ్యులు కోరిన మేరకు పశుగ్రాసం కోసం భూమినీ, రెండు బోర్ వెల్స్ ఏర్పాటుకు కృషి చేస్తాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గోకులం పథకంలో భాగంగా ఇక్కడ మరిన్ని వసతులను కల్పిస్తామన్నారు. ప్రస్తుత కాలంలో వ్యవసాయంతో పాటు యాంత్రీకరణ కూడా పెరుగుతోందన్నారు. మూగ జీవాలను కూడా సదుపాయాలు కల్పించి వాటి రక్షణ చేపడితే మనిషి జీవితానికి నిజమై అర్థం చేకూరుతుందన్నారు. ప్రాచీన కాలం నుండి గోవులను వినియోగించుకొని మనిషి మనుగడ సాగిస్తూ రావడం జరిగిందన్నారు.గోవుల పెంపకం మనందరి బాధ్యత అని గోశాలలను మరింత అభివ ృద్ధి చేసుకోవాలన్నారు. భవిష్యత్ తరాలకు ఇలాంటి కార్యక్రమాలను పరిచయం చేసి అవగాహన కల్పించి ముందుకు తీసుకెళ్లాలన్నారు. సాధ్యవంతమైన మేర గోశాల అభివ ృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ...గోశాల సందర్శించిన ప్రతిసారి ఆహ్లాదకరమైన ప్రశాంత అనుభూతి కలుగుతుందన్నారు. ముక్తిదామం గోశాలలో దాదాపు 350 గోవులను పెంచడం పుణ్య కార్యక్రమమని ఇందుకు కమిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్తులు రైతులు దాతలు గోశాల అభివ ృద్ధికి తోడ్పాటున అందించాలన్నారు. గోశాల అభివ ృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి మాట్లాడుతూ... గోవుల పెంపకంలో అందరి కలిసికట్టుగా పనిచేయాలన్నారు. గోవులకు పశుగ్రాసం అందజేయడానికి భూమిని కేటాయించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరారు. ఆవుల పెంపకం నాటి ప్రస్తుత కాలంలో తగ్గిందని రైతులు ప్రతి ఒక్కరూ కనీసం ఒక ఆవును పెంచాలన్నారు. సమాజ శ్రేయస్సుకు గోశాలలు తోడ్పడుతాయని అందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు క ృషి చేయాలని కోరారు.

ముందుగా జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేలతో కలిసి కొండ ప్రాంతంలోని భూములను పరిశీలించారు అనంతరం వారు గోశాలను సందర్శించి గోవులకు పశుగ్రాసం అందజేశారు.

ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ,పశు సంవర్ధక శాఖ జెడి శారదమ్మ, గోశాల కమిటీ సభ్యులు నిర్వాహకులు ప్రభాకర్ రెడ్డి జయరాం రెడ్డి, భాస్కర్ రెడ్డి, హరిక ృష?, గ్రామస్తులు,స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు



# పొడిచెత్త తడి చెత్త పాడై పోయిన ఎలక్ట్రి కల్ వస్తువులపై అవగాహన

### - బేతంచెర్ల నగర పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్.



బేతంచెర్ల ఏప్రిల్ 19( పల్లె వెలుగు0ంతంతంతంతంత. బేతంచెర్ల నగర పంచాయతీ నుండి ర్యాలీగా కొత్త బస్టాండ్ ఏరియాలోని ఎమ్మార్వో ఆఫీస్ రోడ్డులో గల కాలనీ యందున్న ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త మరియు హానికరమైన చెత్త మొదలగు వాటిపైన అవగాహన కార్యక్రమం బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.అలాగే ఇతర పాడైపోయిన ఎలక్ట్రికల్ వస్తువులు అనగా టీవీలు ఫ్యాన్లు కంప్యూటర్లు మొదలగు వాటిని చెత్త కుండీలలో వేయకుండా బేతచర్ల నగర పంచాయితి కార్యాలయంలోని, ఆర్ఆర్ సెంటర్ నందు అందజేయాలని తెలియజేశారు. పంచాయతీ యందు గల ఆర్ఆర్ ఆర్ సెంటర్ ప్రారంభించి, కమిషనర్ మాట్లాడుతూ,ప్రజలు స్వఛ్ఛందంగా తెచ్చిన పాడైపోయిన టీవీలు, కంప్యూటర్లు మొదలగు వాటిని ఆర్ఆర్లో వేయుటకు కొరకు ఉంచడమైనది.ఈ కార్యక్రమం నందుబేతంచెర్ల మండల తహసీల్దార్ ప్రకాష్ బాబు, ఎంపీడీఓఫజుల్ రహమాన్,హెల్త్ డిపార్ట్మెంట్, మలేరియా డిపార్ట్మెంట్, నగర పంచాయితీ వార్డు కౌన్సిల్ సభ్యులు,నగర పంచాయితి కార్యాలయ సిబ్బంది, ఆశావర్కర్లు ,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి బేతంచెర్ల నగర పంచాయతీ కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు.



# అమరాపురం మండలంలో వరుస ప్రమాదాలు

### ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు ప్రమాదంలో వ్యక్తికి 30 లక్షల మేర ఆసుపత్రి ఖర్చులకు ఎదురుచూపు

### గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి ఇద్దరు ఆసుపత్రి పాలు

### ట్రాక్టర్ ప్రమాదంలో కాచికుంట లో ఒకరు మృతి

అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 19: మండల వ్యాప్తంగా వరుస ప్రమాదాలతో పలువురు ఆసుపత్రి పాలు కావడం తెలిసిందే. వివరాల్లోకెళితే గత వారం రోజుల క్రితం అమరాపురం శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల బస్సు కు ఉపాధ్యాయుడే డ్రైవర్ గా మారి ప్రమాదవశాత్తు రోడ్డు




ప్రమాదం జరిగి క్షతగాత్రుడు బసవన్నపల్లి గ్రామం దాసరి నరసింహమూర్తి ఇప్పటికీ కరా?టక రాష్ట్రం బెంగళూరు నందు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చికిత్స కోసం 30 లక్షల మేర ఖర్చవుతుందని సోషల్ మీడియా వేదికగా దాతలను వేడుకుంటున్న బాధిత కుటుంబ సభ్యుల సంగతి మరువక ముందే గత రెండు రోజుల క్రితం అమరాపురం మండల కేంద్రంలోని ఎగువ ఇందిరమ్మ కాలనీ సమీపంలో ఉదుగురు గ్రామానికి చెందిన టైలర్ ఈర్లింగప్ప (అలియాస్ గౌడ) మరియు శివకుమార్ ఇద్దరిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి కరా?టక రాష్ట్రం తుమకూరు ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నారు. అలానే శనివారం మండల పరిధిలోని కాచికుంట గ్రామం నందు లేట్ హనుమంతరాయప్ప కుమారుడు మంజునాథ్ (31) పొలంలో ట్రాక్టర్ రోటరీంగ్ తో పొలాన్ని చదును చేస్తుండగా ట్రాక్టర్ బాటన్ చక్రాల కిందకి పడి ప్రమాదవశాత్తు మ ృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ప్రమాదంపై గ్రామస్తులు తీవ్ర దిగ్రాభ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి పోలీసు అధికారులు చేరుకొని ప్రమాదంపై వివరాలు సేకరిస్తూ మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు స్థానికులు తెలియజేశారు. ప్రమాదంపై పోలీసులను వివరాలు కోరగా సమాచారం ఇవ్వలేకపోయారు. ప్రమాదంపై పోలీసులు ఎప్పటికీ వివరాలు తెలియజేస్తారో వేచి చూడాల్సి ఉంది.

## ప్లాస్టిక్ వినియోగం నిర్మూలన పై బడి పిల్లల భారీ ర్యాలీ

గుత్తి అనంతపురం జిల్లా ఏప్రిల్ 19 పల్లె వెలుగు ప్రతినిధి ప్లాస్టిక్ వాడకం చాలా ప్రాణాతరం అని చాలా మందికి తెలియదు. తెలిస్తే కచ్చితంగా వాడరు. ఎంత హానికరం అంటే , క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందంటే? అవును అనే అనాలి. ప్రజల్లో అవగాహనా లో భాగంగా గుత్తి మునిసిపల్ కమిషనర్ జబ్బర్బ మియా ఆధ్వర్యంలో "స్వఛ్ఛగుత్తి, స్వఛ్ఛఆంధ్రా కార్యక్రమం భారీ ర్యాలీ నిర్వహించిచారు. శనివారం ఉదయం గుత్తి ఆర్.యస్. నుండి పూలె విగ్రహం వరకు విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థలను వ్యతిరేకించి, ప్రజలు వాటిని దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశా రు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ అధికారులు సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# మామిడి కాయలు రాలకుండా జాగ్రత్తగా తీసుకోవాలి





### ఆత్మకూరు ఉద్యాన శాఖ అధికారిని కే చందన

కొత్తపల్లి పల్లె వెలుగు మండలంలోని దుద్యాల గ్రామంలో మామిడి తోటనీ శనివారం ఆత్మకూరు ఉద్యాన శాఖ అధికారిని కె చందన పరిశీలించడం జరిగింది. విపరీతమైన గాలి వాన వల్ల మామిడి కాయలు రాలిపోవడం జరిగింది. మిగిలిన కాపాడుకునేందుకుగాను 19-19-19 ఏ5 గ్రాములు లీటర్ నీటికి చొప్పున పిచికారి చేసుకోవాలి. ప్లానో ఫిక్స్ 0.25 ఎం ల్/ లీటర్ నీటికి చొప్పున పిచికారి చేసుకోవాలి. కాయలకి దెబ్బ తగలకుండా జాగ్రత్తగా దాపోలి హార్వెస్టర్లతో కోతలు చేయడం ద్వారా మంచి ధరలు సాధించవచ్చు. మిరప మరియు కూరగాయ పంటలు అధిక వర్షాలకు గురైనప్పుడు ముందుగా పొలం లోంచి అధిక నీటిని పంపించి వేయాలి.

మొక్కలు వాలిపోకుండా వాటిని నిలబెట్టి తిరిగి మట్టిని ఎగదోయాలి. వాలిపోయిన మొక్కలు తేరుకోవడానికి లీటర్ నీటికి 10 గ్రాములు యూరియా చొప్పున వారానికి రెండుసార్లు పిచికారి చేయాలి. బ్యాక్టీరియా మరియు ఆకుమచ్చు తెగుళ్లు ఆశించకుండా ఉండడానికి 10 లీటర్ల నీటికి రెండు గ్రాముల స్ట్రెప్టో సైక్లిన్ మరియు 30 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ మందులని కలిపిన ద్రావణాన్ని పిచికారి చేయాలి. ఉల్లి పంటలో గడ్డలు కుల్లడాన్ని నివారించడానికి కాదు కార్బెండజం ఒక గ్రాము లీటర్ నీటికి చొప్పున మొక్కల మొదల దగ్గర పోయాలి. నారు నాటిన 75 రోజుల తర్వాత మాలిక్ హైడ్రసైడ్ మందును 2.5 గ్రాములు లీటర్లు చొప్పున పిచికారి చేసినట్లయితే, నిలువ వచ్చినప్పుడు మొలకెత్తడం ద్వారా కలిగే నష్టాన్ని నివారించవచ్చు. ఇప్పటికే కోతలు చేపట్టినట్లయితే, కుళ్ళిన గడ్డలను వెంటనే తీసివేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో దుత్యాల విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శేషు మరియు రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతపై ప్రజలు చైతన్యవంతులు కావాలి.

### ఎమ్మెల్యే గిత్త జయ సూర్య.




నందికొట్కూర్ ఏప్రిల్ 19 ( పల్లె వెలుగు స్వఛ్ఛతపై గ్రామీణ ప్రజల్లో చైతన్యం రావాలని, పరిసరాల పరిశుభ్రత మన బాధ్యతగా ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని, స్వఛ్ఛత ద్వారా మాత్రమే వ్యాధులను అరికట్టవచ్చు అని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య ప్రజలకు సూచించారు. శనివారం మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలో సర్పంచ్ రవి యాదవ్, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వర? ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, టిడిపి నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవి యాదవ్ గ్రామ ప్రజలతో కలిసి ఆత్మీయ సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మరియు అధికారులు విద్యార్థులతో కలిసి స్వరా?ంధ్ర స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై అవగాహన ర్యాలీ పురవీధుల గుండా నిర్వహించారు. డ్రైనేజీ లోని చెత్త చెదారని ఎమ్మెల్యే గిత్త జయసూర్య తొలగిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ స్వరా?ంధ్ర స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. రోడ్లపై విచ్చలవిడిగా చెత్తాచెదారం వేస్తూ, డ్రైనేజీ కాలవల్లో ప్లాస్టిక్ పదార్థాలను వేస్తూ, గ ృహాలలో పనికిరాని వస్తువులను ఉంచుకుంటూ వాటిలో నీరు చేరి తద్వారా దోమలు వ్యాప్తి చెంది ప్రజలు వ్యాధిన పారిన పడుతున్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. స్వఛ్ఛతపై మనకు అవగాహన పెంచుకుంటే వ్యాధులు మన దరికి చేరవని ఆయన ప్రజలకు ప్రేరణ కల్పించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాలను కూడా గ ృహాలలో ఉంచుకోకూడదని, వాటిని ప్రజల వద్ద నుంచి కొనుగోలు చేసి వాటి నుంచి నూతన పదార్థాలను తయారు చేయడం జరుగుతుందని, అందుకు ప్రజలు సహకరించాలన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చునన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన ప్రజల్లో ప్రేరణ కలిగించారు. అనంతరం సర్పంచ్ రవి యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల్లో ఎంతో చైతన్యం వచ్చిందని, గ్రామ అభివ ృద్ధిలో వారి సహకారం ఎంతో ఉందన్న విషయాన్ని గుర్తు చేశారు. తాము ఎప్పుడు గ్రామ అభివ ృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం క ృషి చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకువస్తూ కే సి కాలువ హంద్రీనీవా కాలువ నుంచి సుమారుగా పది నుంచి 20 లక్షల భయంతో రోడ్డు మరియు బ్రిడ్జి చేపట్టాలని ప్రజల ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూస్ డి ఇ, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ, తాహసిల్దార్ శ్రీనివాసులు, ఎస్సై సురేష్, ఆర్డబ్ల్యూస్ ఏఈ మాధురి, ఏపీఎం వెలుగు శ్రీనివాసులు, మరియు వివిధ శాఖల అధికారులు గ్రామపంచాయతీ అధికారులు, రెవిన్యూ అధికారులు గ్రామ

# నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలకు తరలిరండి: మండల కన్వీనర్ గణేష్

అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 19: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా నేడు ఆదివారం 20-04-2025 ఉదయం 9:30 గంటలకు ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి అలాగే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ ఉంటుందని, మండలంలో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, జడ్పిటిసి, మాజీ జడ్పిటిసిలు, సర్పంచులు, మాజీ



సర్పంచులు, మండల్ తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు, జన్మభూమి కమిటీ సభ్యులు, బూత్ క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్స్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, ఆయకట్టు అధ్యక్షులు డైరెక్టర్లు, డీలర్ సంఘం అధ్యక్షులు, డీలర్లు, పార్టీ అనుబంధ నాయకులు, కార్యకర్తలు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు సిబిఎన్ అభిమానులు అందరూ రావాలని ఆయన కోరారు.

# గత వైసీపీ ప్రభుత్వం చెత్తకు పన్ను వేస్తే. కూటమి ప్రభుత్వం సంపదను సృష్టిస్తుంది








## ఎమ్మిగనూరు నియోజకవర్గం పరిశుభ్రంగా ఉంచుకువాలి స్వర్ణఆంధ్ర.స్వచ్ఛ దివస్ ర్యాలీలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 19** గత వైసీపీ ప్రభుత్వం చెత్తకు పన్ను వేస్తే.. కూటమి ప్రభుత్వం చెత్త నుంచి సంపదను స ృష్టించి రాష్ట్రాన్ని ఆదాయం తీసుకోవస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. స్వర? ఆంధ్ర.. స్వఛ్ఛే దివస్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీ విగ్రహం వరకు విద్యార్థులతో ఎమ్మెల్యే ర్యాలీ చేపట్టారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పిలుపు మేరకు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో స్వర? ఆంధ్ర.. స్వఛ్ఛే దివస్ వైపు ముందుకు పోతుందన్నారు. తడి, పొడి చెత్త కాకుండా మీ ఇంట్లో ఉండే ఎలక్ట్రానిక్ చెత్తను సేకరించి మళ్ళీ దాన్ని ఉపయోగించుకునేలా పునరుద్ధరణ చేసి కొత్త ఉత్పత్తిని తయారు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలు కూడా రోడ్డుపై చెత్తను వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందచేసి పరిశుభ్రతకు సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మే 1న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాటక ప్రదర్శన, బహుజన సాంస్కృతిక చైతన్య ఉత్సవాలు



**మడకశిర/అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 19:** మడకశిర పట్టణంలో నిర్వహిస్తున్న డా? బి.ఆర్ అంబేద్కర్ నాటిక ప్రదర్శనను విజయవంతం చేయాలని, అలానే"సంఘం శరణం గచ్చామి" కుటుంబ సమేతంగా అంబేద్కర్ను కళ్ళారా చూద్దాం..! ప్రదర్శనల జయప్రదానికి మీ మంతు ఆర్థిక సహకారం ఇవ్వాలని కోరతూ...!

**సామాజిక ఉద్యమ సారథులారా.!** కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) 3 రోజుల పాటు శ్రీ సత్యసాయి జిల్లా, మడకశిర, అమరాపురం మండల నారాయణప్ప ఎమ్మార్పీఎస్ నాయకులు, నాగరాజు, అంద్రా మల్యాద్రి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షులు సామజిక ఉద్యమా భివందనాలతో... కెవిపిఎస్ బి. యోగానంద్ కాటికాపరుల సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు,కె.ఎ. రామాంజినేయులు జిల్లా ఉపాధ్యక్షుల సమక్షంలో కార్యక్రమం ఏర్పాటు జరుగుతాయని వారు పిలుపునిచ్చారు.

## వినుత్న అగ్రిటెక్ ఎరువులు వాడండి భూమిలో పోషకాలు పెంచుకోండి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 19** పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, ఎమ్మిగనూరు మండలంలో నాగలాపురం గుడికల్లు గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు.

సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీ%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీ%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రెడ్డి,మరియు లింగన్న, నాగేష్,గిడ్డయ్య, కిరణ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి గారు.





**మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి:** మండలాలను,గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే ప్రయత్నమే ఈ స్వఛ్ఛే ఆంధ్ర-స్వఛ్ఛే దివాస్:- గౌరవనీయులు ఇంచార్జ్ గారు గత వైసీపీ సర్కార్ చెత్త పన్ను మీద పెట్టిన శ్రద్ధ పరిశుభ్రత మీద పెట్టలేదు. మంత్రాలయం నియోజకవర్గం కోసిగి టౌన్ లోని కూటమి ప్రభుత్వం అదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం జరిగే స్వఛ్ఛే ఆంధ్ర స్వఛ్ఛే దివస్ కార్యక్రమంలో మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి గారు, కోసిగి టౌన్ సర్పంచ్ సంగిపోగు అయ్యమ్మ గారు పాల్గొన్నారు. మొదటగా కోసిగి బస్టాండ్ లో ఉన్న మొబైల్ షాప్ ల నుండి %జు-ఔజుూ% ను సేకరించి అక్కడి నుండి తెరు బజారులో ఉన్న చెత్తాచెదారాన్ని అధికారులు మరియు మండల నాయకులతో కలిసి పరిశు భ్రం చేశారు. అనంతరం ప్రతి గ్రామాన్ని ప్రతి వాడను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిరోజులో కొన్ని నిమిషాలు పరిశుభ్రత కోసం సమయాన్ని వెచ్చించాలని ప్రతిజ్ఞ చేశారు. ఆ తర్వాత ఇంచార్జ్ గారు మాట్లాడుతూ గత ప్రభుత్వం చెత్త మీద పన్ను వేసి చెత్త ప్రభుత్వం అనిపించుకుంది.దేశం లోనే అంత్యంత శుభ్రమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీర్చిదిద్దలానేది మాన్య శ్రీ సీఎం చంద్రబాబు నాయుడు గారి లక్ష్యమని అన్నారు. ఆలోచనలు ఇల్లు పరిసరాలు అన్ని శుభ్రంగా ఉంటేనే అంతా స్వఛరేదంగా ఉంటుందటూ, అలాగే గత ప్రభుత్వం చెత్త మీద పన్ను వేసి చెత్త ప్రభుత్వం అనిపించుకుంది. చెత్త పన్ను మీద పెట్టిన శ్రద్ధ పరిశుభ్రత మీద గత వైసీపీ ప్రభుత్వం పెట్టలేదని ఇంచార్జ్ గారు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్తురెడ్డి గారు పల్లెపాడు రామిరెడ్డి గారు, వక్రని వెంకటేష్ గారు జ్ఞానేష్ గారు,వలుగుందా కోసిగయ్య, సాతనూరు కోసిగియ్య,తోవి రామక ృష? గారు, నాడిగినేని అయ్యన్న గారు,మాణిక్ రాజు,చింతలగేని నర్సిరెడ్డి గారు,పెట్రోల్ బంక్ ఈరన్న,అరివిలి వీరేష్,నాడిగినేని తాయన్న గారు, మధు,పోతుల వీరారెడ్డి మరియు కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## జొన్నలు కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే చరిత రెడ్డి..



**పల్లె వెలుగు గడివేముల** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల కేంద్రంలో శనివారం నాడు పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి చరిత రెడ్డి గారు జొన్నలు కొనుగోలు కేంద్రంను ప్రారంభించిరు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యఅతిథిగా హాజరై ఆమె ప్రారంభించారు,గత ప్రభుత్వం రైతులకు పైన వివక్షత లేకుండా ఖచ్చితంగా రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తామని తెలియజేశారు, ప్రతి రైతు మొదట చిన్న సన్నకారు రైతుల నుంచి కొనుగోలను ప్రారంభించాలని మండల వ్యవసాయ అధికారులకు తెలిపారు. ప్రతి రైతు నుంచి జొన్నలు 3371 రూపాయలు మద్దతు ధరపై కల్పించి రైతు సేవ కేంద్రం ధర కొనుగోలు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. ప్రతి రైతు వారికి సంబంధించిన బ్యాంక్ అకౌంట్ మరియు ఆధార్ కార్డు సెల్ నెంబరు పొలం పాస్ బుక్ జిరాక్స్ కచ్చితంగా వాడుకంలో ఉన్న రైతు బ్యాంక్ అకౌంట్ను సేవా కేంద్రాలకు అప్పగించాలి అని ఆమె తెలిపారు, మండల వ్యవసాయ అధికారులు టెక్నికల్ అసిస్టెంట్లు మాట్లాడుతూ ప్రతి రైతు జొన్నలు అమ్మడానికి సిద్ధంగా ఉంచిన ధాన్యాన్ని నాణ్యతను పాటించి రైతు సేవ కేంద్రాల ద్వారా కొనుగోలు చేసుకోవాలి ఎందుకంటే నంద్యాల జిల్లాల పండించిన ఎక్కువ ప్రాధాన్యత ఉంది ఇక్కడ పండించిన ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలు పంజాబ్ తదితర రాష్ట్రాలకు తరలిపోయే విధంగా మనకు పండించిన పంటకు అంతా ప్రాధాన్యత ఉంది అందుకే ప్రతి రైతు నన్యమైన జొన్నలురైతు సేవ కేంద్రాల ద్వారా తనదైన శైలిలో జల్లడ ఆడించి నాణ్యతను పాటించి కొనుగోలు చేయాలని తెలియజేశారు, రైతు బాగుంటే దేశం బాగుంటుంది అన్న ప్రతిపాదనతో సాగుతుందని ప్రభుత్వం అని దేశం సత్యనారాయణ రెడ్డి తెలియజేశారు ప్రతి రైతు పండించిన జొన్నలను కచ్చితంగా కొనుగోలు ప్రభుత్వం చేస్తుంది,ఇలాంటి ఇందులో ఎలాంటి సందేహం లేదు అవసరమైతే జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ తో మాట్లాడి ఎమ్మెల్యే వారి సహకారంతో కచ్చితంగా కొనుగోలు చేసే విధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది, ఇందులో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ భాగంగా గడివేముల నుండి కొర్ర పోలూరు రహదారి త్వరలోనే నిర్మిస్తామని తెలియజేశారు అదేవిధంగా గడివేముల నుండి బిలకలూరు వరకు ప్రతిపాదనలు తయారుచేసి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆలకనూరు రిజర్వాయర్కు టెండర్ల ప్రక్రియను పూర్తి చేసే విధంగా ప్రణాళికలకు సిద్ధం చేశాము అదేవిధంగా మండలంలోని బిలకల కోడూరు గ్రామంలో రైతులు పండించిన జొన్నలకు జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ నుండి వచ్చిన కాలుష్య పొగ వలన జొన్నలు దెబ్బతినడం జరిగింది ఇందుకోసం రైతులకు ప్రత్యేకంగా కొనుగోలు ఏర్పాటు గురించి ఉన్నతాధికారులు మాట్లాడి ఏర్పాటు కచ్చితంగా చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది, ఇందులో రైతులకు సంబంధించిన వ్యవసాయ పరికరాల పనిముట్లు ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో వ్యవసాయ జిల్లా అధికారులు మరియు మండల తాసిల్దారు వెంకటరమణ, గడివేముల ఎస్ఐ సిసి నాగార్జున్ రెడ్డి,మరియు టిడిపి మండల కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి,మురళీధర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి,రఫీక్ జయప్రకాశ్ రెడ్డి, కత్తి శివారెడ్డి ఈశ్వర్ రెడ్డి, బొల్లవరం సుభద్రమ్మ, పెసర వాయి లక్ష్మీదేవి, ఒడ్డు ప్రశాంతి,సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్,రామ్మోహన్ రెడ్డి పంట రామచంద్రారెడ్డి, వలి బాషా, మండలంలోని ఇతర గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు జనసేన కార్యకర్తలు రైతులు మహిళలు పాల్గొన్నారు..




## కుటుంబ సమేతంగా బేతాళ స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు, న్యాయవాది బిముక్టాపూర్ సంగన్న



**నారాయణఖేడ్ ఏప్రిల్/19/ పల్లె వెలుగు** కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, న్యాయవాది ముక్టాపూర్ సంగన్న శనివారం అల్లదుర్గం లోని బేతాళ స్వామిని తన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తన వివాహ వార్షికోత్సవం సందరరేగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే క్రమంలో పంటలు బాగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారికి పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. స్వామి వారి ఆశీస్సులు ప్రీతి ఒక్కరిపై ఉండాలని వేడుకున్నారు.

## "కృషి తో నాస్తి దురభిక్షం "



**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 19 పల్లె వెలుగు ప్రతినిధి** చాలా మంది డబ్బులున్నవాళు చదువుకోడంలేదు.చదువును డబ్బు పెట్టి కొన్నతున్నారు. కానీ "క ృషి తో నాస్తీ దురభిక్షం" ఎవరు కష్ట పడితే వాడు పైకి వాస్తాడు. కార్పొరేట్ కాలేజ్ లే కాదు ప్రభుత్వ వసతి గ ృహాలలో కూడా ప్రతిభ ఉందని ఇంటర్ విద్యార్థులు. ఇంటర్ లో సాంఘిక సంక్షేమ వసతి గ ృహా ల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరచడం,(900) మార్కులు సాధిచుడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం అనంతపురం కలెక్టర్ కార్యలయం లో మినీ కానారేన్స్ హాల్ లో విద్యార్థుల లతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు.

## జాలవాడి శ్రీ బీమరాయ స్వామి రథోత్సవంలో వైయస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై, ప్రదీప్ రెడ్డి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 19** శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా సాగిన పెద్దకడుబూరు మండలం జాలవాడి గ్రామ ఇలవేల్పు బీమరాయ స్వామి రథోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి ,జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి హాజరై, బీమరాయ స్వామిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారి రథోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామ నాయకులు ప్రదీప్ రెడ్డి కి, పురుషోత్తం రెడ్డి కి శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ రథోత్సవ కార్యక్రమంలో కాంతరెడ్డి, బూదురు లక్ష్మినారాయణ రెడ్డి,జాలవాడి,కంబళదిన్నె గ్రామ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు





## ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

**బనగానపల్లె ఏప్రిల్ 19 పల్లె వెలుగు** ఐపీల్ క్రికెట్ మ్యాచ్ లపై బెట్టింగ్ నడుపుతున్న ఆరుగురిని కోవెలకుంట్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారినుండి రూ. 4,10000 నగదు 7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎసై మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఆళ్లగడ్డ డిఎస్పీ కి వచ్చిన సమాచారం మేరకు కోవెలకుంట్ల సీఐ హేమంత్ నాయక్, ఎసై మల్లికార్జున రెడ్డి బెట్టింగ్ నిర్వహిస్తున్న (ప్రాంతం కోవెలకుంట్ల లోని ఓ రెసిడెన్సీ ప్రక్కన) స్థలంకు వెళ్లి వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఎసై తెలిపారు

# పాఠశాలల సముదాయాలను శాస్త్రీయంగా పునర్విభజన చేయాలి.

## పెనుగొండ హైస్కూల్ ను నూతన కాంప్లెక్స్ గా ఏర్పాటు చేయాలి. టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈఓ కు వినతిపత్రం అందజేత.

**కేసముద్రం, ఏప్రిల్ 19 పల్లె వెలుగు** పాఠశాలల సముదాయాలలోకి సమీప పాఠశాలలను చేర్చుతూ శాస్త్రీయంగా పునర్విభజన చేయాలని, పెనుగొండ ఉన్నత పాఠశాలను నూతన పాఠశాలల సముదాయంగా ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు గుండు సురేందర్ నేత ృత్వంలో మండల విద్యాధికారి కాలేరు యాదగిరికి మండల విద్యా వనరుల కేంద్రం వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ గతంలో స్కూల్ కాంప్లెక్స్ ల ఏర్పాటు దూరంతో సంబంధం లేకుండా అస్తవ్యస్తంగా జరిగిందని, ఏ ప్రామాణికత లేకుండా చేయడం వల్ల ఎన్నో ఇబ్బందులు తలెత్తాయన్నారు. స్టేషన్ కాంప్లెక్స్ లో ఉన్న యుపిఎస్ మహమూద్ పట్నం పాఠశాల నిజానికి కేసముద్రం విలేజ్ కాంప్లెక్స్ దగ్గర్లో ఉంటుందని, అమీనాపురం సమీపంలో ఉండే మాన్సింగ్ తండా పాఠశాల స్టేషన్, కల్వల కాంప్లెక్స్ లకు సమీపంలో ఉంటుందనీ, కానీ ఏడు కిలోమీటర్ల దూరంలో ఉండే తాళ్లపూసపల్లి కాంప్లెక్స్ లో చేర్చారని, సర్వాపురం స్టేషన్ కి దగ్గరగా ఉన్నప్పటికీ తాళ్లపూసపల్లి కాంప్లెక్స్ లో చేర్చడం, అలాగే పెనుగొండ, దాని ఆవాస పాఠశాలలన్నీ స్టేషన్ కాంప్లెక్స్ కు చాలా దూరంగా ఉన్నప్పటికీ విధి లేక స్టేషన్ కాంప్లెక్స్ లో చేర్చడం వల్ల ఆయా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దూరాభారంతో పాఠశాలల పర్యవేక్షణ చేయలేక పోయారని, తద్వారా పర్యవేక్షణ లోపించి విద్యార్థులకు గుణాత్మక విద్య సరిగా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెనుగొండ ఉన్నత పాఠశాల ఆవాసంలో ఉండే 15 పాఠశాలలతో పెనుగొండ నూతన కాంప్లెక్స్ ను ఏర్పాటు చేస్తే ప్రధానో పాధ్యాయుల పర్యవేక్షణకు సులభంగా ఉంటుందని సూచిం చారు. ఇదిలా ఉంటే నూతనంగా ఏర్పాటైన ఇనుగుర్తి మండలానికి భౌగోళికంగా 15 పాఠశాలలు చేర్చినప్పటికీ ఇనుగుర్తి మండలంలో నూతన స్కూల్ కాంప్లెక్స్ లను ఏర్పాటు చేయకపోవడం వలన అవి ఇంకా కేసముద్రం మండల కాంప్లెక్స్ లోనే కొనసాగుతున్నాయని, ఆయా పాఠశాలల పర్యవేక్షణ ఇనుగుర్తి మండల ఎంఈఓ, కేసముద్రం మండలంలోని విలేజ్, కల్వల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చేయాల్సి ఉండగా వారి మధ్య సమన్వయం కొరవడి పర్యవేక్షణ సవ్యంగా సాగలేదని, ముఖ్యంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యం చేశారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలే ఉంటారని, వారి సర్వతోముఖాభివ ృద్ధికి, వారిలో విద్యా ప్రమాణాలు పెంపొందించడానికి ఉపాధ్యాయులు శక్తి వంచన లేకుండా క ృషి చేయాలన్నారు. కొంతమంది ఉపాధ్యాయులు బాధ్యతా యుతంగా పని చేస్తే, మరికొంతమంది పర్యవేక్షణ అనే భయంతో పని చేస్తారన్నారు. విద్యా ప్రమాణాలతో ముడిపడి ఉన్న ఈ పర్యవేక్షణ సవ్యంగా సాగాలంటే, ఆ కాంప్లెక్స్ లో ఉండే పాఠశాలలు ఆ కాంప్లెక్స్ కు అతి సమీపంలో ఉండేలా శాస్త్రీయంగా స్కూల్ కాంప్లెక్స్ లను పునర్విభజన చేయాలని, అలాగే పెనుగొండ ఉన్నత పాఠశాలను స్కూల్ కాంప్లెక్స్ గా మార్చాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెలమాల భాస్కర్, అప్పాల నాగరాజులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ మహమ్మద్ గౌస్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన నాయకులు.




**కేసముద్రం, ఏప్రిల్ 19 (పల్లె వెలుగు :** కేసముద్రం మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే సెంటర్లో కామ్రేడ్ మహమ్మద్ గౌస్ నాలుగవ వర్ధంతి సందరరేగా ఎంసిపిఐయు-ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ లు మహమ్మద్ గౌస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహమ్మద్ గౌస్ ఎంసిపిఐయు రాష్ట్ర, జాతీయ కార్యదర్శిగా ఎన్నుకోబడి, దోపిడి పాలకులకు వ్యతిరేకంగా సోషలిజం, కమ్యూనిజం రావాలని, లాల్ జెండా నీల్ జెండా ఏకం కావాలని, ఎర్రకోటపై ఎర్రజెండా ఎగరాలని కాంక్షించాడని, ఎన్నో అలుపెరుగని మిలిటెంట్ పోరాటాలు చేస్తూ ఎన్నో అక్రమ కేసులను, నిర్బంధాలను ఎదుర్కొంటూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు ప్రజలకే తన జీవితాన్ని అంకితం చేసి పనిచేసిన నాయకుడు కామ్రేడ్ మహమ్మద్ గౌస్ అన్నారు. ఆయన మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు జిల్లా కమిటీ సభ్యులు కటకం బుచ్చి రామయ్య, ధారావత్ రమేష్, ఏఐసీటియు నాయకులు సునీల్, శ్రీనివాస్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో జరిగే ఉద్యమకారుల ప్లీనరీని విజయవంతం చేయాలి.

## కేసముద్రంలో ఉద్యమకారుల ప్లీనరీ గోడ పత్రిక ఆవిష్కరణ.

**కేసముద్రం, ఏప్రిల్ 19 పల్లె వెలుగు** ఈనెల 21న హైదరాబాద్ లో జరుగబోయే ఉద్యమకారుల ప్లీనరీ కి ఉద్యమకారులందరూ హాజరు కావాలని కోరుతూ శనివారం కేసముద్రం మండల తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో కేసముద్రం మున్సిపాలిటీలోని అమరవీరుల స్తూపం వద్ద ప్లీనరీకి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందరరేగా పలువురు మలిదశ ఉద్యమ కారులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులందరికీ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫేస్టోలో ఇచ్చిన హామీలన్నింటిని తప్పకుండా నెరవేర్చాలని, ఉద్యమంలో అమరులైన ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, రూ.10 లక్షల పరిహారం అందించి ఆదుకోవాలని, ఉద్యమకారులందరికీ మండల కేంద్రంలో నివాస స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, నెలకు రూ.25 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు చాగంటి కిషన్, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, పిసిసి సభ్యులు దశ్రు నాయక్, కోశాధికారి దామరకొండ ప్రవీణ్ కుమార్, కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ భట్టు శ్రీను, విద్యార్థి, యువజన జెఏసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, కొలిపాక వెంకన్న, చిట్యాల వీరన్న, బాలు మోహన్, వేం నరసింహారెడ్డి, సోమారపు వెంకటయ్య, జనిగల పరమేశ్వర్, మాందాటి ఆంజనేయులు, షేక్ యాకుబ్ అలీ, గుగులోత్ సునీత, నాగరబోయిన చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## జొన్నలు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూరు మండలం ఏప్రిల్/19/ పల్లె వెలుగు** నారాయణఖేడ్ నియోజకవర్గం సంగారెడ్డి జిల్లా మనూర్ మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం దగ్గర మనూర్ నగల్ గిద్ద ఉమ్మడి మండల లో మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే గ మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు గిట్టుబాటు ధరను అందించి పంటలను కొనుగోలు చేస్తామని జొన్నలకు ప్రభుత్వ మద్దతు ధర 3371రూపాయలతో కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు రైతుల గురించి గతంలో ఏ ప్రభుత్వం పట్టించుకున్నా పాపన పోలేదని రైతుల కోసం వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ద్వారా అందిస్తున్నామని అలాగే గ్రామాలలో 70 శాతం వరకు రైతులకు రుణమాఫీ జరిగిందని కావాలని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారు కానీ మనమందరం వారి తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలని కాంగ్రెస్ పార్టీ చేసిన అభివ ృద్ధిని మరియు రుణమాఫీని ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేయాలని ఈ సందరరేగా ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, సుభాష్ రావు పాటిల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, శ్రీకాంత్ పిఏ సిఎస్ చైర్మెన్, దిగంబర్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, విఠల్ రావు పాటిల్, అనిల్ పాటిల్,మాజీ సర్పంచ్ లు, రాఘవ చారి,సిద్దా రెడ్డి ఖేడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,అంజి రెడ్డి %జుుఖుఎం% వైస్ చైర్మన్,శ్రీకాంత్,రెడ్డి,మోహన్ రెడ్డి, సంగ రెడ్డి, రహీం పండరి, తదితరులు పాల్గొన్నారు



# డి.ఎం. డి.సి.ఎస్.ఓ.లో కంట్రోల్ రూం ఏర్పాటు.

## టోల్ ఫ్రీ నెంబర్ 9347416178. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 19 పల్లె వెలుగు** జిల్లాలో ప్రస్తుత వేసవిలో ధాన్యం అమ్మకాలలో రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు నెలకొని ఉంటే, వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా జిల్లా మేనేజర్, పౌర సరఫరాల శాఖ అధికారి కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9347416178 కు ఫోన్ చేసి సమస్యలు తెలుపవచ్చని అన్నారు. కంట్రోల్ రూమ్ కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, నిరీ?త వేళల్లో టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ధాన్యం అమ్మకాలలో ఏమైనా సమస్యలు ఉంటే తెలుపవచ్చని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల ద ృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా కంట్రోల్ రూమ్ లో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని అన్నారు.



**ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులు**

ఉంటే సెల్ నెంబర్ : 9347416178 కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు.

జిల్లా లోని రైతుల సౌకర్యార్థం నెలకొల్పిన కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

**రేషన్ కార్డులో పేర్లు మార్పులు చేర్పులు**

రేషన్ కార్డులు లేనివారు కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డులు లో పేరు అదనంగా జత చేయడానికి మీసేవ నందు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఫిబ్రవరి 7, 2025 నుండి ఈ ప్రక్రియ కొనసాగుతుందని మీ సేవ నందు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి అర్హులను గుర్తించి వారికి రేషన్ కార్డు ఇచ్చే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు.

జిల్లా ప్రజలు కొత్త రేషన్ కార్డు కోసం మీసేవ నందు దరఖాస్తు చేసుకోవచ్చునీ ఆ ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు.

## ఉద్యమకారుల ప్లీనరికి తరలీరాండి.

**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 19( పల్లె వెలుగు )** ఈ నెల 21 న హైదరాబాద్ లో జరిగే తెలంగాణ ఉద్యమ కారుల ప్లేనరికి ములుగు జిల్లా లోని ఉద్యమ కారులు అధిక సంఖ్యలో తరలి రావాలని జిల్లా ఉద్యమ కారుల ఫోరం ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య పిలుపునిచ్చారు. శనివారం ములుగు లోని అంబేద్కర్ సెంటర్ వద్ద ప్లీనరీలో చెందిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందరరేగా చంటి భద్రయ్య మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యమ కారులు అందరు తప్పనిసరిగా ప్లీనరీకి హాజరు కావాలని కోరారు. ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ప్లీనరిణి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు ఉద్యమ కారుడికి గుర్తింపు కార్డు, 250 గజాల ఇంటి స్థలం, 25000 పింఛను, బస్ పాస్, ట్రెయిన్ పాస్, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు బత్తుల రాణి,సీనియర్ ఉద్యమకారులు కొండి రమేష్ నర్ర భద్రయ్య, జాజా నర్సింహులు, చిగురు దేవేందర్, అన్న సాంబయ్య, రెడ్డి.సంధ్య రెడ్డి, యాస పూలమ్మ, యాస కమలమ్మ, సామ సరోజన, యేనాల ఉపేంద్ర, సామ సమ్మక్కరేగుల మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు.




**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిరావం.**
**ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి.**
**తాలు, తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు.**
**సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు పై వీడియో కానారెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 19( పల్లె వెలుగు**

ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలిసి కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందరరేగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిరేవించిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక ద ృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళు ృ, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని, దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు క ృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ వీడియో కానారేన్స్ లో ఆర్ డబ్లు ఎస్ ఎస్ ఈ మల్లేశం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి అప్పలనాయుడు, ఈ ఈ నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా ఫైజల్ హుస్సేని తదితరులు పాల్గొన్నారు.




## వరి ధాన్యం కేంద్రాన్ని ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రావు

వెల్దండ మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయ ఆవరణలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రావు ప్రారంభించడం జరిగింది. మరియు ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లు పండిస్తున్న రైతులకు రూ.500 బోనస్ ఇచ్చి రైతును ప్రోత్సహిస్తుందన్నారు. అధికారులు కొనుగోలు కేంద్రాల వద్ద టె ర్పాలిన్లు అందుబాటులో ఉంచి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, ఏవో శోభారాణి, జిల్లా దిశా కమిటీ మెంబర్ మోతిలాల్ నాయక్, మరియు డైరెక్టర్లు మట్ట వెంకటయ్య గౌడ్, కోరుపూరి నరేష్,ముక్తాల శేఖర్, ఇస్లావత్ నాగులు, కొమ్ము గండయ్య, రాఘవేందర్ రెడ్డి,పర్వత్ రెడ్డి, జంగయ్య యాదవ్ రైతులు క ృషా?రెడ్డి,వావిల్ల వెంకటమ్మ,వావిల్ల మల్లయ్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కొయ్యల పుల్లయ్య గుద్దటి నారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వెల్దండ మండల కేంద్రంలో ఆక ృతి గార్డెన్లో జరిగిన చిమ్ముల అల్వాల్ రెడ్డి దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు అల్వాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి రషీద్, చంద్రశేఖర్, కొండల్ యాదవ్, శేఖర్, తిరుపతి, రాత్లావత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com